సాహిత్యం నేటి సాహిత్య కథనాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 13 పేజీలు: 8+16 వెల: 6.50



మనీష్ సిసోడియాకు మూడు రోజులు బెయిలు 5లో

తెలంగాణలో హుక్కా పార్లర్లపై నిషేధం 6లో




ఢిల్లీ సరిహద్దుల్లో రైతులను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు

## రైతుల ప్రవాహంతో ఢిల్లీ సరిహద్దులు మూసివేత

'మెగామార్చ్'ను నిరోధించడానికి ఏర్పాట్లు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్‌కు 2024 లోక్‌సభ ఎన్నికల ముందు మరో తలనొప్పి వచ్చి పడింది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో, ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాది పాటు ఆందోళనలు చేసిన అన్నదాతలు ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తిన బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగా మార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో నే రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్రప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12వ తేదీ వరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ సోమవారం ఢిల్లీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీగా భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఢిల్లీ సరిహద్దులు సింఘూ, ఘాజీపూర్, టిక్రి వద్ద బలగాల మోహరింపు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. 5 వేల కంటే ఎక్కువ మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. ఇక ఢిల్లీ నగరంలోకి రైతుల ట్రాక్టర్లు ప్రవేశించడానికి అనుమతి ఉండదని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇటుకలు, రాళ్లు, పెట్రోల్, సోడా బాటిళ్ల వంటివి దేశ రాజధానిలోకి తీసుకురావడంపై కూడా నిషేధించారు. లౌడ్ స్పీకర్ల వాడకంపైనా ఆంక్షలు విధించారు. పోలీసులు మోహరించడం, బారికేడ్లు ఏర్పాటు చేయడంతో ఇప్పటికే ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాంతో సోమవారం ఉదయం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి రైతు సంఘాల నేతలు మంగళవారం దేశ రాజధాని ఢిల్లీకి మెగా మార్చ్ నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్ల పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి.



# సభలో.. 'సుడిగుండం'

## దుమ్మెత్తి పోసుకున్న అధికార, విపక్షాలు

### సాగునీటి కేటాయింపులపై వాడి, వేడి చర్చ

కృష్ణా జలాల దోపిడీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్

సీమకు కృష్ణ నీటిని తరలిస్తుంటే అడ్డుకోని కెసిఆర్

బిఆర్ఎస్ నిర్వాకం వల్లే సాగర్ ఎండిపోతోంది: ఉత్తమ్

నల్లగొండలో మా సభను చూసి కాంగ్రెస్ స్పందించింది

ప్రాజెక్టులపై ఉతమ్ మాటలన్నీ ఉత్తవే: మాజీ మంత్రి హరీష్



## ఫామ్‌హౌస్‌లో దాక్కున్న కెసిఆర్

సభలో సిఎం రేవంత్ ఎద్దేవా

మేం సమాధానమిస్తాం: హరీష్

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** విపక్ష నేత, మాజీ సీఎం కేసీ ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాపాల భైరవుడు కేసీఆర్ అని విమర్శించారు. ముఖ్యమైన అంశంపై సభలో చర్చ జరుగుతుంటే ఆయన

>>2

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల నిర్వహణ, తెలంగాణకు కృష్ణా జలాల్లో 50శాతం నీటి వాటా కేటాయింపులపై శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానం సందర్భంగా వాడీవేడి చర్చ జరిగింది. ప్రాజెక్టులను కేఆర్ ఎంబీకి అప్పగించొద్దని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. సోమవారం ఉదయం సభలో అనుబంధ బడ్జెట్, సంతాప తీర్మానాలు, పలు పేపర్లను టేబుల్ చేసిన అనంతరం సాగునీటి ప్రాజెక్టులపై తీర్మానం ప్రవేశపెట్టారు. సభలో తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నదీ జలాల్లో 299 టీఎంసీలు చాలంటూ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలను మోసం చేదని ఆరోపించారు. దక్షిణ తెలంగాణకు ఈ నిర్ణయంతో భారీ నష్టం వాటిల్లనుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణాజలాల్లో వాటా ఎక్కువ ఇవ్వడమే కాకుండా

>>2

## కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించం

మంత్రి ఉత్తమ్ తీర్మానానికి సభ ఏకగ్రీవ ఆమోదం

3లో



ఒక్క కనెక్షన్‌కే

## ఉచిత కరెంటు!

తెల్లరేషన్‌కార్డు తప్పనిసరి

మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీల అమలులో భాగంగా తెలంగాణలో మరో పథకాన్ని ప్రజలకు అందించేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. తెలంగాణలో అర్హులైన గృహ వినియోగదారులకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. దీనికి

>>2



మహారాష్ట్ర మాజీ సిఎం అశోక్‌చవాన్

## కాంగ్రెస్‌కు రాజీనామా

**ముంబయి, ఫిబ్రవరి 12:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీకి భారీ షాక్ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చవాన్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసారు. తన రాజీనామా లేఖను రాష్ట్రకాంగ్రెస్ కమిటీ చీఫ్ నానాపటోల్‌కు పంపించారు. తాను రాజీనామాచేస్తున్నట్లు ఏకవాక్యంతో లేఖను పంపించారు. ఆయన బిజెపితో చర్చలు జరుపుతున్నట్లుప్రచారం సాగుతోంది. ఆయనకు బిజెపి రాజ్యసభ సీటును ఆఫర్‌చేసినట్లు పార్టీ వర్గాలుపేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా చవాన్

>>2

## 15,750 పోలీసు నియామక పత్రాలు సిద్ధం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** పోలీసు నియామకాలకు సంబంధించి జీవో నెం.46 రద్దు సాధ్యాసాధ్యాలపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి కమిటీతో సమీక్షించారు. సోమవారం సాయంత్రం సిఎం తన నివాసంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఒ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, టిఎస్ ఎల్‌పిఆర్‌బి చైర్మన్ శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, మకాన్ సింగ్ టాగూర్, ఎమ్మెల్సీ వెంకట్ హాజరయ్యారు. త్వరలో కొన్ని ఉద్యోగాలకు నియామక పత్రాలు జారీ చేయనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చ చేశారు. అసెంబ్లీలో చర్చించి కేబినెట్ సబ్ కమిటీ ద్వారా కొత్త నోటిఫికేషన్లకు సంబంధించి జీవో 46 రద్దుపై నిర్ణయం తీసుకుందామని సిఎం స్పష్టం చేశారు. గతంలో నోటిఫికేషన్ జారీ చేసిన సెలెక్షన్ ప్రాసెస్ పూర్తయిన పోస్టులతో పాటు

>>2

## ఉత్తమ్ 'పవర్' నాకేం అర్థం కాలేదు

-మాజీ మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఇరిగేషన్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై(పిపిటి) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ ఆవరణలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఇరిగేషన్ ప్రాజెక్టుపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలు మాకే అర్థం కాలేదు. ఇక ప్రజలకు ఏం అర్థమవుతాయి? అని ప్రశ్నించారు. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్‌లోనే ఉందన్నారు. మంత్రి తెలుగులో మాట్లాడకుండా ఇంగ్లీష్‌లో మాట్లాడారన్నారు. అసెంబ్లీలో సోమవారం తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒంటి చేత్తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని,మంత్రులను ఎదుర్కొన్నారని మాజీ మంత్రి కెటిఆర్ ప్రశంసించారు. ఈ రోజు కృష్ణా ప్రాజెక్టులు,కెఆర్ఎంబీ సంబంధిత అంశాలపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ అంశానికి సంబంధించి కెటిఆర్ తన సోషల్ మీడియా అనుసంధాన ఎక్స్ వేదికగా హరీశ్‌రావును కితాబునిచ్చారు. హరీశ్‌రావు అద్భుత ప్రసంగంతో అసెంబ్లీలో అధికార పార్టీని ఎదుర్కొన్నారన్నారు. కృష్ణా జలాలు, కెఆర్ఎంబీకి సంబంధించి కాంగ్రెస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని,అబద్దాలను హరీశ్‌రావు తిప్పికొట్టారని పేర్కొన్నారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కెఆర్ఎంబీకి అప్పగించలేమంటూ కాంగ్రెస్ పార్టీ సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం బిఆర్ఎస్ సాధించిన విజయమని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ 'ఛలో నల్గొండ ఎఫెక్ట్'మ అని అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా మంగళవారం నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' సభ సృష్టించిన ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కృష్ణా ప్రాజెక్టులను కెఆర్ఎంబీకి అప్పగించడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ సోమవారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిందని ప్రస్తావించారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ సాధించిన తొలి విజయం ఇదని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

# నేడు మేడిగడ్డకు సిఎం, మంత్రులు

అఖిలపక్షంతో పరిశీలనకు ఏర్పాట్లు

బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు దూరం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణ శాసనసభ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ అక్రమాలను నిగ్గుతేల్చేందుకు కార్యక్షేత్రంకు తరలిపోతున్నది. శాసనసభలో రేవంత్‌రెడ్డి సర్కార్ కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు, అవినీతి, కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ దోపిడి చేస్తున్న వైనంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయడంతో పాటు క్షేత్రస్థాయిలోనే ప్రజాప్రతినిధులకు సమస్యను వివరించేందుకు సిద్దమైంది. ఈ మేరకు మంగళవారం ఉదయం అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను కాళేశ్వరానికి బస్సుల్లో తీసుకెళ్లేందుకు సర్వం సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా మేడిగడ్డకు పయనం అవుతారు. కాళేశ్వరంపై శ్వేతపత్రం ఇచ్చే క్రమంలో మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుపై చర్చ కొనసాగించేందుకు ముందుగా క్షేత్రస్థాయిలో ఉభయసభ సభ్యులకు వాస్తవాలు తెలిపి దానిపై చర్చను చట్టసభలో తీసుకొంటారు. మంగళవారం ఉదయం పదిగంటలకు అసెంబ్లీ ప్రారంభం అవుతుంది కొద్దిసేపు చర్చలు చేయనుంది. ఆ వెంటనే ఉదయం 10:15నిమిషాలకు బస్సుల్లో అసెంబ్లీ నుంచి నేరుగా మేడిగడ్డకు బయలుదేరుతారు. అక్కడ బ్యారేజికి మూడు గంటలకు చేరుకుంటారు. రెండుగంటలు సైట్ విజిట్ చేస్తారు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిచేస్తారు. ఐదు గంటలకు తిరిగి హైదరాబాద్ ప్రయాణం అవుతారు. దీనికోసం సుమారు 40 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ పర్యటనలకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉంటారు.కాళేశ్వరం పర్యటనకు బిజెపి కూడా వెళ్లడంలేదు. ఇదిలా ఉండగా, శాసనసభా ఉభయ సభల బడ్జెట్ సమావేశాల పొడిగింపు దిశగా ప్రభుత్వం సమాయత్తమవుతోంది. సమావేశాలను తొలుత ఈనెల 13వరకు జరిపించాలని బీఏసీలో నిర్ణయించగా, మరో రెండు మూడు రోజులపాటు శాసన సభా సమావేశాలను పొడిగించే యోచనలో సర్కార్ ఉంది. బడ్జెట్ పద్దుపై చర్చ జరగాల్సి ఉంది. సోమవారంనాడు కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతకు వ్యతిరేకమని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో బడ్జెట్‌పై చర్చ జరగలేదు. కాగా మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి వైఫల్యంకు కారణమైన నీటిపారుదల ఇఎన్‌సి మురళీధర్‌రావు రాజీనామాను తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఆమోదించింది.గతగురువారం నీటిపారుదలశాఖ ఇఎన్‌సి మురళీధర్‌రావును రాజీనామాచేయాలని ప్రభుత్వం కోరింది,. మురళీధర్‌రావు పదవి విరమణ పొందినా ఆయనకు పదవి కాలం పొడగిస్తూ దశాబ్దకాలం ఆయన సేవలను గత ప్రభుత్వం వినియోగించుకొంది. ఈనెల 8న రాజీనామా చేయడంతో ఆయన రాజీనామాను ఆమోదించారు.

# నిరుద్యోగులకు సర్కార్ వరం

గరిష్ఠ వయో పరిమితి 46 యేళ్లకు పెంపు

యూనిఫామ్ సర్వీసులు మినహా మిగతా ఉద్యోగాలకు వర్తింపు

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు తీపికబురు చెబుతూ సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం ప్రకటించింది. ఉద్యోగ నియామక పరీక్షలకు వయోపరిమితిని 44 ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు సాధారణ పరిపాలనా శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. యూనిఫామ్ సర్వీసులు మినహా మిగతా అన్ని ఉద్యోగాలకు వయోపరిమితి సడలింపు వర్తిస్తుందని పేర్కొంది. పోలీస్, ఎక్సైజ్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖలకు ఈ నిర్ణయం వర్తించబోదు. నోటిఫికేషన్లు రాక, నియామకాల్లో జాప్యంతో వయసు మీరి ఉద్యోగ అర్హతకు దూరమవుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వ నిర్ణయంతో స్వాంతన కల్గనుంది. తాజా రెండేళ్ల సడలింపుతో భారీగా నిరుద్యోగులు పోటీ పరిక్షలకు అర్హత సాధించనున్నారు. ఈ మేరకు జీఏడి జీవో నెంబర్ 30ను విడుదల చేసింది. దీంతో ఇకమీదట గరిష్ట వయో పరిమితి 46 ఏళ్లుగా పరిగణించనున్నారు. గడచిన కొంతకాలంగా ఉద్యోగ నియామకాల్లో, పోటీ పరీక్షలలో ఎదురవుతున్న అవాంతరాలు, నిరుద్యోగుల ఆందోళనలను అర్థం చేసుకున్న ప్రభుత్వం సహృదయంతో ఈ నిర్ణయం తీసుకుంది. 2022లో వెల్లడైన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి స్థాయి నియామకాలు కూడా ఇప్పటివరకు పూర్తవలేదు.దీంతో నిరుద్యోగుల్లో అసంతృప్తి నెలకొంటోంది. తాజా సడలింపు మరో రెండేళ్లపాటు అమలులో ఉండనుంది. దీంతో నిరుద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిర్ణయంతో నిరుద్యోగుల్లో పండుగ వాతావరణం నెలకొంటోంది. రాష్ట్రంలో లక్షలాది మంది యువత గ్రూప్ 1 సహా అనేక పోటీ పరీక్షలకు ఆశతో ఎదురు చూస్తూ ప్రిపేర్ అవుతున్నారు. గతంలో అనేక పోటీ పరీక్షలు ప్రశ్నాపత్రాల లీకేజీలు, ఇతరత్రా కారణాలతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో వేలాదిమంది నిరుద్యోగ యువతకు వయసుమీరిపోయి ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులుగా మిగిలిపోతున్నారు. ఈ అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకున్న తెలంగాణ సర్కార్ నిరుద్యోగుల్లో ఆత్మవిశ్వాసం నింపే చర్యల్లో భాగంగా తాజా నిర్ణయం తీసుకుంది. తాజాగా గ్రూప్ 1 పోస్టులను 563కు పెంచిన ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ దిశగా సన్నద్ధమవుతోంది. పోలీస్ ఉద్యోగ నియామకాలకు సీఎం రేవంత్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తాయి. తాజాగా గరిష్ట వయో పరిమితి పెంపుతో వారిలో ఆత్మవిశ్వసం రెట్టింపవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు హామీలనిచ్చింది. కాగా, నోటిఫికేషన్ల జారీకి కొంత సమయం పట్టే అవకాశాలున్నాయని తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే మాట్లాడుతూ త్వరలో మెగా డీఎస్సీ, గ్రూప్స్ నోటిఫికేషన్, పోలీస్ రిక్రూట్‌మెంట్ తదితర నోటిఫికేషన్లు జారీ చేస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే వయో పరిమితిని పెంచినట్లు స్పష్టమవుతోంది.



## హరీష్! కాంగ్రెస్‌లోకి రా..

26 మంది ఎమ్మెల్యేలతో వస్తే దేవాదాయశాఖ మంత్రి పదవి ఇస్తాం

మీ మామ, బామ్మర్దిని నమ్మొద్దు: హరీష్‌రావుకు రాజగోపాల్ రెడ్డి సలహా

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సభ్యుడు టి హరీష్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరాలని కాంగ్రెస్ పార్టీ సినియర్ శాసన

>>2

# 12 మంది ఐపిఎస్‌ల బదలీ

రాచకొండ సిపి సుధీర్‌బాబుకు స్థానచలనం, కొత్త సిపిగా డాక్టర్ తరుణ్ జోషి

రామగుండం సిపిగా శ్రీనివాసులు, సైబరాబాద్ జాయింట్ సిపిగా జేయల్ డేవిస్



తరుణ్‌జోషి, జేయల్ డేవిస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 12 మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. రాచకొండ కొత్వాల్‌గా రెండు నెలల క్రితం నియమితులైన గొట్టె సుధీర్‌బాబుకు స్థానచలనం కలిగింది. ఆయనను మల్టీ జోన్ 2 ఐజిగా బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనే సుధీర్‌బాబును కీలకమైన మల్టీ జోన్ 2 ఐజిగా నియమించారని వార్తలు వస్తున్నాయి. అయితే గత డిసెంబర్ 13వ తేదీన సిటీ ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న సుధీర్ బాబును రాచకొండకు బదిలీ చేయడం అప్పట్లో హాట్ టాఫిక్‌గా నిలిచింది. ట్రై కమిషనరేట్లలో పెద్దది, దేశంలోనే భౌగోళికంగా అతి పెద్దదైన రాచకొండకు ప్రమోటీ ఐపిఎస్ అధికారి అయిన సుధీర్ బాబును నియమించడం ఇదే తొలిసారి. అయితే రాచకొండ కొత్వాల్‌గా రెండు నెలల పాటు పనిచేసిన సుధీర్‌బాబు విధి నిర్వహణలో తనదైన ముద్రవేస్తూ అక్రమార్కులను హడలెత్తిస్తున్న తరుణంలో సర్కారు హఠాత్తుగా బదిలీ

>>2



స్వామి దయానంద సరస్వతి జయంతి సందర్భంగా గుజరాత్‌లోని తన్కారాలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

## నియామక పత్రాలు సిద్ధం

>> కొత్త పోస్టుల నోటిఫికేషన్‌పై ముందుకు వెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై సిఎంకు అధికారులు పలు సూచనలు చేశారు. మార్చి 2022లో పోలీసు నియామకాలకు గత ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబర్ 4,2023కు 15,750 పోస్టులకు సెలెక్షన్ ప్రాసెస్ పూర్తయింది. అయితే ఇటీవల వరకు కోర్టు కేసుతో నియమకాలు పెండింగ్‌లో ఉన్నాయి. సెలెక్షన్ ప్రాసెస్ పూర్తయిన పోస్టులకు నియామక పత్రాలు అందించాలని ఇటీవల హైకోర్టు తీర్పును ఇచ్చింది. సెలక్షన్ ప్రాసెస్ పూర్తయిన 15,750 పోస్టులకు నియామక పత్రాలు అందించడం తప్ప వేరే మార్గం లేదని అడ్వకేట్ జనరల్,అధికారులు అభిప్రాయపడ్డారు. కొత్త నోటిఫికేషన్లకు జీవో 46 రద్దు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సిఎంకు అధికారులు సూచించారు.

# ఒక్క కనెక్షన్‌కే ఉచిత కరెంటు!

>> సంబంధించి ఇటీవల ప్రవేశపెట్టిన 2024-25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ఉచిత విద్యుత్‌కు 2,418 కోట్ల రూపాయలను కేటాయించింది. మరోపక్క ఇప్పుడు తెలంగాణలో ఉచిత విద్యుత్‌కు ఎవరు అర్హులనే దానిపై ప్రభుత్వం తాజాగా కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇందులో పలు షరతులు పెట్టింది. ఈ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేసింది. ఉచితంగా కరెంట్ పొందాలనుకునే వారికి ముఖ్యంగా విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన ఎటువంటి బకాయిలూ ఉండకూడాదని తేల్చిచెప్పింది. ఒక వేళ బకాయిలు ఉన్నట్లయితే వాటిని చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. తదుపరే అర్హులైన అటువంటి వారికి 200 యూనిట్ల లోపు వరకూ ఉచితంగా విద్యుత్ అందించబడుతుంది. అలాగే ఒక కుటుంబంలో ఒక్క కనెక్షన్‌కు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయనుంది. అయితే వివాహాలు అయి ఉమ్మడి కుటుంబాలు విడిపోయి ఏళ్ల తరబడి ఒకే ఇంట్లో వేర్వేరుగా ఉంటున్నా వారందరికి ఉచిత విద్యుత్ పథకం వర్తించే అవకాశం లేదనేది ఈ నిర్ణయం వల్ల వెల్లడవుతోంది. ఇక 2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ వినియోగం జరిగిన తీరుతెన్నుల ఆధారంగా యూనిట్లను పరిగణలోకి తీసుకుని అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయనుంది. సవంత్సరంలో మొత్తం విద్యుత్ వినియోగం జరిగిన యూనిట్లను పరిగణనలోకి తీసుకుని, వాటి సగటును లెక్కించి ఆ మేరకు అన్ని యూనిట్లకు ఉచింతగా కరెంటును సరఫరా చేస్తుంది. ఇందులోకూ 2022-23 సంవత్సరం మొత్తంగా 2,370 యూనిట్ల కంటే ఎక్కువగా కరెంటు ఉపయోగించినట్లయితే అటువంటి వారికి ఈ పథకం వర్తించదు. కాగా ఉచిత విద్యుత్ పథకానికి ప్రధానంగా తెల్ల రంగు రేషన్ కార్డు విధిగా ఉండాలనే నిబంధన విధించింది. అయితే తెల్ల రంగు రేషన్ కార్డులు లేని వారికి అర్హత ఉన్నట్లయితే వారికి త్వరలో కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డు వచ్చిన తదుపరి గృహ లక్ష్మి కింద ఉచిత విద్యుత్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని మార్గదర్శకాల్లో పేర్కొంది. మరోపక్క అద్దె ఇళ్లలో నివసించే వారికి కూడా ఉచిత విద్యుత్ సరఫరాను అమలు చేయనుంది. ఈ పథకాన్ని అమలు చేసేందుకు గాను తెల్ల రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరు అనుసంధానమైన కరెంటు కనెక్షన్లు ఉన్న ఇళ్లకు మాత్రమే ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా వాటి వివరాలను విద్యుత్ శాఖ సిబ్బంది గత కొన్ని రోజులుగా సేకరించే పనిలో ఉన్నారు. కాగా ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత విద్యుత్ నిమిత్తం తెలంగాణ వ్యాప్తంగా 81,54,158 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలా మంది రేషన్ కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకోలేదు. మొత్తంగా దరఖాస్తుదారుల్లో 10 లక్షల మందికి అసలు రేషన్ కార్డు లేదని తేల్చారు. హైదరాబాద్ పరిధిలో 49.50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వినియోగించే కనెక్షన్లు 30 లక్షల వరకూ ఉన్నాయని అంచనా. కానీ 19.85 లక్షల మంది మాత్రమే ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోగా, వీటిలో 5 లక్షల దరఖాస్తుల్లో రేషన్ కార్డు లేవని తేలింది. దాదాపు 10 లక్షల మంది అసలు దరఖాస్తు చేసుకోలేని అధికారులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది:13-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
చవితి మ.2.42,ఉత్తరాభాద్ర మ.12.34
వ.రా.11.38-1.07,దు.ఉ.9.02-9.48
2) రా.10.53-11.39 ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. పాత బాకీలు వసూలవుతాయి.

**కర్కాటకం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం :** ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. నూతన పరిచయాలు కలుగుతాయి.

**కన్య :** సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**తుల :** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృశ్చికం :** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

**కుంభం :** అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలుగుతాయి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. వస్తు, వస్త్రా కొనుగోలు. రుణాలు చాలావరకు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సభలో 'సుడిగుండం'

>> రాయలసీమ ఎత్తిపోతలకు మాజీ సీఎం కేసీఆర్ సహాయపడ్డారని ఆరోపించారు. ఈ సందర్భంగా సభలో కృష్ణా జలాల ప్రాజెక్టులపై వాస్తవాలు..బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలు అనే పేరుతో నోట్‌ను విడుదల చేశారు. ఆ తర్వాత కృష్ణా జలాల దోపిడిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తీర్మానంపై విపక్షాలు, ప్రభుత్వం మధ్య వార్ నడిచింది. మీరంటే మరంటూ ఒకరిపై మరొకరు విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకున్నారు. ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతుండగా మంత్రులనుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అధికారులు, మాజీ ఈఎన్సీ చెప్పినట్లుగా పేర్కొన్న వీడియోలను ఆయన ప్రదర్శించడంతో మంత్రులు మూకుమ్మడిగా విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌కు చెందిన పెంపుడు అధికారులతో డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యుడు హరీష్‌రావు తీర్మానంపై చర్చలో మాట్లాడుతూ మాకు ప్రజెంటేషన్‌పై ఎందుకు అవకాశం ఇవ్వడంలేదని నిలదీశారు. కృష్ణా ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించబోమని కాంగ్రెస్ తీర్మానం ప్రవేశపెట్టడం బీఆర్ఎస్ విజయంగా అభివర్ణించారు. ఇది తెలంగాణ ప్రజల విజయమన్నారు. నల్లగొండలో సభ పెట్టుకోవడం చూసి స్పందించారని పేర్కొన్నారు. చేసిన తప్పును సరిదిద్దుకున్నారని అనడంతో సభలో అధికారపక్షంనుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆయన మాట్లాడుతుండగా అడుగడుగునా అడ్డంకులు ఎదురయ్యాయి.

ప్రాజెక్టుల విషయంలో ఉత్తమ్ మాటలు ఉత్తవేనని కొట్టిపారేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేంద్రానికి అప్పగించని ప్రాజెక్టులను రెండు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందని మండిపడ్డారు. ప్రాజెక్టులు అప్పగించబోమనే తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. అపెక్స్ కమిటీ సమావేశంలో కేఆర్ఎంబీకి అప్పగించలేదని, మ్యాటర్ సబ్‌జ్యుడీస్ అని ఉందని గుర్తు చేశారు. ఇందుకు రాహూల్‌బొజ్జా రాసిన లేఖనే సాక్ష్యమన్నారు. 16వ కేఆర్ఎంబీ సమావేశంలో ఆపరేషన్ ప్రోటోకాల్ కాకుండా ఒప్పుకోమని స్పష్టం చేసినట్లు తెలిపారు. రెండో అపెక్స్ కౌన్సిల్‌లో నీటివాటా వ్యతిరేకించినట్లు తెలిపారు. . ఈ అంశంపై 27 లేఖలు రాసినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన సమావేశంలో ఏపీ, తెలంగాణ చర్చల తర్వాత శ్రీశైలం, నాగార్జున సాగర్‌లను 7 రోజుల్లో అప్పగిస్తామని ఒప్పుకున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై వార్తలు వచ్చాయని తెలిపారు. అయినా ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన మీటింగ్‌లో కూడా మళ్లీ బోర్డుకు అప్పగిస్తామని, రెండు రాష్ట్రాల ఉద్యోగుల జీతాలు చెల్లిస్తామని, మ్యాన్ పవర్ అవసరం గురించి ఒప్పుకున్నారని ఆరోపించారు. తప్పిదాన్ని అధికారిపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని నిందించారు. గత రెండు సమావేశాలలో తెలియకుండా ఒప్పుకున్నామని సభకు ప్రభుత్వం క్షమాపణ చెబితే తీర్మానానికి మద్దతిస్తామని తెలిపారు.

299: 512 ఒప్పుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రచారం చేయడం అవాస్తవమన్నారు. అడ్‌హక్ వాటర్ షేర్ ఒప్పుకోమని అనేక లేఖలు రాశామన్నారు. స్మితాసబర్వాల్ ప్రాజెక్టులు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదని లేఖను చదివి వినించారు. అపరేషన్ ప్రోటోకాల్ అయ్యేంతవరకు 50:50 ఇవ్వమని కేంద్రానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాహూల్‌బొజ్జా కూడా ఇదే చెప్పారని గుర్తు చేశారు. సోనియాను బలితేవత అన్నది ఎవరో, దేవత అన్నది ఎవరో ప్రజలకు తెలుసునని చెప్పారు. తెలంగాణలో పాలన చేతకాదు అన్నోళ్ల నోరు మూయించింది కేసీఆర్ అని అన్నారు. సముద్రంలో వృధాగా పోతున్న గోదావరి జలాలను కరువు ప్రాంతాల్లో వాడుకోండి అని అని మా ప్రభుత్వం పేర్కొందని గుర్తు చేశారు. 14 జూలై 2014న కృష్ణా నది జలాలను పున: పంపిణీ చేయాలని, ఈప్పటి సీఎం కేసీఆర్ కేంద్రాన్ని అడిగారని తెలిపారు. నదీ జలాల చట్టం ప్రకారం ఏడాది గడిచిన నేపథ్యంలో ట్రిబ్యునల్ వేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లామని పేర్కొన్నారు. కేసు వాపస్ తీసుకుంటే సెక్షన్ 3 ప్రకారం ఫిర్యాదు చేసినా ఫలితం రాలేదన్నారు. ట్రిబ్యునల్‌లో సమయం పెట్టి 6నెలల్లో ప్రాజెక్టుల వారీగా నీళ్ల కేటాయించాలని కోరుదామన్నారు. మేము తొమ్మిదేళ్ల కష్టపడితే ట్రిబ్యునల్ వచ్చిందన్నారు. బీరు పోరాటం చేయండి మేం సహకరిస్తామని తెలిపారు. అపెక్స్‌కమిటీ సమావేశంలో రాయలసీమ లిఫ్ట్‌ను ఆపాలని కోరామని తెలిపారు. పోతిరెడ్డిపాడు పెంచినప్పుడు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. మేము పేగులు తెగేదాక కొట్లాడి 40 రోజులు అసెంబ్లీ స్థంభింపజేశామని నాటి రోజులను గుర్తు చేశారు. రాయలసీమ లిఫ్ట్‌పై కేసులు వేశామని, ఎన్జీటీకి వెళ్లి ఫిర్యాదు చేసి ఆపామని తెలిపారు. బండ్లు ఓడలవుతాయి..ఓడలు బండ్లు అవుతాయని మాజీ మంత్రి హరీష్‌రావు అధికార సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## జెఇఇ మెయిన్ తొలి విడత ఫైనల్ కీ విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ ల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షల ఫైనల్ కీ విడుదల అయింది. జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు దేశవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. జేఈఈ మెయిన్ తొలివిడత పేపర్-1కి సంబంధించిన ఫైనల్ ఆన్సర్‌కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం విడుదల చేసింది. జేఈఈ మెయిన్ మొదటి సెషన్-1 పరీక్షకు దేశంలో 12,95,617 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 12,25,529 మంది పరీక్షకు సిద్ధమయ్యారు. ఫైనల్ కీని సోమవారం విడుదల చేసిన నేపథ్యంలో నేడు(మంగళవారం) ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తుది విడతకు సంబంధించిన దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. మార్చి 9 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు తుది విడత జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి.

## 12 మంది ఐపిఎస్‌ల బదలీ

>> చేయడం పోలీసు శాఖలో పెద్ద చర్చకు దా రితీసింది. కాగా రాచకొండ నూతన కొత్వాల్‌గా ఇంతకు ముందు ఇక్కడ జాయింట్ పోలీసు కమిషనర్‌గా పనిచేసిన డాక్టర్ తరుణ్ జోషిని నియమించారు. కాగా రామగు ండం పోలీసు కమిషనర్‌గా వెయిటింగ్‌లో వున్న శ్రీనివాసులును నియమించారు. జోగుళాంబ మల్టీ జోన్ డిఐజిగా ఎల్ఎస్ చౌహాన్‌ను కొనసాగేలా ఉత్తర్వులు జారీచేశారు. కాగా డిఐజిగా పదోన్నతి పొందిన జోయల్ డేవిస్‌ను సైబరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్‌గా నియమించారు. వెయిటింగ్‌లో వున్న డిఐజి నారాయణ్ నాయక్ ను సిఐడిలో నియమించగా సిఐడిలోనే ఎస్‌పిగా వున్న అపూర్వరావును ఆర్టీసి విజిలెన్స్‌లో బదిలీ చేశారు. ట్రాన్స్‌కోలో వున్న ఉదయ్‌కుమార్ రెడ్డిని దక్షిణ, పశ్చిమ మండల డిసిపిగానూ, రాచకొండ ఎస్ఓటి డిసిపిగా వున్న గిరిధర్‌ను హైదరాబాద్ తూర్పు మండల డిసిపిగానూ. వెయిటింగ్‌లో వున్న మురళీధర్ రావును తెలంగాణ పోలీసు అకాడమి డిప్యూటీ డైరక్టర్‌గానూ, సిటీ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా మహిళా ఐపిఎస్ అధికారి సాధనా రేష్మీని నియమించారు. కాగా ఇటీవల విశ్రాంత ఐఎఎస్ అధికారి భన్వర్ లాల్‌తో జరిగిన వివాదంతో వార్తల్లో నిలిచిన తెలంగాణ పోలీసు అకాడమి డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ నవీన్ కుమార్‌కు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా డిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. కాగా సిటీ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న శ్రీబాలకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నితికా సంత్ అనే మహిళా ఐపిఎస్ అధికారిని ఇక్కడ నియమించగా ఎన్నికల ఫలితాల తరువాత కొత్త సర్కారు హయాంలో ఆమెను మేడ్చల్ డిసిపిగా బదిలీ చేసి గ్రూప్ వన్ అధికారిగా వున్న శ్రీబాలను నియమించారు. ఇప్పుడు ఆమెను బదిలీ చేసి మరో యువ మహిళా ఐపిఎస్ అధికారి సాధనా రేష్మీని నియమించారు. మొత్తం మీద హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డిసిపిగా గత ఏడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు ముగ్గురు బదిలీ అయ్యారు.



అహ్మదాబాద్‌లోని ఓ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# ఫామ్‌హౌస్‌లో దాక్కున్న కెసిఆర్

>> ఫామ్‌హౌజ్‌లో దాక్కున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సభకు రాకపోవడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. ఆయన తెలంగాణ సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ వచ్చి మాట్లాడితే ఎంత టైమైనా ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తాము సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కేఆర్ఎంబీ తీర్మానానికి బీఆర్ఎస్ అనుకూలమా..వ్యతిరేకమా చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో వాటాను తెగనమ్ముకున్నదెవరని ప్రశ్నించారు. దక్షిణాది తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉందని చెప్పారు. నీటి వాటాలు, తెలంగాణకు జరిగిన నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం కృష్ణానదిమీద ఉన్న ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పగించే ప్రశక్తిలేదని పేర్కొంటూ సోమవారం శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ తీర్మానంపై చర్చలో భాగంగా మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలను సీఎం రేవంత్‌రెడ్డి తప్పుపట్టారు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచింది. ఒక దశలో బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిల్చుండి నినాదాలు చేశారు. చర్చలో భాగంగా కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతుండగా తీవ్ర వివాదం నెలకొంది. సభలో అధికార విపక్ష సభ్యుల మధ్య డైలాగ్ వార్ నడిచింది. అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా అంతకుముందు మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి ఆశక్తికరమైన వ్యాఖ్యలు చేశారు." తెలంగాణ సమాజానికి నీళ్ల ప్రాణప్రధాయిని, ముఖ్యంగా దక్షిణ తెలంగాణలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం వరకు కృష్ణానది మీదనే ఆధారపడి జీవితాలు కొనసాగిస్తున్నాం. మహబూబ్‌నగర్ జిల్లానుంచి 10లక్షలకుపైగా ప్రజలు వలసలు వెళ్లి తట్టపని, పారపని, మట్టిపని, బొగ్గుపనుల కోసం వలసలు వెళ్లారు. ఇందుకుకారణం ఒకేవ్యక్తి. కరీంనగర్‌నుంచి ప్రజలు తరిమి కొడితే.. అక్కడినుంచి పారిపోయి పాలమూరు జిల్లాకు వలస వస్తే అయ్యోపాపం అని ఆదరించి ఎంపీగా గెలి పిస్తే అటే పోయారు"" అని ఎద్దేవా చేశారు. "ఈ రోజు అదే పాలమూరు జిల్లాకు సంబంధించిన కృష్ణా నది జలాల మీద చర్చ జరుగుతుంటే ఆ మహానుభావుడు ఇక్కడికి రాకుండా ఫామ్‌హౌజ్‌లో ఉన్నాడు. ఈ రోజు తెలంగాణ సమాజాన్ని కేసీఆర్ అవమానిస్తున్నాడు. ఇంతకంటే కీలకమైన అంశం ఈ తెలంగాణలో ఏమైనా ఉందా...కృష్ణా నది జలాలలో పరివాహక ప్రాంతం ప్రకారం 68శాతం వాటా నీళ్ల తెలంగాణకు ఇవ్వాలని ఒక ప్రత్యేక తీర్మానం తీసుకొచ్చినప్పుడు హుందాగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వచ్చి ఇక్కడ కూర్చొని ఈ తీర్మానానికి మద్దతు పలికి తెలంగాణ హక్కుల మీద, నీళ్ల మీద ఒకే మాట మీద నిలబడ్డామని ఆంధ్రప్రదేశ్‌నుంచి కేంద్ర ప్రభుత్వం వరకు ఒక సందేశం పంపాల్సిన సమయం, ఈ సందర్భంలో సభకు రాకుండా ఫామ్‌హౌజ్‌లో దాక్కొని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మిగతావారిని పంపించి పచ్చి అబద్ధాలు ఆడిస్తున్నారు" అని ఆరోపించారు.

## రేవంత్‌రెడ్డితో షర్మిల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** సిఎంరేవంత్‌రెడ్డితో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మర్యాదపూర్వకంగా రేవంత్‌రెడ్డిని కలిసినట్లు ఆమె 'ఎక్స్'(ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. గతంలో తన కొడుకు రాజారెడ్డి పెళ్లికి ఆహ్వానించేందుకు షర్మిల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు.

## అశోక్‌చవాన్ కాంగ్రెస్‌కు రాజీనామా

>> మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌కు రాజీనామాచేసానని, ఏపార్టీలో చేరాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. మరో రెండుమూడురోజుల్లో నిర్ణయం తీసుకుంటానన్నారు. కానీ తాను ఇంకా ఏపార్టీతోను సంప్రదింపులు జరపలేదన్నారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇలాంటిసమయంలో కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. గతనెలలో మిలింద్ దేవరా కాంగ్రెస్ పార్టీని వీడి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ఇపుడు కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. అశోక్ చవాన్ మీపార్టీలో చేరుతున్నారా అని గతంలో బిజెపినేత డిప్యూటిసిఎం దేవేంద్రఫడ్నవిస్‌నుప్రశ్నించగా చవాన్‌గురించి తాను మీడియాద్వారానే విన్నానని, కానీ కాంగ్రెస్‌నుంచి చాలామంది నాయకులు తమ పార్టీతో టచ్‌లో ఉన్నారని చెప్పారు.

## కాంగ్రెస్‌లోకి రా..

>> సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. 26 మంది ఎమ్మెల్యేలను తీసుకువస్తే దేవాదాయశాఖ మంత్రి పదవి కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగైనా గతంలో చేసిన పాపాలను కడుక్కోవచ్చన్నారు. సోమవారం శాసనసభలో ఆ తర్వాత సిఎల్పీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్‌పై సెటైర్లు వేశారు. తన మామ కేసిఆర్, బామ్మర్ది కేటీఆర్‌ను నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు. హరీష్ రావు హార్డ్ వర్కర్...కష్టబోతు..అని అందరం ఒప్పుకుంటాం..కానీ బిఆర్ఎస్ పార్టీలో ఆయనకు భవిష్యత్ లేదన్నారు. నల్గొండలో ఆ పార్టీ నిర్వహిస్తున్న పోరుబాటకు వెళ్లవద్దని కోరారు. కళ్లు తెరచి మంచి పనికి సహకరించాలని సూచించారు. మీ మామ (కేసిఆర్) రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై పడిందని చెప్పారు. చిన్నాభిన్నం అయిన బాగు చేసే పనిని మా సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని, తమకు స్వార్థం..బంధువులు లేరనీ, ప్రజలే దేవుళ్లు, బాస్‌లు అని, వారి కోసమే తామున్నామని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తాము హరీష్, కడియం శ్రీహరి మాదిరిగా జీ హుజూర్ అనే బ్యాచ్ కాదన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 997734
2nd Prize Rs.7000/- 93320
3rd Prize Rs.3500/-
01327 07999 33225 46139 48596
51048 53714 55951 74485 97011
4th Prize Rs.200/-
0057 1207 2026 2472 3177 3384 5299
8547 8740 9168
5th Prize Rs.100/-
1181 3796 3845 5377 6439 6523 7146
8609 9120 9688
6th Prize Rs.50/-
0050 1252 3027 4406 6522 7955 9218
0115 1305 3103 4483 6593 8139 9220
0172 1439 3197 4654 6632 8607 9429
0181 1608 3201 4714 6758 8635 9461
0276 1932 3303 4723 6988 8643 9509
0357 2172 3543 5113 6995 8660 9558
0436 2223 3570 5128 7148 8749 9584
0548 2287 3608 5410 7241 8799 9700
0558 2607 3836 5514 7247 8816 9726
0566 2642 3889 5589 7420 8893 9874
0574 2675 3939 5674 7428 8919
0596 2702 4078 5948 7558 8936
0674 2786 4181 6098 7774 9128
0932 2854 4189 6291 7827 9181
1080 2953 4280 6314 7933 9204

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 129470
2nd Prize Rs.7000/- 45557
3rd Prize Rs.3500/-
01212 01805 02340 20705 32866
35854 42285 45155 71059 76860
4th Prize Rs.200/-
0500 1364 2053 3266 3530 3999 5771
5809 6143 7654
5th Prize Rs.100/-
2129 2197 3039 4776 5907 6986 7389
7651 8853 9356
6th Prize Rs.50/-
0202 1436 3462 4865 5991 7402 9589
0236 1768 3604 4889 6092 7458 9627
0304 1871 3692 4955 6093 7699 9651
0365 1977 3703 5165 6354 7905 9709
0407 2038 3769 5341 6387 8142 9718
0687 2106 3805 5395 6539 8306 9803
0712 2134 3915 5484 6610 8377 9832
0924 2167 3990 5519 6648 8633 9896
1049 2169 4075 5551 6783 8714 9934
1083 2302 4108 5555 6899 8888 9982
1087 2548 4110 5608 6922 9106
1173 2799 4320 5835 6941 9233
1294 2829 4347 5879 6981 9465
1306 3081 4387 5935 7086 9499
1394 3229 4572 5951 7294 9500

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:12/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 447219
2nd Prize Rs.7000/- 11211
3rd Prize Rs.3500/-
09063 15910 16254 44151 54734
57274 78466 88927 92584 99192
4th Prize Rs.200/-
0119 0874 2173 2711 3255 3942 4235
4763 5288 7793
5th Prize Rs.100/-
0270 0702 1245 1491 2097 2128 2987
6527 6727 8663
6th Prize Rs.50/-
0157 1338 2988 4127 6371 8297 9119
0209 1510 3021 4234 6963 8352 9175
0436 1673 3078 4396 7285 8480 9283
0496 1856 3209 4502 7364 8496 9338
0622 2176 3259 4503 7416 8588 9423
0776 2182 3261 4652 7441 8723 9695
1009 2198 3337 4704 7585 8733 9731
1053 2337 3344 4846 7643 8790 9749
1106 2469 3446 5142 7693 8807 9769
1147 2511 3562 5428 7747 8871 9827
1205 2521 3617 5573 7768 8894
1206 2599 3624 5610 7774 8912
1207 2748 3686 5714 7857 8949
1247 2875 3730 5724 8079 9015
1305 2939 4106 6149 8198 9073

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 382678
2nd Prize Rs.7000/- 75705
3rd Prize Rs.3500/-
06270 07819 20820 23662 33430
42438 56365 60661 70807 82103
4th Prize Rs.200/-
0307 1063 1865 1938 2685 3623 5842
6412 7173 9839
5th Prize Rs.100/-
2796 4050 4418 4589 5123 6443 8276
8682 8773 9206
6th Prize Rs.50/-
0019 1772 3276 5504 6457 7604 8735
0124 1802 3356 5557 6487 7621 8748
0135 1827 3782 5564 6579 7640 8886
0371 2157 3790 5604 6772 7697 8909
0412 2200 3823 5608 6847 7698 8989
0486 2203 4053 5628 7025 7755 9121
0700 2231 4149 5704 7109 7959 9140
0795 2239 4286 5875 7118 7964 9305
0922 2296 4455 5883 7203 8010 9941
1024 2374 4611 5890 7421 8070 9981
1298 2819 4679 5894 7430 8135
1589 2963 4680 6128 7464 8442
1643 3035 4956 6212 7476 8494
1746 3148 5297 6277 7529 8509
1758 3203 5402 6285 7574 8522

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 515299
2nd Prize Rs.7000/- 74769
3rd Prize Rs.3500/-
06349 08674 17120 17661 22664
34535 40028 92684 96088 97699
4th Prize Rs.200/-
0210 0252 0457 3044 3989 4025 4566
5406 6205 6981
5th Prize Rs.100/-
0947 1016 1534 2796 3358 5316 5716
8809 9312 9892
6th Prize Rs.50/-
0137 1389 2213 3885 5713 7248 8821
0157 1474 2293 4065 5805 7290 8895
0184 1524 2299 4133 5877 7428 9064
0197 1530 2383 4134 5891 7711 9117
0373 1532 2386 4442 6030 8007 9328
0434 1564 2498 4474 6067 8021 9519
0453 1583 2626 4714 6154 8070 9584
0718 1589 2790 4784 6488 8086 9599
0796 1622 2818 4797 6541 8122 9677
0874 1694 2847 4962 6627 8200 9964
0895 1804 2957 5027 6629 8224
0941 1866 2963 5214 6636 8331
1146 1953 3270 5297 6838 8613
1222 2001 3296 5420 6876 8740
1281 2097 3658 5681 6990 8770

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 719500
2nd Prize Rs.7000/- 45562
3rd Prize Rs.3500/-
11370 25302 27345 29324 31265
37333 43390 89930 95793 96118
4th Prize Rs.200/-
1621 2820 3543 4251 5100 6452 7027
7528 7632 8396
5th Prize Rs.100/-
3493 3866 4000 4438 8008 8233 8371
9233 9825 9880
6th Prize Rs.50/-
0062 1541 3061 4282 5809 7650 9228
0163 1544 3141 4366 6057 7748 9261
0194 1685 3161 4562 6135 7928 9340
0216 1813 3279 4731 6220 8312 9360
0226 1815 3600 4803 6228 8412 9478
0414 1916 3619 4990 6691 8627 9693
0454 2086 3672 5032 6704 8667 9763
0572 2119 3681 5110 6714 8680 9782
0578 2158 3706 5177 6901 8711 9788
0867 2335 3717 5330 6966 8851 9844
0963 2545 3786 5341 7116 8896
1083 2698 3879 5513 7325 8932
1305 2930 4070 5599 7337 9095
1313 2967 4082 5651 7493 9186
1454 3009 4263 5771 7618 9196

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 631477
2nd Prize Rs.7000/- 50906
3rd Prize Rs.3500/-
01071 27512 32802 34305 38364
46201 49913 54405 63584 64101
4th Prize Rs.200/-
0073 0159 0778 1731 2675 3736 4666
5581 5599 9255
5th Prize Rs.100/-
0434 1586 2315 2664 4290 4350 6115
6784 7100 9485
6th Prize Rs.50/-
0223 2565 4150 5345 6067 7368 8826
0336 2818 4206 5406 6118 7377 8843
0629 2857 4273 5542 6235 7417 9344
0889 2925 4274 5556 6311 7571 9505
1295 2950 4410 5557 6665 7619 9521
1493 3341 4433 5611 6685 7668 9680
1669 3368 4573 5625 6800 7750 9776
1688 3542 4736 5701 6807 8136 9814
1692 3551 4773 5756 6841 8201 9844
1950 3592 5021 5822 6889 8236 9942
2056 3599 5040 5847 6928 8499
2188 3727 5042 5917 7003 8548
2274 3799 5155 5921 7033 8627
2285 4113 5225 5929 7095 8693
2322 4123 5328 6005 7244 8779

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824487
2nd Prize Rs.7000/- 76861
3rd Prize Rs.3500/-
15650 19434 19708 26923 63633
72883 76189 83737 91989 98865
4th Prize Rs.200/-
1237 1560 1783 2622 5362 6423 7029
7540 8074 8547
5th Prize Rs.100/-
0080 1028 2434 6906 7048 7356 7489
8966 9185 9842
6th Prize Rs.50/-
0059 1217 2510 3602 5706 7553 8598
0133 1250 2578 3893 6059 7562 8690
0189 1418 2582 4067 6094 7936 8814
0343 1436 2614 4201 6223 7946 8971
0422 1461 2735 4249 6334 7957 9096
0531 1525 2855 4452 6410 7990 9134
0575 1534 3028 4566 6434 8128 9183
0666 1569 3035 4743 6588 8134 9294
0680 1618 3073 4789 6806 8215 9303
0837 1730 3079 4814 6907 8329 9620
0875 1930 3094 4824 6940 8375
0876 1938 3189 4999 6970 8390
1118 2365 3229 5418 6997 8464
1130 2457 3365 5584 7238 8510
1158 2509 3559 5691 7303 8588

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 324504
2nd Prize Rs.7000/- 37568
3rd Prize Rs.3500/-
10372 36647 38533 46113 53494
55453 58171 72180 80495 88998
4th Prize Rs.200/-
0139 0343 0392 1310 3636 6503 6968
7708 7942 9693
5th Prize Rs.100/-
0404 1005 1543 3888 6387 6939 6977
6978 7935 9955
6th Prize Rs.50/-
0024 1084 2853 4181 5202 6894 9287
0184 1085 2943 4185 5217 7226 9338
0374 1107 3112 4307 5366 7266 9417
0428 1467 3117 4414 5391 7542 9434
0437 1546 3252 4463 5939 7665 9494
0520 1684 3297 4480 5959 7975 9670
0780 1693 3312 4502 6075 7976 9692
0820 1845 3446 4576 6134 8035 9700
0830 2038 3514 4660 6215 8088 9905
0845 2232 3517 4793 6372 8484 9953
0889 2246 3571 4827 6474 8676
0935 2265 3606 4846 6525 8791
0939 2271 3638 5001 6606 8923
0960 2663 3787 5084 6803 8940
1026 2694 4120 5153 6887 9053

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 245313
2nd Prize Rs.7000/- 53931
3rd Prize Rs.3500/-
23553 23895 31037 42675 47992
52171 66969 68636 78819 90327
4th Prize Rs.200/-
2694 2773 2869 4269 5109 5866 6114
6365 8285 8315
5th Prize Rs.100/-
0363 1215 1929 2971 3251 6517 7557
7756 7856 7872
6th Prize Rs.50/-
0022 1821 2915 4763 6245 7472 8980
0365 2022 3133 4812 6271 7498 9077
0423 2024 3323 5012 6650 7532 9136
0432 2287 3623 5036 6656 7544 9477
0686 2290 3633 5128 6738 7634 9624
0738 2324 3659 5160 6740 7770 9678
0753 2503 3752 5381 6942 7819 9699
0763 2544 3757 5413 7034 7910 9787
0772 2634 3902 5417 7129 8141 9793
1119 2796 3914 5646 7251 8473 9949
1220 2810 3935 5771 7272 8646
1296 2813 3969 5885 7284 8785
1384 2833 4052 5893 7298 8868
1494 2888 4500 5970 7337 8904
1622 2894 4640 6037 7411 8936

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 657628
2nd Prize Rs.7000/- 24761
3rd Prize Rs.3500/-
13379 13940 35613 46296 57131
68266 79528 81312 81902 92702
4th Prize Rs.200/-
0031 0316 1489 3336 5239 5494 5662
6287 7322 7605
5th Prize Rs.100/-
0291 2916 3124 3196 3321 3765 4228
4323 4632 6457
6th Prize Rs.50/-
0036 1592 3315 4433 5552 7380 8852
0387 1871 3474 4504 5746 7591 8874
0474 1881 3485 4538 5850 7644 8955
0498 2051 3546 4610 5851 7699 9145
0653 2126 3562 4664 5876 8118 9153
0739 2147 3615 4748 6067 8131 9176
0757 2161 3731 5028 6185 8148 9308
0790 2211 3795 5048 6222 8298 9650
0907 2244 3907 5092 6484 8412 9674
1081 2514 3937 5103 6554 8417 9703
1288 2663 3938 5108 6629 8428
1290 2851 4015 5339 6631 8430
1394 2885 4075 5380 6753 8540
1424 3046 4177 5415 6771 8800
1570 3092 4295 5420 7222 8839

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 745209
2nd Prize Rs.7000/- 45954
3rd Prize Rs.3500/-
12346 12946 23451 34635 45851
56328 67606 78838 89529 91228
4th Prize Rs.200/-
1118 3122 4693 4797 5895 6341 6347
8531 8885 9018
5th Prize Rs.100/-
0142 0864 1412 1699 3585 5056 7949
8057 8264 9924
6th Prize Rs.50/-
0032 1564 3173 4209 6108 7273 8689
0079 1628 3242 4376 6239 7342 8750
0110 1678 3306 4539 6583 7441 8959
0173 1714 3343 4540 6748 7581 9042
0221 1715 3348 4702 6764 7625 9173
0707 1775 3385 4807 6786 7799 9185
0738 1936 3413 4955 6801 7835 9374
0808 2010 3465 5149 6835 7979 9684
0991 2155 3487 5182 6995 8069 9875
1145 2330 3555 5262 7060 8101 9912
1314 2515 3717 5336 7146 8250
1322 2574 3870 5743 7150 8328
1328 3043 3920 5752 7219 8360
1464 3048 4049 5934 7266 8442
1493 3141 4199 6006 7272 8673

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై స్టే రెండు రోజులు పొడిగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త :** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియామకంపై స్టేటస్ కోను హైకోర్టు మరో రెండు రోజులు పొడిగించింది. తదుపరి విచారణను ఈ నెల 14 కి వాయిదా వేసింది. తమను కాకుండా ప్రొఫెసర్ బి కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ ఖాన్‌ను ఎమ్మెల్సీ లుగా గవర్నర్ నామినేట్ చేయడాన్ని సవాల్ చేస్తూ బిఆర్ఎస్ చెందిన దాసోజు శ్రవణ్ ,కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారించింది. వాదనలు విన్న ధర్మాసనం కోదండరాం, అమీర్‌ఖాన్‌ల నియామకాలను నిలుపుదల చేస్తూ విధించిన స్టేను ఈ నెల 14 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది.

ఈ నెల 12న జరిగిన విచారణ సంద ర్భం గా గవర్నర్ కార్యాలయం తరపున కౌంటర్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంత్రిమండలి సిఫార్సు చేసిన దాసోజు, సత్యనారాయణ అభ్యర్థి త్వాలను తనకున్న విచక్షణాధికారంతో గవర్నర్ తిరస్కరించారని, తాజాగా ప్రస్తుత ప్రభుత్వం సిఫార్సు చేసిన అభ్యర్థిత్వాలకు గవర్నర్ ఆమోదం తెలిపారని గవర్నర్ కార్యాలయం నివేదించింది. రాజ్యాంగం గవర్నర్‌కు కల్పించిన అధికారాల మేరకే వ్యవహరించారని విన్నవించి ంది. బిఆర్ఎస్ నాయకులు దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయాలని కోరింది.

# శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త :** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాకృష్ణకు ఎసిబి కోర్టులో చుక్కెదుర య్యింది. శివబాలకృష్ణ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి ఎసిబి కోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. మూడు వారాల క్రితం శివబాలకృష్ణను ఎసిబి అధికారులు అక్రమాస్తుల కేసులో అరెస్టు చేయడం తెలిసిందే.

ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 250 కోట్ల రూపాయలకు పైగా ఆస్తులను గుర్తించడ ం విదితమే. నిందితుడి ఆ స్తులను గుర్తించేందుకు, అతగాడి అక్రమాలను, హెచ్ ఎండిఎలో అతను సాగించిన గోల్‌మాల్ కార్యకలాపాలను నిగ్గు తేల్చేందుకుగా నూ ఎనిమిది రోజుల పాటు కస్టడీ లోకి తీసుకుని విచారించగా అనేక విషయాలు వెలుగు చూశాయి. ఈ క్రమంలోనే శివబాలకృష్ణ సోదరుడు శివనవీన్ కుమార్‌ను కూడా ఎసిబి అధికారులు అరెస్టు చేసి అ తన్ని కూడా జైలుకు తరలించారు.

కాగా తనకు బెయిల్ మంజూరు చేయాలని శివబాలకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌ను గత శుక్రవారం నాడు విచారించిన ఎసిబి కోర్టు దీనిపై సోమవారం నాడు తీర్పును వెలువరిస్తూ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

శివబాలకృష్ణకు బెయిల్ ఇవ్వవద్దన్న ఎసిబి వాదనలను పరిగణలోకి తీసుకున్న కోర్టు దీనిని డిస్మిస్ చేసింది.

### పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో..

# ఎక్సైజ్ శాఖలో భారీగా బదలీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త :** తెలంగాణ ఎక్సైజ్ శాఖలో 14 మంది సూపరింటెండెంట్లు, ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు, 9 మంది సహాయ కమిషనర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎక్సైజ్ శాఖను సైతం బదిలీల జాబితాలో చేర్చారు. దీంతో గడచిన నాలుగేళ్ల కాలంలో మూడేళ్లుగా ఒకే రెవెన్యూ జిల్లాలో పనిచేస్తున్న వారికి ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్థాన చలనం కల్పించారు. కాగా, ఇప్పటికే రాష్ట్రంలో 395 మంది ఎంపీడీవోలు, 132 మంది తహసీల్దార్లు, 33 మంది నాయబ్ తహసీల్దార్లు బదిలీ అయిన సంగతి తెలిసిందే.

# జిల్లా పరిషత్ సిఇఒలు.. డిప్యూటీ సిఇఒల బదలీలు

### పంచాయతీరాజ్ శాఖలో 105 మంది బదలీ

### ఆబ్కారీ శాఖలో 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు

### అన్ని శాఖల్లో బదలీలు షురూ!

### ఐఎఎస్, ఐపిఎస్‌ల నుంచి కిందిస్థాయి దాకా..

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** పాలనపై పట్టుబిగుస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి తమ అధికార టీమ్ దిశగా పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల్లో బదలీలతోపాటు ఉన్నతస్థాయిలో కీలకమైన ఐఎఎస్‌లు, ఐపీఎస్‌ల బదలీల దిశగా యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం జీఏడీ కొంత కార్యచరణ చేసింది. పోలీస్ శాఖలో నాన్ క్యాడర్ ఎస్పీలు, అదనపు ఎస్పీలకు బదలీలు, పోస్టింగ్‌ల దిశగా కసరత్తు చేసింది. సాయంత్రానికి 12మంది ఐపీఎస్‌ల బదలీలు ఉత్తర్వులు వెల్లడించింది. త్వరలోనే పలు జిల్లాల కలెక్టర్లు, కమిషనర్లు, హెచ్ఓడీలు, ముఖ్యకార్యదర్శుల బదలీలకు యోచిస్తున్నట్లు సమాచారం.

**రాజేంద్రనగర్ ఆర్డీఒగా వెంకట ఉపేందర్‌రెడ్డి**

వరుసగా వివిధ ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న బదలీలు సోమవారం కూడా కొనసాగాయి. యూఎల్సీ విభాగంలో ఎస్డీసీగా ఉన్న కె వెంకటఉపేందర్‌రెడ్డిని రాజేంద్రనగర్ ఆర్డీవోగా బదలీ చేయగా, ఎల్ రమాదేవిని కీసర ఆర్డీవోగా నియమించారు. కె వెంకట్‌రెడ్డిని శేరిలింగపంల్లి తహశీల్దార్‌గా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పంచాయతీరాజ్ శాఖలో జిల్లా పరిషత్ సీఈవోలు, డీఆర్‌డీవో అధికారులు, డిప్యుటీ సీఈవోలు 105 మందిని బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**అన్ని శాఖల్లోనూ..**

కాగా రాష్ట్రవ్యాప్తంగా త్వరలో కీలక స్థానాల్లో ఉన్నతాధికారుల బదలీలు జరగనున్నట్లు తెలిసింది. తనదైన శైలిలో ప్రభుత్వ శాఖల్లోని ఉన్నతాధికారులను బదలీలు చేసిన ప్రభుత్వం ప్రభుత్వ, పోలీస్ శాఖలపై దృష్టిసారించింది. త్వరలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన ఉండనుందని తెలుస్తోంది. ఇప్పటికే కీలక స్థానాల్లోని అధికారుల వివరాలను తెప్పించుకున్నట్లు సమాచారం. త్వరలో జిల్లా కలెక్టర్లనుంచి మొదలుకొని డివిజన్, మండలస్థాయి అధికారుల బదలీలు ఉంటాయని అంటున్నారు. సోమవారంనాడు ఎక్సైజ్ శాఖలో 14మంది ఈఎస్‌లను ప్రభుత్వం బదలీ చేసింది. ఇందులో కొందరు గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన టీజీవో నేతలు ఉన్నారు.

**పార్లమెంట్ ఎన్నికలకు ముందేనా..**

అయితే పార్లమెంట్ ఎన్నికలు ముగిశాకే అన్ని స్థాయిల్లో బదలీలు జరపాలనే యోచనలో ఉన్నప్పటికీ ప్రభుత్వ లీకులు, సమాచారం బైటికి వెళ్తుందన్న ఆరోపణల నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకుందని తెలిసింది. ఈ క్రమంలో స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఇతర కీలక రాబడి శాఖల్లో కిందిస్థాయి నుంచి బదలీలకు ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందని తెలుస్తోంది. తాజాగా ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఒక జిల్లా రిజిస్ట్రార్ హైదరాబాద్‌కు పోస్టింగ్‌కు విశ్వప్రయత్నం చేస్తున్నారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. రవాణా శాఖలో కూడా కొందరు ఒత్తిళ్ల తెస్తున్నారని ప్రచారం జరుగు తోంది. ఓటాన్ అకౌంట్‌లో 10శాతం మేర స్వీయ రాబడుల అంచనాలను పెంచుకుంటూ అంచనాలు రూపొందించిన నేపథ్యంలో తొలుత ఆదాయ శాఖల్లో బదలీలు అనివార్యమని తెలుస్తోంది.

# పూర్వీకులు ఇచ్చిన గొప్ప సంపద.. భారత సంస్కృతి

### ప్రాచీణ కళల్లో ఎంతో విజ్ఞానం దాగి ఉంది: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### భారత్ కళామండపానికి శంకుస్థాపన



భారత్ కళామండపానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** నేటి తరాలకు మన పూర్వీకులు ఇచ్చిన గొప్ప సంపద భారత సంస్కృతి అని, జాతికి అయువుపట్టు వంటి సంస్కృతిని ఎల్లప్పుడు కాపాడుకోవాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మాదాపూర్‌లోని సిసిఆర్‌టిలో భారత్ కళామండపానికి కేంద్ర పర్యాటక శాఖమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి సోమవారం వెంకయ్యనాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ మన ప్రాచీణ కళారూపాల్లో ఎంతో విజ్ఞానం, ఆధ్యాత్మికత, జీవనవిధానం దాగి ఉన్నాయన్నారు. సాంస్కృతిక కేంద్రాలు తమ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు సినీగీతాలతో మైమరపించారన్నారు. ఘంటసాల పాటలతో తెలుగు ప్రజలు పరవశించారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో హరికథ, చిందుయక్షగానం, బుర్రకథ కనువిందుగా ఉంటాయని, మన జీవన విధానాన్ని ప్రతిభింబిస్తాయని అన్నారు. కళలను వినోదబరితంగా చూడకుండా అందులో ఉన్న విజ్ఞానాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ భారత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 సమావేశాల్లో పాల్గొన్న విదేశీ ప్రతినిధులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయం, జీవన విధానాన్ని తెలియజేసినట్లు తెలిపారు. జీ20 సమావేశాల సందర్భంగా 56 నగరాల్లో 200పైగా సమావేశాలు నిర్వహించామని, ప్రతి సమావేశంలో భారతీయ కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఏ దేశానికి వెళ్లినా మన దేశ గొప్పతనాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను, జీవన విధానాన్ని అక్కడి ప్రజలకు తెలియజేస్తుంటారన్నారు. సంగీత కళారూపాలను ప్రోత్సాహించేందుకే సంగీత నాటక అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాకారులకు సంగీత నాటక అకాడమీ, ఘంటసాల వెంకటేశ్వరరావు పేరిట 700 సీటింగ్ కెపాసిటీ కలిగిన ఆడిటోరియంను నిర్మించనున్నట్లు తెలిపారు.

కాశీలో ఉన్న విశ్వనాథ్, కేధార్‌నాథ్, సోమనాథ్, ఉజ్జయినీ దేవాలయాలను పునర్నిర్మాణం చేస్తున్నామని అన్నారు. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం దేశంలోని కోట్లాది మంది ప్రజలకు సంతోషాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలోని కాకతీయుల కాలం నాటి రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లో ట్రైబల్ మ్యూజియం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న విషయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు,

# నీటి కేటాయింపులపై ఐక్యంగా పోరాటం చేద్దాం

### కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లండి

### అసెంబ్లీలో బిజెపి సభ్యుడు మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా నీటి వినియోగం, తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా నీటి కేటాయింపులు, వివిధ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్ఎంబి)కి అప్పగించడం వంటి అంశాలపై కేంద్రం వద్దకు అఖిపక్షాన్ని తీసుకెళ్లాలని బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టుల విషయమై శాసనసభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంపై సోమవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ట్రిబ్యునల్, నీళ్ల కేటాయింపు విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా వచ్చేలా అందరం కలసి ప్రయత్నం చేద్దామని సూచించారు. తెలంగాణలోని వివిధ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించే విషయమై తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నీటి కేటాయింపుల విషయమై రాష్ట్రానికి జరిగి అన్యాయాన్ని కప్పిపుచ్చేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. వందలాది టిఎంసిల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతున్నా దాన్ని నిలువరించకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. తెలంగాణకు రావాల్సిన దాదాపు 500 టిఎంసిల నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతుంటే చూస్తూ ఊరుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటనేది అర్థమవుతోందన్నారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి న్యాయం చేయడానికే నని వ్యాఖ్యానించారు. అపెక్స్ కమిటీ పిలిచినా వెల్లకుండా సమావేశాన్ని వాయిదా వేయమని కోరడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కెఆర్ఎంబికి ఇస్తే నష్టం ఏమిటి, ఇవ్వకపోతే వచ్చే నష్టం ఏమిటనేదానిపూ పూర్తి స్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గుత్తేదార్ల జోబులు నింపి రాష్ట్రానికి రావాల్సిన నీటిని రానీయకుండా ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కెసిఆర్

### తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త :** కృష్ణా జలాల గురించి అసెంబ్లీలో చర్చ జరుగుతుంటే కెసిఆర్ ప్రధాన ప్రతిపక్షగా హాజరు కాకుండా ప్రజాస్వామ్యంను అప హ్యాసం చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీ ప్రతినిధి మల్లు రవి అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణలో నీటి సమస్యచాల కీలకం అని అన్నారు. కీలకమైన బడ్జెట్ సమావేశాలకు కూడా ఆయనరాకుండా ఉండటం సరికాదాని అన్నారు. ప్రతిపక్షాలు ఎంతసేపు మాట్లాడినా అవకాశం ఇస్తామని చెప్పినా ఆయన ముఖం చాటేయడం దురదృష్ఠం అని అన్నారు. అధికారంలో ఉన్న 10 ఏళ్ళలో కెసిఆర్ అన్యాయం చేసి ఇప్పుడు నల్లగొండలో సభపెట్టి మాట్లాడటంఏంటని ఆయన అన్నారు. కృష్ణాజలాలపై మాట్లాడే నైతికత కెసిఆర్‌కు లేదు. మీరు ఏమి చెప్పిన ప్రజలు మిమ్మల్ని ప్రజలు నమ్మరు. కెఆర్ఎంబి విషయంలో మీరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఆయన అన్నారు.

# అనుబంధ అంచనాలను ప్రతిపాదించిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** 2023 -24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అనుబంధ వ్యయం అంచనాలను సోమ వారం శాసనసభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారు. తదుపరి వ్యయానికి సంబంధించి రూ. 46400, 40,09,000 లకు నిధులను ప్రతిపాదించారు.

# మాడ్గులపల్లిలో గంజాయి కలకలం

### ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో 3 గ్రాముల గంజాయి సీజ్

**మాడ్గులపల్లి, ప్రభాతవార్త :** పచ్చని పల్లెల్లో గంజాయి కలకలం రేపి ముక్కు పచ్చలారని యువకులను మత్తులో ముంచి జీవితాలను చిత్తు చేస్తుంది. ప్రదానంగా యువతను లక్ష్యంగా ఎంచుకుని గంజాయి మత్తుకు అలవాటు చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఓ పాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి చాకో లేట్లను విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన సోమవారం మాడ్గులపల్లిలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు వివరాల ప్రకారం ఒడిశాలో కేంద్రపార జిల్లా టెంతోల్ గ్రామానికి చెందిన షేక్ మౌజామ్‌అలీ కొంతకాలంగా మాడ్గులపల్లి మండల కేంద్రంలో రాజు పేమస్ పాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో పని చేస్తున్నాడానే సమాచారం మేరకు మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ తన సిబ్బందితో కలిసి రాజు పేమస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై దాడి చేయగా 25 గ్రాముల గంజాయితో పాటు 676 మూడు చార్మినార్ గోల్డ్ మునక్క పేరు గల గంజాయి చాక్లెట్ ప్యాకెట్టు లబించాయి. నిందితుడుపై కేసి నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

# కృష్ణాప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించం

### మంత్రి ఉత్తమ్ తీర్మానానికి సభ ఏకగ్రీవ ఆమోదం

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** రాష్ట్ర పరిధిలో కృష్ణానదిపై ఉన్న సాగునీటి ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజిమెంట్ బోర్డు (కెఆర్ఎంబి)కి అప్పగించే ప్రసక్తిలేదని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. ఈ మేరకు సోమవారం శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. అంతకు ముందు ఈ అంశంపై అధికార, విపక్షాలు సుదీర్ఘంగా చర్చించాయి. తీర్మానంపై ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ తరపున టి హరీశ్‌రావు, కడియం శ్రీహరి, బిజెపి తరపున మహేశ్వర్‌రెడ్డి, ఎంఐఎం తరపున అక్బరుద్దీన్ ఓవైసీ, సిపిఐ తరపున కూనమనేని సాంబశివరావు, కాంగ్రెస్ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, నదీ జలాల విషయంలో రాష్ట్ర హక్కులను కాపాడడం కోసం ఎంతవరకైనా పోరాడుతామన్నారు. నదీ జల వాటాలకు సంబంధించి ఏర్పాటైన బ్రిజేష్ ట్రిబ్యునల్ అక్టోబర్‌లోగా నిబంధనలు రూపొందించాలని ఒత్తిడి తీసుకువద్దామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీటి హక్కులకై పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శాసనసభ తీర్మానం వివరాలు ఇవి... క్రిష్ణానది దక్షిణ తెలంగాణకు జీవనాధారం.., సాగునీటితో పాటు తాగునీటి అవసరాలకు సైతం ఈ నది నీరే శరణ్యం...రాష్ట్ర విభజనకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టిఎంసీల నీటిని కేటాయించింది. రాష్ట్ర విభజన అనంతరం ఎపికి 512 టిఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 299 టిఎంసిలు మాత్రమే కేటాయించారు. ఈ కేటాయింపులు సహేతుకం కాదు. రాష్ట్ర విభజన తర్వాత ఎపి పునర్ వ్యవస్థీకరణ చట్టం ,2014 ప్రకారం క్రిష్ణానదీ జలాలను రెండు రాష్ట్రాలకు కేటాయింపులకై క్రిష్ణా రివర్ మేనేజిమెంట్ బోర్డు (కెఆర్ఎంబి )ను కేంద్రం ఏర్పాటు చేసింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కెఆర్ఎంబి పరిధిలోని తెచ్చింది. ఇది తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగాజరిగింది. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసినప్పటికీ గత ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయలేదు.

# తెలంగాణలో 110 మంది డిఎస్పీల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** తెలంగాణలో బదిలీల పర్వం కొనసాగుతోంది. తాజాగా పోలీసు శాఖలో భారీగా అధికారులు బదిలీ అయ్యారు. ఐదుగురు నాన్ క్యాడర్ ఎస్పీలు, 39 మంది అదనపు ఎస్పీలు,110 మంది డిఎస్పీలకు హోం శాఖ స్థానచలనం కల్పించింది. ఈ మేరకు సోమవారం రాత్రి డిజిపి రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

# హరీశ్‌వి చిల్లర రాజకీయాలు

### మీ ఏజెంట్లను సాగనంపుతాం

### లక్ష కోట్ల అవినీతి, తప్పు వీళ్లదే..అధికారులది కాదు

### మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రుల ధ్వజం

**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఆయన కామన్ సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారని మంత్రులు ధ్వజమెత్తారు. శాసనసభలో మంత్రులు ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డి తదితరులు గత ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీశారు. దీంతో హరీష్‌రావు స్పందిస్తూ ఉత్తమ్ వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. అయ్యో నేను ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో ఉండి సీఎం కాకపోతిని అనే రంది ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఉందన్నారు. దీంతో మంత్రి ఉత్తమ్ వెంటనే ఘాటుగా స్పందించారు. మేం కలిసే ఉన్నామని, మీ మామను దించి నీకు సీఎం కావాలని ఉండె..కానీ కాకపోయె అనేదే హరీష్‌కు ఉందని బదులిచ్చారు. సోమవారం ప్రభుత్వం శాసనసబలో ప్రవేఫెట్టిన తీర్మానంపై చర్చలో మాజీమంత్రి హరీశ్‌రావు, మంత్రుల మధ్య సెటైర్లు నడిచాయి. డిప్యూటీ సీఎం భట్టి జోక్యం చేసుకోవడంతో బీఆర్ఎస్ సభ్యులు గట్టిగా అరుస్తూ బల్లలు చరిచారు. మీ ఏజెంట్లు ఇంకా ఉన్నారు. త్వరలో వారందరినీ సాగనంపుదాం అని హెచ్చరిం చారు.

**లక్షల కోట్లు మింగారు: ఉత్తమ్**

కేసీఆర్, హరీష్‌రావులు లక్షల కోట్లు కొల్లగొట్టారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి నీటి కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మితా సబర్వాల్ లేఖ రాయడం ఆమె తప్పుకాదని, ఆనాటి సీఎం, మంత్రి చెబితేనే రాసి ఉంటారని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. వీళ్లదే ఆ తప్పంతా అని ఆరోపించారు.

**మేం చెబితేనే నాడు ప్రణబ్ కమిటీ: మంత్రి కోమటిరెడ్డి**

మేమే సోనియాను ఒప్పించి ప్రణబ్ కమిటీ వేయించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ దొంగ దీక్షలు, నాటకాలు ప్రలజకు తెలుసునని అన్నారు. అధికారం పోయినా సరే అని సోనియా తెలంగాణ ఇచ్చారని అన్నారు.

### కృష్ణా జలాల్లో వాటా కోసం

### కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయలేదు ?

### మాజీ ఇఎం కెసిఆర్‌కు కోదండరాం బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కృష్ణా గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులను నదీ యాజమాన్య బోర్డులకు అప్పగించాలని 2021లో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు తెలంగాణ సీఎంగా కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్వహణకు ఆయా యాజమాన్య బోర్డులకు రూ.200 కోట్లు చెల్లించాలని పెట్టిన డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది వాస్తవం కాదా అని పేర్కొన్నారు. ఈమేరకు కోదండరాం మాజీ సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు.

# నీటి కేటాయింపుపై కేంద్రంతో సామరస్యంగా ఉండాలి

### రాష్ట్ర అన్యాయాలపై ఐక్య పోరాటం చేయాలి

### అసెంబ్లీలో సిపిఐ సభ్యుడు సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త :** తెలంగాణకు నీటి కేటాయింపులు, అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం వంటి సమస్యలను కేంద్రంతో సఖ్యతగా ఉండి పరిష్కరించుకోవాలని సిపిఐ ఎమ్మెల్యే కె సాంబశివరావు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చర్చలు, సంప్రదింపులు, సామరస్యపూర్వకంగా వ్యవహరించి సాధిం చుకోవాలన్నారు. శాసనసభలో సోమవారం సాగు నీటి ప్రాజెక్టులు, నీటి కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై మాట్లాడుతూ మీరు తప్పు చేశారని ఒకరిపై ఒకరు అధికార, ప్రతిపక్ష పార్టీలు వాదులాడుకోవడం వల్ల ఉపయోగం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అప్పట్లో కలిసే ఉన్నాయని, ఈ రెంటికీ తెలిసే అది జరిగిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. 60 శాతం పనులు జరిగినా తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అక్రమ ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించి అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నీటిని తరలించి, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రాష్ట్రంపై పోరాడకుండా, ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసు కుంటూ పోట్లాడుతుండటం సరికాదని చెప్పారు. నీటి కేటాయింపులు లేకుండా అక్రమ ప్రాజెక్టులను నిర్మాణం చేస్తున్న రాష్ట్రాల తీరును అడ్డుకోవాలన్నారు.

**రాష్ట్రానికి న్యాయం జరగాలి: అసెంబ్లీలో అక్బరుద్దీన్**

కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపుల విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని ఎంఐఎం సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ సూచించారు. నీటి కేటాయింపుల్లో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా వచ్చేంత వరకూ అందరకూ కలిసి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి కేటాయింపుల విషయమై అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై సోమవారం మాట్లాడుతూ నీటి కేటాయింపులకు సంబంధించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలన్నారు. రాయలసీమలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రా జెక్టును అడ్డుకునేందుకు అవసరమైన ప్రయత్నాలు చేయాలని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
మిర్యాలగూడ మునిసిపాలిటీ కార్యాలయం, నల్గొండ జిల్లా
సంక్షిప్త టెండర్ ప్రకటన
తేది: 12.02.2024

1) నిట్ నం. 1) నిట్ నం.ME/13/MM/2024. 2) పనుల సంఖ్య: 10నం.లు. 3) పని మొత్తం విలువ (ECV) రూ.34,99,075-00. 4) పని పేరు: (1) 15TH FC/SFC/MPL జనరల్ ఫండ్ 2023-24 క్రింద మిర్యాలగూడ మునిసిపాలిటీ పట్టణం -1 (1 నుండి 24)కు PVC స్పేర్స్ సామగ్రి కొనుగోలు. రూ.5.00 లక్షలు. (2) అదే మునిసిపాలిటీ పట్టణం-1 (25 నుండి 48)కు పైన పేర్కొన్న అదే ఫండ్ క్రింద PVC స్పేర్స్ సామగ్రి కొనుగోలు రూ.5.00 లక్షలు. (3) SFC/15TH FC/MPL జనరల్ ఫండ్ 2023-24 సంవత్సరం క్రింద, అదే మున్సిపాలిటీకి చేతి పంప్‌లకు స్పేర్ పార్ట్‌ల కొనుగోలు మరియు మరమ్మతులు రూ.5.00 లక్షలు. (4) మునిసిపల్ సాధారణ నిధులతో పారిశుధ్య నిర్వహణ నిమిత్తం అదే మునిసిపాలిటీకి బ్లీచింగ్ పౌడర్ యొక్క కొనుగోలు. రూ.2.00 లక్షలు. (5) 15TH FC/SFC/ మునిసిపల్ సాధారణ నిధులు 2023-24 క్రింద నీటి సరఫరా నిర్వహణకు అదే మునిసపల్ పట్టణం-1కు క్లోరీన్ గ్యాస్ కొనుగోలు. రూ.5.00 లక్షలు. (6) అదే నిధుల క్రింద అదే మునిసిపల్ పట్టణం-II కు నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం క్లోరీన్ గ్యాస్ కొనుగోలు. రూ.5.00 లక్షలు. (7) అదే నిధుల క్రింద అదే మునిసిపల్ పట్టణం II కు నీటి సరఫరా నిర్వహణకు పవర్ బోర్ సామగ్రి కొనుగోలు. రూ.5.00 లక్షలు. (8) అదే మునిసిపల్ సాధారణ నిధులతో అదే మునిసిపాలిటీలో అత్యవసర నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం పైప్‌లైన్‌లకు మరమ్మతులు. రూ.5.00 లక్షలు. 9) అదే సాధారణ నిధుల క్రింద అదే మునిసిపాలిటీలో, 400 amps ఛేంజ్ ఓవర్ కొనుగోలు, కుంపాసాగర్ PD పల్లి వద్ద మోటార్ & ప్యానల్ బోర్డ్‌కు మరమ్మతులు మరియు ఫిల్టర్ బెడ్ మరియు జనరేటర్ సర్వీసింగ్ రూ.4.50 లక్షలు. 10) అదే సాధారణ నిధుల క్రింద అదే మునిసిపాలిటీలో పెద్ద దేవులపల్లి వద్ద 50 HP మోటార్ సెక్షన్ పైప్ యొక్క కొనుగోలు మరియు మరమ్మతులు రూ.3.00 లక్షలు. టెండర్ డాక్యుమెంట్‌ల డౌన్‌లోడింగ్: 13.02.2024 సా.4.30గం. 6) బిడ్ దాఖలు చివరి తేది: 19.02.2024 సా.4.31గం. 7) టెక్నికల్ బిడ్ తెరచు తేదీ: 19.02.2024 సా.4.40గం. టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ నిమిత్తం 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంలో 13-02-2024 సా.4.30గం. నుండి 29.02.2024 సా.4.31గం. మధ్య అందుబాటులో ఉంటాయి. టెండర్ చెల్లుబాటు దాఖలు యొక్క చివరి తేదీ నుండి (90 రోజులు) ఉంటుంది. మరియు టెండర్ వివరాలు www.tender.telangana.gov.in లోనికి లాగిన్ అవ్వడం ద్వారా చూడవచ్చును.

సం/-. కమిషనర్, మిర్యాలగూడ మునిసిపాలిటీ.

DIPR.No.10348-PP/CL/Advt/1/2023-24 తేది: 12.02.2024

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# విద్యారంగ హామీలను నెరవేర్చని బడ్జెట్!

**రాష్ట్రం ప్రగతిపథంలో నడవాలంటే విద్యారంగ అభివృద్ధి అవశ్యకం. అదేవిధంగా వైద్యం పేదలకు భారంగా మారుతున్నకాలంలో రాష్ట్ర బడ్జెట్లో ఎనిమిది శాతం నిధులు కేటాయించాలని వైద్యరంగ నిపుణులు చెబుతుండగా అందుకు విరుద్ధంగా గత యేడాదికన్నా 661కోట్లు తక్కువగా కేటాయించడం ఇబ్బందికరం. ప్రజారోగ్యాన్ని ప్రజావిద్యను బలోపేతం చేయడానికి తక్షణమే నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యవైద్యాన్ని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి రాష్ట్రబడ్జెట్లో విద్యకు 30శాతం, వైద్యానికి ఎనిమిదిశాతం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల ఉపాధి కల్పనకు సమగ్ర అభివృద్ధికి పక్కాప్రణాళిక రూపొందించి, హేతుబద్ధంగా అమలుచేసి అందరికి సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందించే భరోసాను కల్పించాలి.**



తండ సదానందం

విద్య సమాజ మార్పుకు, అభివృద్ధికి తోడ్పడుతుంది. విద్య శాస్త్రీయ, లౌకిక, మానవీయ ప్రజాస్వామ్య విద్య అయితే ఆర్థిక అసమానతలతోపాటు సమాజంలోని అన్నిరకాల అసమానతలను వర్గ, కుల, లింగ, ఆధిపత్యం తొలగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అంతటి కీలక రంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి బడ్జెట్ కేటాయింపులు చేయాలి. కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించడం లేదు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్లో ఫిబ్రవరి 8న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగింది. దేశ ప్రగతికి దోహదపడే, అత్యంత కీలకమైన విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టి విషయాన్ని విస్మరించి కేటాయింపులు చేయడం ఆశ్చర్యకరం. ముఖ్యంగా విద్యారంగంలో గతప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్కరోజూ కూడా విద్యారంగంపై సమీక్ష చేయకుండా అలక్ష్యం చేయడంతో విధ్వంసం కొనసాగింది. గతప్రభుత్వం విద్యకు సరైన నిధులు విధానపరంగా కేటాయించకుండా క్రమంగా తగ్గిస్తూ వచ్చింది. రాష్ట్ర బడ్జెట్లో 2014-15లో 10.8శాతం కేటాయింపులు జరగగా 2023-24లో 6.7శాతానికి పడిపోయింది. దీంతో నాణ్యమైన విద్యకొరవడింది. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వ విద్యపట్ల, ఉపాధ్యాయుల పట్ల ఏ భావంతో నిరంకుశ వైఖరి ఉండటంవల్ల విద్యారంగంలో సమస్యలు పేరుకుపోయాయి. అటువంటి పరిస్థితుల్లో మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య అని మహాత్మా జ్యోతిబాపూలే చెప్పినట్లు విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన నూతన ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తూ 2,75,891 కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేవలం21,389 కోట్లు కేటాయించి 1.18 శాతం స్వల్పపెరుగుదలతో సరిపెట్టడంతో ఇచ్చినహామీలు తుంగలో తొక్కడమే అవుతుంది. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని సమాన విద్యను అందిస్తూ అంతరాలు లేనివిద్య ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అని పోరాడిన మహనీయులు చూపిన వెలుగులో ప్రయాణిస్తామని ఆదర్శాలు వల్లేవేస్తూ, అందుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, గత పది యేళ్ల నుండి పాలకుల నిర్లక్ష్యవైఖరికి గురైన విద్యారంగం అభిమానులను ఉద్యోగులను నిరాశపరిచింది. ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్యవరకు గల అన్ని విద్యాసంస్థలలోబోధన బోధనేతర, పర్యవేక్షక సిబ్బంది ఖాళీలు ఇబ్బడిముబ్బడిగా ఉండటం, భౌతిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతుండటం, కనీసం టాయిలెట్ వసతులు కూడా కరవవడం మూలంగా విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కావు. అరకొర వసతులతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్నభోజన పథకంలో యూనివర్సిటీలలో, ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన బాసర వంటి ఐఐటి సంస్థలలో కూడా, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించకపోవడంతో పలురకాల ఇబ్బందులతో వేలాదిమందివిద్యార్థులు ఆస్పత్రులపాలవడం, అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక వ్యాధుల పాలవడం బాధాకరం. ఇటువంటి ఇబ్బందులన్నీ నూతన ప్రభుత్వరాకతో తొలగిపోతాయని ఆశించిన వారికి ఆశాభంగమే కలిగింది. గతప్రభుత్వం హయాంలో విద్యాభివృద్ధికి అంతగా కృషి జరగకపోగా, అందులో పనిచేసే ఉద్యోగులను పాలక విధానాలు అనేక ఇబ్బందులకు గురిచేశాయి. 317 జీవో తీసుకురావడంతో ఉద్యోగుల స్థానికతకు పాతరవేసి వేలాది కుటుంబాలను విచ్ఛిన్నం చేయడం జరిగింది. దాదాపు 1,20,000 మందిపైగా ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టంను రద్దు చేసే అవకాశం ఉన్నా చేయకపోవడంవల్ల రిటైర్ అయి,



చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను వీధిన పడవేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు కామన్ సర్వీస్ రూల్స్ అమలుచేసి రెగ్యులర్‌గా బదలీలు పదోన్నతులు చేపట్టకపోవడం మూలంగా, నియామకం పొందినకాలం నుండి రిటైర్ అయ్యేనాటికి కూడా పదోన్నతి పొందకుండా వేలాదిమంది ఉపాధ్యాయులు రిటైర్అయ్యారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, సెరెండర్లి లీవ్, మెడికల్ రియింబర్స్‌మెంట్, టిఎస్‌జిఎల్ఐ లోన్లు, రిటైర్ అయిన తర్వాత రావాల్సిన బెనిఫిట్స్, కరవుభత్యం, పిఆర్సీ ఏరియర్స్‌లాంటి చెల్లింపులన్నీ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం మూలంగా ఆర్థికఇబ్బందులకు గురై మానసిక ఆందోళనలతో పనిచేస్తున్న దుస్థితి నెలకొంది. కాంట్రాక్టు పదమే ఉండొద్దని ఆ పద్ధతిని పూర్తిగా ఎత్తివేస్తామని ప్రగల్బాలు పలికిన గత ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించి కనీస వేతనం అమలు చేయకుండా, వాటిని కూడా నెలవారీగా అందించకుండా వేతనాల కోసం రోడ్డెక్కిన విధానాన్నిగల పది సంవత్సరాలుగా చవిచూస్తున్నాం. సకాలంలో వేతనాలు చెల్లించడానికి నూతన ప్రభుత్వం ప్రయత్నిస్తుండటం, ప్రజలు ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం, పేదల ఇంటి నిర్మాణం కోసం మేనిఫెస్టోలో చెప్పినవిధంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నవిధానం ఆహ్వానించదగ్గదే అయినా ప్రభుత్వం ఏర్పడి రెండునెలలు పూర్తికావస్తున్నా విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయులు సంక్షేమానికి ఎటువంటి సమీక్ష జరపకపోవడం మూలంగా, నూతన బడ్జెట్లో ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయకపోవడం మూలంగా ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన తలెత్తుతుంది. గురుకుల పాఠశాలలు సరైన సిబ్బంది లేకుండా, వసతులు సమకూర్చకుండా ప్రైవేట్ అద్దె బిల్డింగ్లలో నాగమేఘాల మీద దాదాపు వెయ్యి గురుకుల పాఠశాలలు ప్రారంభించామనిగొప్పలు చెప్పుకున్న క్షేత్రస్థాయిలో పడేఇబ్బందులు నివారించడంలో విఫలం చెందింది. లక్షలాదిమంది చదివే ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేయకుండా కొద్దిమందికే ప్రయోజనం చేకూర్చే గురుకుల పాఠశాలలను ఏర్పరిచినట్టే నూతనప్రభుత్వం కూడా 500తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొనడం అంతరాల విద్యకు ఆజ్యంపోసినట్టే. గత పదిసంవత్సరాలుగా విద్యారంగంపాలక విధానాలతో సంక్షోభంలోకి నెట్టివేయబడింది. ఆ సంక్షోభం నుండి బయటపడవేసేందుకు విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఇచ్చిన హామీ మేరకు నిజంగా ప్రగతిని కాంక్షించే ప్రభుత్వమైతే ప్రజలందరికీ మెరుగైన గుణాత్మక విద్యను అందించాలనుకుంటే తక్షణమే విద్యారంగాన్ని సమీక్షించి భవిష్యత్తు విద్యావిధానాన్ని రూపొందించడానికి విద్యా రంగ మేధావులతో, విద్యార్థి ఉపాధ్యాయసంఘాలతో చర్చించిరాష్ట్ర విద్యాకమిషన్ ఏర్పరచాలి. ఉన్నత విద్యను పటిష్ట పరిచేందుకు 11యూనివర్సిటీల నిర్వహణకు కేవలం 500 కోట్లు కేటాయించడం ఏమూలకు సరిపోవు. గత పాలక ప్రభుత్వం ఒక రకమైన కక్షసాధింపుతో యూనివర్సిటీ విద్యను కునారిల్లింపచేసింది. మేధోమథనం జరిగే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఒక్కోయూనివర్సిటీకి కనీసం వెయ్యికోట్లు కేటాయించి పూర్వపు వైభవంతీసుకురావాల్సిన అవసరం ఉంది. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు 5500 కోట్లు విడుదల చేయాలి. ప్రాథమిక విద్యను, ఇంటర్ విద్యను నాణ్యంగా అందించేందుకు ఖాళీలనుభర్తీచేయాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి తక్షణచర్యలు తీసుకోవడానికి నిలిచిపోయిన బదలీల పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించి తదుపరి ఖాళీలను భర్తీచేయడానికి చకోరపక్షులలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం డిఎస్సీ నిర్వహించాలి. గత ప్రభుత్వ పాలకుల ఆర్థికక్రమశిక్షణ రాయితీతో ఆర్థికవ్యవస్థ విచ్ఛిన్నమవడంవల్ల దానిని గాడినపెట్టే ప్రయత్నంలో నూతనప్రభుత్వంఉన్నను, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చవలసిన బాధ్యత పాలకులపైఉన్నది. రాష్ట్రం ప్రగతిపథంలో నడవాలంటే విద్యారంగ అభివృద్ధి అవశ్యకం. అదేవిధంగా వైద్యం పేదలకు భారంగా మారుతున్నకాలంలో రాష్ట్రబడ్జెట్లో ఎనిమిది శాతం నిధులు కేటాయించాలని వైద్యరంగ నిపుణులు చెబుతుండగా అందుకు విరుద్ధంగా గత యేడాదికన్నా 661కోట్లు తక్కువగా కేటాయించడం ఇబ్బందికరం. ప్రజారోగ్యాన్ని ప్రజావిద్యను బలోపేతం చేయడానికి తక్షణమే నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యవైద్యాన్ని ప్రాధాన్యతరంగాలుగా గుర్తించి రాష్ట్రబడ్జెట్లో విద్యకు 30శాతం, వైద్యానికి ఎనిమిదిశాతం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల ఉపాధి కల్పనకు సమగ్ర అభివృద్ధికి పక్కాప్రణాళిక రూపొందించి, హేతుబద్ధంగా అమలుచేసి అందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందించే భరోసాను కలిగించినప్పుడే కొందరి కోసం కాదు అందరూ బతకాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ●

# ప్రజారోగ్యాన్ని పీల్చుతున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడుల పరంపరం కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్నమొన్నటి వరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోయాయి. డయాలసిస్ కేంద్రాలు ఎన్ని పెట్టినా సరిపోవడం లేదు. ఇక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీ ఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలు ఉన్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలియందికాదు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన సమయమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టి కాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటించేవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యం అదుపు తప్పి పోతున్నదని చెప్పొచ్చు. మొన్న ఢిల్లీలో వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీలో చలికాలం వాయుకాలుష్యం చుట్టుముట్టడం ఆ పౌరులను ఉక్కిరిబిక్కిరి చేయడం ఇది మొదటిసారి కాదు. చివరిసారి కూడా కాకపోవచ్చు. ఒక్క ఢిల్లీయే కాదు భారతదేశంలోని అనేక నగరాలు, పట్టణాలు వాయు కాలుష్యంతో అతలా కుతలం అవుతున్నాయి. వాయుకాలుష్యాన్ని తగ్గించేందు కు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. మరొకపక్క వాహన కాలుష్యం దీనికి తోడవుతున్నది. అన్నింటికంటే మించి కేన్సర్‌వ్యాధి మానవాళిపై పంజావిసరడం ఆందోళన కలిగిస్తున్నది. దీని బారినపడి లక్షలాది మంది ఆర్థికంగా చితికిపోతుంటే, మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దేశంలో 2022లో పధ్నాలుగు లక్షల అరవై వేలకుపైగా కేన్సర్ కేసులు నమోదు కాగా, అది మరో మూడేళ్ల నాటికి పదిహేను లక్షల డెబ్బైవేల వరకు పెరగవచ్చునని భారత వైద్యపరిశోధన మండలి, జాతీయ కేన్సర్‌నమోదు కార్యక్రమం నివేదిక వెల్లడించింది. ఈ ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు జాతీయ ఆరోగ్య కమిషన్ కింద పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం వెల్లడించింది. యాభైయేళ్ల వయసు రాకముందే మహిళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండడానికి వారి జీవనశైలి సంబంధిత అలవాట్లు ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను, జీవనశైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మరొకపక్క పెరుగుతున్న ధూమపానం కూడా ఈ కేన్సర్‌ను పెంచేందుకుతనవంతు కృషి చేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే ప్రజల్లో దీనిపై అవగాహన పెంచేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదనే చెప్పొచ్చు. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియంది కాదు. ప్రజాసంక్షేమమే తమలక్ష్యమని చెప్పుకునే పాలకపెద్దలు ఈప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి ధనార్జన చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. ఇవే కాదు కల్తీకూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. పాలకులు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఆస్పత్రులను, సిబ్బందిని పెంచి కనీస వైద్యసదుపాయం అందించాల్సిన అవసరం ఉంది.

ధైర్యం అన్నదే అసలయిన సంపద. ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.



జేమ్స్ చెర్రీ

నిశ్చయించుకున్న పనికి నీళ్లు నమలడం కార్యవాది లక్షణం కాదు.



రోజర్

# ఆహారం కల్తీపై కఠిన చర్యలేవి?

పూసాల సత్యనారాయణ

స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పెరిగినట్లు అనేక రకాల ఫుడ్ సెంటర్‌లు రోడ్ల వెంబడి జోరందుకున్నాయి. ఆహార కల్తీలతో రుగ్మతలువచ్చి హాస్పిటల్స్‌కు పరుగులుపెడుతున్నారు. ఇంటికో చెట్టు ఇంకుడు గుంత లేకున్నా వాహనంతో పాటుచేతిలో స్మార్ట్‌ఫోన్ మాత్రం ఇంటింటికీ ఉంది. ఫ్యాషన్ వాహనాలు చిమ్మే విషవాయువులకు ఊపిరి ఆడకుండా చేస్తుంటే మరోదిక్కు ఫుడ్ సెంటర్‌లు కల్తీ ఆహారాలు తయారు చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. నగరంలో నివసించే వారి జీవన శైలి ఆరోగ్యానికి ఎంతో దూరం మృత్యువుకు మరీదగ్గర. భాగ్యనగరంలో హోటల్ వ్యాపారం అత్యంత కీలక పాత్ర వహిస్తుంది. అందరికీ కావలసింది తిండే కదా. నగరంలో దాదాపు 25వేల వరకు హోటళ్లు ఉంటాయి. రోజుకు లక్షలాది మంది వారికి ఇష్టమైనది తింటూనే ఉంటారు. ఆహారంలో కల్తీరోగాలతో కుస్తీ, పర్యవేక్షణాధికారులు తనిఖీచేసిన సంఘటనలు ఉంటే ఒట్టు. వారు కార్యాలయాలం నుండి కదలరు వ్యాపారస్తులు లంచం ఇచ్చి అధికారుల చేతికి కాళ్లకు సంకెళ్లు వేసి కార్యాలయంలోనే బందీ చేసిన వారు పరోక్షంగా ప్రజల చావులకు కారణం అవుతున్నారు. తనిఖీ అధికారులు మామూళ్లమత్తులో మునిగిపోవడంతో కల్తీ ఉగ్రరూపం దాల్చింది. అవినీతి అధికారులు కరోనా కన్న చాలా ప్రమాదకరమైన వారు. మహావృక్షాన్ని చదలు తిన్నట్లు తింటున్నారు. ప్రశ్నించేవాడు లేకుంటే శాసించే వాడు ఉంటాడు. ప్రజలే నిలదీసి అడగాలి. సమయం లేదని, మన`కెందుకులే అని ఊరకుండిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తీసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కన్నావారి సంపాదనే మిన్నగా చూస్తున్నారు. కల్తీగురించి తెలుసుకుంటే ఒళ్లు గగుర్పొడుతుంది. చిన్నారులు తాగే పాలు, తినే చాక్లెట్‌లలో కల్తీ అధికమైంది. కుళ్లిన మాంసం పాడైన వస్తువులతో వండి వడ్డిస్తున్నారు. తనిఖీలు లేక పోవడంతో లక్షలాదిమంది




నాణ్యతలేని ఆహారాన్ని తినాల్సి వస్తుంది. బల్దియా పరిధిలో సుమారు 22మంది పర్యవేక్షణా ధికారులున్నా ప్రయోజనం సున్నా. నాణ్యమైన మంచినూనే లేదు. వాడిందే పలుసార్లు వాడినా అడిగే నాథుడే లేడు. బిర్యానీలో ఆకర్షించే రంగులను వాడుతున్నారు. నూడల్స్ రుచిగా ఉండేలా కొన్ని రసాయనిక పదార్థాలు కలుపుతున్నారు. ప్రతి ఆహారపదార్థాలలో కల్తీచేసి అమ్ముతున్నారు. నిఘా అధికారుల జాడలేదు. వేల మంది రోగాలబారిన పడుతుంటే పర్యవేక్షణాధికారులకు చీమ కుట్టినట్లు కూడాలేదు. మార్కెట్లో పలురకాల అప్పడాలు, పచ్చళ్లు, చిప్స్ కారం, పాపడాలు, చిన్నపిల్లలు తినే చిరుతిండ్ల ప్యాకెట్లు అనుమతులు లేకుండా తయారు చేస్తున్నారు. విచ్చలవిడిగా అమ్మి కల్తీలతో పల్టీలు కొట్టిస్తున్నారు. శివారు ప్రాంతంలో కల్తీ నిరోధకశాఖలు ఫుడ్‌సేఫ్టీ అధికారులు వారి సిబ్బంది ఏమీ చేస్తున్నట్లు? ప్రశ్నించేవారు అసలే లేరు. తినడానికి సమయంలేని వారు తన ఆరోగ్యం తాను పట్టించుకోని వారు ఫిర్యాదులు ఇవ్వాలని ఆలోచనకూడా ఉండదు. ఉన్నా అది ఎక్కడ ఇవ్వాలో తెలియదు. అందుకని ప్రతి ఫుడ్ సెంటర్‌లో సంబంధిత పర్యవేక్షణాధికారి పేరు, ఫోన్‌నెంబర్ రాసిఉంటే అందరికీ అందుబాటులోఉంటుంది. వ్యాపారం చేసే వారికి భయం కూడా ఉంటుంది. కుళ్లిన మాంసంఉన్న, బూజు ఉన్న, బొద్దింకలు, ఇతర కీటకాలు ఏమైన కన్పించినా వెంటనే ఫొటోలు, వీడియోతీసి సంబంధిత అధికారులకు పంపాలి. పరిశీలించిన పిదప చర్యలు తీసుకున్నామని మెసేజ్ ఫిర్యాదు దారునికి ఇవ్వాలి. అప్పుడే ఈకల్తీలు అరికట్టవచ్చు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని అంతమొందించడానికి అన్ని శాఖలలో ప్రక్షాళన చేస్తూఉంది. బయట ఆహారం తినడంలో చాలారోగాలు వచ్చే అవకాశం మెండుగా ఉంది. చాలా మంది ఆర్డర్ పెట్టి ఫుడ్ ఇంటికి తెప్పించుకుంటున్నారు. ప్రమాదకరమైన కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. వాడిన నూనె, మళ్లీవాడడంతో కడుపునొప్పి, వాంతులు విరేచనాలు, బరువు పెరగడం, అజీర్ణం, బిపి మధుమేహం శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గిపోతుంది. కవర్లలో టీ, కూరలు, పార్సెల్స్ చాలాప్రమాదకరం. కొత్త సర్కార్‌దీనిపై ఫోకస్‌పెట్టి కఠినచర్యలు తీసుకోవాలి. ●

# వారసత్వ సంపద పరిరక్షణలో నిర్లక్ష్యం!

డా.యం.సురేష్‌బాబు

అత్యంత ఉన్నతమైన చారిత్రక శిలాశాసనాలునిర్లక్ష్యం చేయబడి నేడు ఆకతాయి చేష్టలకు మసకబారుతున్నాయి. చాలా ప్రదేశాల్లో సంరక్షణ లేక వెలకట్టలేని సంపద వృథాగా మారుతున్నది. ఆదిమానవుడు గీసిన చిత్రాలు, శిలాశాసనాలపై ఈ మధ్యకాలంలో ఆకతాయిలు బొగ్గుతో పదునైన వస్తువుతో రాతలు రాస్తున్నారు. ఛిద్రం చేసిన పట్టించుకునేవారే లేరు. ఓర్వకల్ మండల కేతవరం వద్ద ఉన్న ఈ గుహలు పురాతన శిలాయుగానికి చెందిన రాతి కళలకు నిలయం. జింకలు, ఎద్దులు, నక్కలు, కుందేళ్లు, మానవుల చిత్రాలను గుహలలోని పురాతన నివాసులు రూపొందించిన చిత్రాలు కొంతకాలంగా స్థానికులలో బాగా ప్రాచుర్యం పొందాయి. కేతవరం రాతిచిత్రాలు ప్రాచీన శిలాయుగం నాటివి. అయితే, కనీస కనెక్టివిటీ లేదు, జిల్లా పర్యాటకంలో సమాచారం లేదు. గుహలకు వెళ్లేందుకు కొత్తరోడ్లు వేయాలని జిల్లా అధికారులు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. సరైన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు అధికారులు యునెస్కోను ఆశ్రయించడం లేదు. కేతవరం గుహలను ప్రధాన ఆకర్షణంగా తీసుకుని స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు సరైన ప్రచారం లేదు. అశోకుని రాతి శాసనాలు 3వ శతాబ్దం బిసిలో చెక్కబడ్డాయి. ఈ ప్రదేశం ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దుకు సమీపంలో, ద్వీపకల్ప భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలో అనేక రాతిబండలలో కూడిన కొండను కలిగి ఉంది. శాసనాలు అనేక రాళ్లపై కనిపిస్తాయి. ఇవి ఎడమ నుంచి కుడికి వ్రాయబడ్డాయి. కొన్ని దూరం నుండి స్పష్టంగా కనిపిస్తాయి. మరికొన్ని సహజ కోత కారణంగా కొద్దిగా క్షీణించాయి, వాటిని కనుగొనడానికి దగ్గరి పరిశీలన అవసరం. ఒకసారి ఒక ప్రదేశం చెక్కబడితే, అటువంటి సైట్ల పరిరక్షణ కోసం కార్యకలాపాలకు మద్ద ప్రపంచ వారసత్వ కమిటీ నుంచి దేశం ఆర్థిక సహాయం నిపుణుల సలహాలను కూడా పొందవచ్చు. తాడిపత్రి లో వెలసిన చింతల వెంటక రమణ స్వామి గుడి, ఎనుగు గుహలు, ఆదిమ మానవుడు గీసిన చిత్రాలు, కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు, కుందుర్పిలో సమాధుల మీద వెలసిన చిత్రాలు,



కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు, కుందుర్పిలో సమాధుల మీద వెలసిన 30 అడుగుల బండలు. గుత్తి, పెనుకొండ, రత్న గిరి కోటలు ఇప్పటికీ చెక్కుచెదరక చూపరులను కనువిందు చేస్తున్నాయి. లేపాక్షి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన శైవ క్షేత్రం, పర్యాటక కేంద్రం. 10,000, 6,000 బిసి మధ్య కాలం నాటి చరిత్ర పూర్వ కేతవరం రాతి కళ, గుహలు, సంబంధిత సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చుచేసినప్పటికీ, వారసత్వ, సాంస్కృతిక ప్రదేశంగా యునెస్కో గుర్తింపు పొందలేరు. ఓర్వకల్ మండలం కేతవరంలో ఉన్న ఈ గుహలు మధ్యశిలాయుగంలో జింకలు, ఎద్దులు, నక్కలు, కుందేళ్లు, తాబేళ్లు, సీతాకోక చిలుకలు, హైనాలు, మొసళ్లు, మానవుల రాతి కళతో చెక్కబడ్డాయి. దీనిని 2018లో మద్రాస్ విశ్వవిద్యాలయం పురాతన చరిత్ర పురావస్తు విభాగానికి చెందిన పరిశోధకుల బృందం కనుగొంది. ఈ ప్రాంతంలో దాదాపు 40,000 పెయింటింగ్‌లను బృందం గుర్తించింది, ఇది దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ప్రాంతంగా నిలిచింది. పెయింటింగ్‌లు 5000 సంవత్సరాలకు పైగా ప్రకృతి వైపరీత్యాల నుండి బయటపడినప్పటికీ, వాతావరణానికి భంగంకలిగించే మానవ కార్యకలాపాలు పెరగడంతో భవిష్యత్తులో అలా ఉండకపోవచ్చు. కేతవరం గుహలకు చారిత్రకసాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, వాటికి ఇంకా యునెస్కో గుర్తింపు లభించకపోవడం సిగ్గుచేటు. అయితే, యాక్సెసిబిలిటీ పరిరక్షణను మెరుగుపరచడానికి చేస్తున్న ప్రయత్నాల గురించి వినడం సంతోషాన్నిస్తుంది. ఆశాజనక, ఈ కార్యక్రమాలలో, గుహలు ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మారడానికి అవసరమైన దృష్టిని పొందుతాయని, స్థానిక సమాజానికి గుర్తింపును మాత్రమే కాకుండా ఆర్థిక అవకాశాలను కూడా తీసుకువస్తుందని ఆశిద్దాం. రాక్ ఆర్ట్, చరిత్రపూర్వ మానవుని జీవనశైలిని ప్రదర్శిస్తుంది, చరిత్ర నిధిలా ఉంది. కర్నూలు జిల్లా నంది కొట్కూరు తాలూకా బొల్లవరం ప్రసన్నయ్యగారి శిథిలమైన దేవాలయం వెనుక గోడలో నిర్మించిన రాతిపై ఎస్.1619 ఔరంగపాద్షా హస్తినాపురం (ఢిల్లీ)కి మరోపేరుగా ఉన్న అముదానగరంలో పాలిస్తున్నప్పుడు పోలుకల్లు కరణం కృష్ణయ్యకు బొల్లవరానికి చెందిన స్థలం కరణం గోపరాజు ప్రసన్నయ్య భూమిని బహుమతిగా ఇచ్చినట్లు నమోదచేయబడింది. ఇది శోభకృత్, నిజశ్రావణం తేదీ.

# ప్రజావాక్కు



### చట్టబద్ధత కల్పించాలి

**హరిత విప్లవ** పితామహుడుఎంఎస్ స్వామినాథన్ భారత దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగాప్రకటించడం బాధాకరం. రైతుల కోసం వ్యవసాయరంగంలో అనేక పరిశోధనలు చేసి అధికదిగుబడులు వచ్చేవిధంగా అహర్నిశలు కష్టపడి ఎన్నో సేవలను అన్నదాతలకు అందించాడు. వ్యవసాయ రంగానికిఆయనచేసిన సిఫారసులను, సూచనలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేయడంలేదు. రైతులు పంటలు సాగు చేయడానికి వేసే విత్తనాల దగ్గర్నుంచి మొదలు కూలీలఖర్చు, ఎరువుల ధరలుప్రతియేడూ పెరుగుతున్నాయే కానీ తగ్గడం లేదు. దీనికితోడు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గుర్తింపుకోసం, అవార్డుల కోసం కాకుండా దేశ ప్రజల శ్రేయస్సు కోసం పని చేసిన వారికి పురస్కారాలు ప్రకటించిప్రభుత్వాలు చప్పట్లుకొట్టి చేతులు దులుపుకోకుండావారిఆశయాలు అమలుకుకృషి చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### నిరుద్యోగుల వెతలు తీర్చాలి

**డిఎస్సీ**అంటే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిషన్. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రిక్రూట్మెంట్‌లు, కాంట్రాక్టు పద్ధతిలో, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తూ ఉన్నాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా లక్షల్లో విలేజ్, వార్డ్ సెక్రటరీ పోస్టులను ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. డిఎస్సీ అంటే కేవలం టీచర్లు రిక్రూట్మెంట్ అనుకునే భ్రమలో నిరుద్యోగులు ఉండడం చాలాశోచనీయం. ఆరువేల టీచర్లు పోస్టులకు దాదాపు మూడు లక్షల మంది పోటీపడడం చాలా ఆశ్చర్యాన్ని కలుగచేస్తూ ఉన్నది. ప్రభుత్వం టీచర్ పోస్టులు అంటే అంత క్రేజ్ మరి ఎందుకో అర్థంకావడం లేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### గోహింస మహాపాపం

**గోమాత** దైవ స్వరూపం. ఉదయాన్నే గోదర్శనం మిక్కిలి శుభప్రదమైనది. అందువలన పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నేగోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూ మాత లాగా ఆవు కూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలుఇవ్వడం మానదు. గోమా త విలువను గ్రహించిన వారెవ్వరూ దానిని హింసించరు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### ఐఐటి విద్యార్థుల దాతృత్వం

ఐఐటి మద్రాస్ పూర్వ విద్యార్థులు అర్హులైన బిటెక్ విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందచేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయం. ఐఐటి మద్రాస్‌లో బిటెక్ చదువుతూ తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉన్న పేద విద్యార్థులకు అక్కడి పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగస్వాములు ఆర్థిక సాయం అందచేసి ఆదుకుంటున్నారు. అన్ని రకాల కోర్సులలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు తల్లిదండ్రుల ఆదాయంతో సంబంధం లేకుండా ట్యూషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది. గత విద్యాసంవత్సరం 490 మంది విద్యార్థులకు రూ.3.26 కోట్లు, ఈ విద్యాసంవత్సరం 495 మంది విద్యార్థులకూ రూ.3.3 కోట్ల మేర ఈతరహా సాయం అందచేశారు. దీంతో విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకోవచ్చు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పివికి భారతరత్న ప్రకటించడంపై హర్షం

**దేశానికి** ప్రధానిగా ఎనలేని సేవలందించిన తెలుగు బిడ్డ తెలంగాణ బిడ్డ, దేశ చరిత్రను లిఖించిన రాజనీతిజ్ఞుడు అయిన పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షం. పివిని గౌరవించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకున్నట్లే. కానీ తారక రామారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వృద్ధాప్య పింఛన్, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించినది ఎన్టీఆర్ ఒక్కరే. రెండు రూపాయల కిలో బియ్యం అందించిన దాతకు తగిన గౌరవం లభించలేదు. అత్యున్నత పురస్కారానికి వారిని ఎంపిక చేయకపోవడం సరికాదు.

-బలుపాల సుధాకర్, పెబ్బేరు గ్రామం, వనపర్తిజిల్లా

### వ్యవసాయ ప్రణాళిక అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలో వ్యవసాయ ప్రణాళిక అవసరం. పంటల వైవిధ్యత పాటించడం అవసరం. ఎందుకంటే తెలంగాణలో పెరిగిన నీటి వసతుల వల్ల సాగు విస్తీర్ణం పెరిగినా వరి మాత్రమే ఎక్కువగా సాగు అవుతుంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. లాభసాటి కూడాకాదు. దానికి తగిన మద్దతు ధర కూడా కల్పించవలసిన అవసరం ఉంది. అయితే రాష్ట్రాన్ని వివిధ జోన్స్‌గా విభజించి దానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేయడం అవసరం. ఘనపూర్ మండలాల్లో పొగాకు సాగు జరిగి రైతులకు లాభసాటిగా ఉన్నది. .

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



## మనీష్ సిసోడియాకు 3రోజుల బెయిల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆప్ సీనియర్‌నేత మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్‌సిసోడియాకు స్వల్ప ఊరటలభించింది. సోమవారం ఢిల్లీ కోర్టు ఆయనకు మూడురోజుల తాత్కాలిక బెయిలుఖ్ మంజూరుచేసింది. తన తోబుట్టువు కుమార్తె వివాహానికి హాజరయ్యేందుకు కోర్టు ఉపశమనం కల్పించింది. మధ్యం కుంభకోణం కేసులో సిసోడియా యేడాదిగా జైలుశిక్షలో ఉన్నారు. అవినీతి మనీలాండరింగ్ కేసుల్లో సిబిఐ ఈడీ ఆయన్ను విచారిస్తున్నాయి.ప్రస్తుతం ఆయన కస్టడీపై తీహార్‌జైలులో ఉన్నారు. ఈన క్రమంలో ఆయన అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం ఫిబ్రవరి 13నుంచి 15వరకూ మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి పరామర్శించేందుకు కొద్ది రోజుల క్రితం ఢిల్లీకోర్టు సిసోడియాకు అను మతినిచ్చింది. ఆయన భార్య ఆటో ఇమ్యూన్ డిజార్డర్, మల్టిపుల్ స్క్లెరోసిస్ అనే అరుదైన సమస్యలతో సతమతం అవుతున్నారు.



## డిప్యూటీ సిఎంల నియామకం.. రాజ్యాంగ ఉల్లంఘన కాదు: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** రాష్ట్రాల్లో ఉపముఖ్యమంత్రులను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ విధాన్ని అవలంబించడం రాజ్యాం విరుద్ధమేమీ కాదని వెల్లడించింది. 'పార్టీ లేదా సంకీర్ణ ప్రభుత్వంలోని సీనియర్ నాయకులకు కాస్త ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడానికి చాలా రాష్ట్రాలు ఉపముఖ్యమంత్రిని నియమించే పద్ధతిని అవలంబిస్తున్నాయి. అయితే అది కేవలం ఒక పేరు మాత్రమే. డిప్యూటీ సిఎంగా ఎవర్నైనా నియమించినా వారు కేబినెట్ మంత్రి హోదాలోనే ఉంటారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఉపముఖ్యమంత్రి మొట్టమొదటి, అత్యంత ముఖ్యమైన మంత్రిగా ఉంటారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు' అని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రికి సహాయ సహకారాలు అందించేందుకు, సీనియర్లకు తగిన ప్రాధాన్యం కల్పించేందుకు చాలా రాష్ట్రాలు డిప్యూటీ సిఎంలను నియమిస్తుంటాయి. కొన్ని రాష్ట్రాల్లో ఒకరి కంటే ఎక్కువ ఉపముఖ్యమంత్రులు ఉన్న సందర్భాలున్నాయి. అయితేవారికి కేబినెట్ మంత్రి హోదాలోనే వేతనం, ఇతర సదుపాయలు అందిస్తారు.

# బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషనా?

## మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు



**భోపాల్, ఫిబ్రవరి 12:** క్రిమినల్ కేసులు నమోదైన వారి ఇళ్లు, ఆస్తులను బుల్డోజర్‌తో పడగొట్టించడంపై మధ్యప్రదేశ్ హైకోర్టు కఠిన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి విధివిధానాలు లేకుండా చర్యలు తీసుకోవడం పురపాలక అధికారులకు ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యానించింది. ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రాహుల్ లంగి అనే వ్యక్తి ఓఆస్తి వివాదంలో ఓ వ్యక్తిని బెదరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, పురపాలక అధికారులు కలిసి రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ భవనంపై చర్య తీసుకొనే సమయంలో దాని మాజీ యజమాని రైసాబీ పేరిట అధికారులు నోటీసులు జారీ చేసినట్లు ఆమె ఆరోపించారు. తమ ఇల్లు అక్రమ నిర్మాణం కాదని వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని, బ్యాంకు రుణం కూడా పొందామని పేర్కొన్నారు. ఈ కేసుపై విచారణ తర్వాత జస్టిస్ వివేక్ రుసియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తప్పుపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, ఆ తర్వాత వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఓ ఫ్యాషన్‌గా మారిందని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాల్సిందిగా సూచించాలని అభిప్రాయపడ్డారు. అన్ని అవకాశాలు ఇచ్చాక చిట్టచివరి ఆప్షన్ కింద కూల్చివేతను ఎంచుకోవాలని సూచించారు. బాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో లక్ష రూపాయల పరిహారం కింద ఇవ్వాలని ఆదేశించారు. ఇంటిని కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తీర్పులో పేర్కొన్నారు. మరోవైపు ఈ తీర్పులో తమకు మంజూరు చేసిన పరిహారంపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై అప్పీల్ చేస్తామన్నారు.

## బడ్జెట్ సమావేశంలో ప్రసంగించకుండానే వెళ్లిపోయిన తమిళ గవర్నర్



**చెన్నై, ఫిబ్రవరి 12:** తమిళనాడులో అధికార డిఎంకె సర్కారు, గవర్నర్ మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సోమవారం రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శాసనసభకు వచ్చిన గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభ ప్రసంగం చేసేందుకు నిరాకరించారు. జాతీయ గీతాన్ని ప్రభుత్వం గౌరవించలేదని ఆరోపిస్తూ, నిమిషాల వ్యవధిలోనే సభ నుంచి వెళ్లిపోయారు. 'గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయ గీతం ఆలపించాలని నేను పదే పదే చేసిన అభ్యర్థనలను విస్మరించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో చెప్పిన చాలా అంశాలను నైతిక కారణాలతో నేను అంగీకరించలేదు. వాటి విషయంలో విభేదించే నేను, ప్రసంగంలో వాటిని పేర్కొంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అవుతుంది. అందుకే ఈ ప్రసంగాన్ని ఇక్కడితో ముగిస్తున్నాను' అంటూ గవర్నర్ సభను వీడారు. కాగా గతేడాది కూడా ప్రసంగం విషయంలో గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం సిద్ధం చేసి ఆమోదం పొందిన ప్రసంగంలోని కొన్ని భాగాలు మినహాయించి, కొన్ని వాక్యాలు అదనంగా చేర్చి గవర్నర్ ప్రసంగించడం తీవ్ర దుమారం రేపింది. గవర్నర్ సొంతంగా చేర్చిన వ్యాఖ్యలను సభా రికార్డులో చేర్చకూడదని, ప్రభుత్వం సిద్ధం చేసిన గవర్నర్ ప్రసంగాన్ని మాత్రమే యధాతథంగా రికార్డులో నమోదు చేయాలంటూ స్టాలిన్ తీసుకొచ్చిన తీర్మానం ఆమోదం పొందింది. ఈ వ్యవహారం గవర్నర్, స్టాలిన్ సర్కార్ మధ్య విభేదాలను మరింత ఆజ్యం పోసింది. తాజాగా మరోసారి ఆయన ప్రసంగించేందుకు నిరాకరించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, ఇటీవల కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కూడా బడ్జెట్ సమావేశాల్లో తన ప్రసంగాన్ని రెండు నిమిషాల్లోపే ముగించిన విషయం విదితమే. గత కొంతకాలంగా విజయన్ సర్కారుపై అసంతృప్తిగా ఉన్న ఆయన, ప్రభుత్వం ఇచ్చిన 62 పేజీల ప్రసంగాన్ని చదివేందుకు ఇష్టపడలేదు. కేవలం 84 సెకన్లలో చివరి పేరాను చదివి సభ నుంచి వెళ్లిపోయారు.

## రాహుల్ న్యాయ్ యాత్రలో మార్పులు..



**లక్నో, ఫిబ్రవరి 12:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తరప్రదేశ్ షెడ్యూల్ మారింది. ఆ రాష్ట్రంలో కొనసాగాల్సిన యాత్ర కాల వ్యవధిని తగ్గించినట్లు పార్టీ వర్గాలు సోమవారం వెల్లడించాయి. యూపీలో 10, 12 తరగతుల విద్యార్థులకు బోర్డు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. 'రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. యూపీలో ఫిబ్రవరి 22 నుంచి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 26 వరకు కొనసాగనున్న యాత్రను ఈ నెల 21కే ముగిసేలా రాహుల్ మార్పులు చేశారు' అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్షు అవస్తీ ప్రకటనలో వెల్లడించారు. దీని ప్రకారం ఫిబ్రవరి 16న వారణాసి మీదుగా యాత్ర యూపీలోకి ప్రవేశిస్తుంది. అనంతరం భదోహి, ప్రయాగ్‌రాజ్, ప్రతాప్‌గఢ్ మీదుగా 19న అమేఠీకి చేరుకుంది. ఆ నియోజకవర్గంలోని గౌరీగంజ్ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తారు. మరుసటి రోజు రాయ్‌బరేలీకి చేరుకుని అక్కడి నుంచి లక్నోలో రాహుల్‌తో సహా మార్చ్‌లో పాల్గొంటారు. ఆ రాత్రి అక్కడే బస చేసే అవకాశం ఉంటుంది. 21న కాన్పూర్‌లోని యాత్ర ప్రవేశిస్తుంది. అదే రోజు ఝాన్సీ నుంచి మధ్యప్రదేశ్‌లోకి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం యాత్ర ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్రంలోని బిజెపిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలకు ఉపాధి కరవైందని, దీంతో ద్రవ్యోల్బణం పెరిగిపోతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేశ జనాభాలో 74శాతం మంది వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలే ఉన్నారు. భారత్‌లో అగ్రశ్రేణిలో ఉన్న 200 కంపెనీల్లో ఎక్కువగా ప్రజాధనం ఉంది. వీటిలో ఏ ఒక్కదానిలోనూ ఓ దళితుడు యజమానిగా లేడు. మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తూ మీ జేబులను దోచుకుంటున్నారు. ఇకనైనా మేల్కొండి' అని రాహుల్ అన్నారు.

## ఎఐ ఆధారిత నకిలీ రోబో కాల్స్‌పై అమెరికా నిషేధం!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** 'అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో కొందరు నేరగాళ్లు ఫేస్‌వాయిస్ రోబో కాల్స్ సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం,ప్రముఖుల వాయిస్ ఇమిటేట్ చేసి తప్పుడు సమాచారాన్ని వ్యాపింప జేస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఆడియో, వీడియో కాల్స్ సృష్టించినా ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో ఈ నకిలీ వాయిస్ రోబో కాల్స్ గుర్తించడం కష్టసాధ్యంగా మారింది. ప్రస్తుతం దేశాధ్యక్ష ఎన్నికల సీజన్‌లో ఈ తరహా ఫేక్ రోబో కాల్స్ కొత్త ముప్పునకు దారితీస్తున్నాయి' అని ఎఫ్‌సిసి కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ చెప్పారు. దీంతో తక్షణం ఎఐ బేస్డ్ రోబోకాల్స్‌ను బ్యాన్ చేస్తున్నట్లు ఎఫ్‌సిసి కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. ఈ ఫేక్ వాయిస్ రోబోకాల్స్ సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల న్యూహ్యాంప్‌షైర్‌లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నిక విషయంలో బైడెన్‌ను అనుకరిస్తూ నకిలీ రోబో కాల్స్ వచ్చాయి. దేశాధ్యక్షఎన్నికల్లో తనకు ఓటేయొద్దని ఆ కాల్స్‌లో చెప్పినట్లు కలకలం చెలరేగింది. ఈ నేపథ్యంలో దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారిస్తున్నారు.


## పారదర్శకంగా నియామకాలప్రక్రియ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** నియామకాలప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు దేశ ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. సోమవారం లక్షమంది ఉద్యోగార్థులకు నియామకపత్రాలు అందించిన తర్వాత మోడీ మాట్లాడుతూ రోజ్‌గార్‌మేళా పరిధిలోమరిన్ని నియామకాలు చేస్తామన్నారు. మొదటి దశ కర్మయోగిభవన్‌లోని మొదటి దశ నిర్మాణం జరుగుతోంది. ఇందుకు సంబంధించికూడా మోడీ వర్చువల్‌గానే శంకుస్థాపనలోపాల్గొన్నారు. నియామకాల ప్రక్రియపై మోడీ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు నియామకప్రనరకియల్లో జాప్యంచేసేవి దీనితో అవి సుదీర్ఘంగా సాగేవి. ఆ సమయంలో లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటుచేసుకునేవి కానీ మా ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగాచేపడుతోంది. దేశానికి యువతసేవచేసేలా 2014నుంచి వారికి సహకరించాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మోడీ అన్నారు. మా వికసిత్‌భారత్ ప్రయాణంలోప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలకపాత్రే. నేడు కొత్తగాచేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారని, వారు ఏశాఖలో చేరారన్నది ముఖ్యంకాదని, దేశానికి అంకితభావంతోసేవచేయడం కీలకమని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలు కల్పించామని అన్నారు. యువతకు పదిలక్షల ఉద్యోగాలుఇవ్వాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ అక్టోబరు 2022లో రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. తాజాగా ఆయన కర్మయోగి భవన్‌కు శంకుస్థాపనచేసారు. మిషన్ కర్మయోగి కింద వివిధవర్గాలను సమన్వయం చేసుకోడానికి ఈభవనాన్ని వినియోగించ నున్నట్లు ప్రధాని వెల్లడించారు. సామర్థ్యాల పెంపునకు అవసరమైన సంకల్పాన్ని ఇది బలో పేతం చేస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

## రేషన్ షాపుల్లో మోడీ పోస్టర్లు..

### ఆ ఆదేశాలు సరికాదు: కేరళ సిఎం



**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ పోస్టర్లు, బ్యానర్లు పెట్టాలన్న కేంద్రం ఆదేశాలు సరికాదని, దాన్ని అమలు చేయడం కష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ దుకాణాల్లో మోడీ బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందా అని అడిగిన ప్రతిపక్ష ఎమ్మెల్యే పి.అబ్దుల్ హమీద్ ప్రశ్నకు ముఖ్యమంత్రి ఈ విధంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ 'రాష్ట్రంలో రేషన్ వ్యవస్థ ఎప్పటినుంచో ఉంది. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం కొత్త పబ్లిసిటీ పద్ధతిని అనుసరిస్తుందని స్పష్టమవుతోంది' అని మండిపడ్డారు. ఈ ఆదేశాలు సరికావని, వాటిని రాష్ట్రంలో అమలుచేయడం కష్టమని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తామన్నారు. ఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలా, లేదా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేరళ పౌరసరఫరాల శాఖ మంత్రి జీఆర్ అనిల్ మాట్లాడుతూ 14వేలకు పైగా ప్రధాని పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ఆహార శాఖకు బాధ్యత అప్పగించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 550 రేషన్ దుకాణాల్లో పిఎం సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించిందని, వాటిని తనిఖీ చేయాల్సిందిగా ఎఫ్‌సిఐఅధికారులకు సూచించామన్నారు. ఆహార పదార్థాల పంపిణీకి కేంద్ర ప్రభుత్వ గుర్తులున్న కార్రీ బ్యాగ్‌లను సరఫరా చేయాలని చెప్పారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారం కోసం రేషన్‌పంపిణీ వ్యవస్థను ఉప యోగించుకోవడం సరికాదని మంత్రి దుయ్యబట్టారు.

## భారత నేవీ మాజీ అధికారుల విడుదల వేళ.. ఖతార్‌కు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ త్వరలో ఖతర్ పర్యటించనున్నారు. గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనమిది మంది భారతీయ నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 14న ఖతార్‌కు వెళ్లనున్నారు. ఈ పరిణామా నడుమే ప్రధాని ఖతర్ పర్యటన వివరాలు వెల్లడయ్యాయి. 13,14వ తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పర్యటించనున్న ప్రధాని అక్కడి నుంచి దోహాకు వెళ్తారని విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా సోమవారం ప్రకటించారు. 'ప్రధాని మోడీ ఈ వ్యవహారాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. మాజీ అధికారుల విడుదల ఆయన నాయకత్వానికి నిదర్శనం. ఇరు దేశాల మధ్యబలమైన సంబంధాలను ప్రతిబింబిస్తుంది. పర్యటనలో భాగంగా ఎమిర్‌షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థానీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

## అయోధ్యలో కేజ్రీవాల్, భగవంత్‌మాన్..

### బాలరాముడిని దర్శించుకున్న సిఎంలు



**అయోధ్య, ఫిబ్రవరి 12:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం అయోధ్య రాముడిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ కూడా వెళ్లారు. వీరిద్దరూ కుటుంబసమేతంగా ఆ నగరంలో పర్యటించారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను కేజ్రీవాల్ ఎక్స్‌లో షేర్ చేశారు. కుటుంబసభ్యులతో కలిసి ఈ రోజు అయోధ్య వెళ్లిన నాకు రామ్‌లల్లాను దర్శించుకునే భాగ్యం దక్కింది. మాతో పాటు భగవంత్‌జీ, ఆయన కుటుంబం కూడా అయోధ్యలో పర్యటించారు. దేశ పురోగతి, మానవాళి సంక్షేమం కోసం మేమంతా ప్రార్థించాం. శ్రీరాముడి ఆశీస్సులు అందరికీ ఉంటాయి. జైశ్రీరామ్ అని పోస్టు పెట్టారు. జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి తాను హాజరుకానని అప్పుడు కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రారంభోత్సవానికి ట్రస్ట్ వారు నాకు లేఖ పంపారు. నన్ను అధికారికంగా ఆహ్వానించడానికి ఒక బృందం వస్తుందని చెప్పారు. కానీ ఎవరూ రాలేదు. అయినా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పారు. మత విశ్వాసాలు, ఆధ్యాత్మిక అంశాలపై గౌరవం ఉందని, ఇలాంటి విషయాల్లో రాజకీయాలు చేయడం సరికాదని బిజెపిని దుయ్యబట్టారు. జనవరి 22 తర్వాత సమయం చూసుకుని తాను కుటుంబంతో కలిసి అయోధ్యను దర్శిస్తానని కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.



## కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారత రత్నకు ఎంపికయిన బీహార్ మాజీ సీఎం దివంగతనేత కర్పూరి ఠాకూర్ కుటుంబసభ్యులను ప్రధాని నరేంద్ర మోడీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసానికే ఠాకూర్ కుటుంబాన్ని ఆహ్వానించారు. ఠాకూర్ కుమారుడు జెడియు నేత రామ్‌నాథ్‌ఠాకూర్ సహా కుటుంబ సభ్యులతో మోడీ చర్చించారు. జననాయకుడు కర్పూరి ఠాకూర్ కుటుంబాన్ని కలవడం ఎంతో సంతోషంగా ఉంది. సమాజంలోని వెనకబడిన తరగతులు అణగారిన వర్గాలకు ఆయన అండగా నిలిచారు. ఆయన జీవితం ఆదర్శ సూత్రాలు దేశప్రజలకు స్ఫూరినిస్తూనే ఉంటాయని మోడీ పేర్కొన్నారు. తన తండ్రిని భారత రత్నతో గౌరవించినందుకు ప్రధానికి రామ్‌నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ క్షణాలు తమకు మరో దీపావళి అంటూ హర్షం వ్యక్తం చేసారు. అనునిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం సామాజిక మార్పుకోసం కృషిచేసిన ఠాకూర్‌ను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం భారత రత్నతో గౌరవించింది. కొన్నిరోజుల వ్యవధిలోనే బిజెపి అగ్రనేత లాల్‌కృష్ణ అధ్వాని, పివినరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్, చరణ్‌సింగ్ చౌదరిలకు కూడా ఈపురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే.



## 'పాక్‌ను రక్షించాల్సిందే'..

### సంకీర్ణం ఏర్పాటుపై పిపిపి, పిఎంఎల్-ఎన్ ప్రకటన!

**లాహోర్, ఫిబ్రవరి 12:** పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)తో జరుపుతున్న చర్చల్లో పురోగతి సాధించినట్లు కనిపిస్తోంది. పిపిపి చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ, అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీతో తమ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ జరిపిన చర్చల్లో చాలా అంశాలపై సఖ్యత కుదిరినట్లు పిఎంఎల్-ఎన్ ప్రకటించింది. 'రాజకీయ అనిశ్చితి నుంచి దేశాన్ని రక్షించేందుకు ఇరు పార్టీల మధ్య సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది' అని పేర్కొంది. త్వరలో జరగబోయే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పిపిపి నాయకత్వం వారి ప్రతిపాదనలను తమ ముందు ఉంచుతుందని పిఎంఎల్-ఎన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. యావత్ దేశ పరిస్థితి సమీక్షించి ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితిని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అలాగే భవిష్యత్‌లో రాజకీయ సహకారంపైనా వివరంగా చర్చించినట్లు వెల్లడించింది. ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తమ పక్షానే నిలిచారని చెప్పుకొచ్చింది. పిఎంఎల్-ఎల్‌తో కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించినట్లు పిపిపి సైతం ధ్రువీకరించింది.



## రఫా నగరంపై ఇజ్రాయెల్ భీకర దాడి

### 67 మంది పాలస్తీనియన్ల మృతి

**గాజా, ఫిబ్రవరి 12:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య మళ్లీ విధ్వంసకరరంగా మారింది. సోమవారం దక్షిణ గాజానగరమైన రాఫా నగరంపై ఇజ్రాయెల్ దళాలు మెరుపుదాడి చేశాయి. ఆ వైమానిక దాడిలో పాలస్తీనియన్లు మృతి చెందినట్లు తెలుస్తోంది. మెరుపుదాడి వల్ల రఫాలో సుమారు 67మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు హమాస్ ఆరోగ్య శాఖ తెలిపింది. రఫా నగరంలో దాదాపు 15లక్షల మంది శరణార్థులుగా ఉన్నట్లు తెలుస్తోంది. రఫాలో ఉన్న ఇద్దరు బందీలను రక్షించినట్లు ఇజ్రాయెల్ చెప్పింది. ఆనగరం మధ్యలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ఉన్న వృద్ధులను కాపాడారు. రఫాపై దాడి చేయాలన్న ప్రణాళిక అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించినా ఇజ్రాయెల్ మాత్రం అనుకున్నట్టే చేసింది. గతయేడాది అక్టోబరు 7న గాజాపై హమాస్ దాడి చేసిన తర్వాత ఇజ్రాయెల్ ప్రతిదాడులు మొదలుపెట్టింది. అక్టోబరు 7 దాడిలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. 253 మందిని హైజాక్ చేశారు. ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 28వేల మంది పాలస్తీనియన్లు మృది చెందినట్లు హమాస్ ఆరోగ్య శాఖ పేర్కొన్నది.



## హూస్టన్ చర్చి కాల్పులకు తెగబడిన మహిళ మృతి

**హూస్టన్, ఫిబ్రవరి 12:** టెక్సాస్‌లోని హూస్టన్ చర్చిలో కాల్పులకు తెగబడిన మహిళ పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించారు. ప్రముఖ ఇవాంజలికల్ క్రిస్టియన్ పాస్టర్ జోయల్‌ఓస్టీన్ నిర్వహిస్తున్న చర్చిలో ప్రార్థనలకు వచ్చిన వారిపైనా ఈ మహిళ కాల్పులుజరిపింది. ఈకాల్పుల్లో ఇద్దరు చనిపోయారు. వారిలో ఒక ఐదేళ్ల చిన్నారి కూడా ఉంది. తూటాల గాయాలు తగిలిన 57 ఏళ్ల వ్యక్తి ప్రస్తుత పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వెల్లడించింది. లేక్‌వుడ్‌చర్చి యాజమాన్యం ఒక ప్రకటన విడుదలచేస్తూ పోలీసులు ఆప్రాంతానికిచేరుకునే లోపే ఈ మహిళ కాల్పులకు తెగబడినట్లు వివరించారు. 30 ఏళ్లలోపే ఉన్న ఈ మహిళ పొడవాటి కోటును ధరించి ఉందని, అంతేకాకుండా పొడవాటి తుపాకీని భుజానికి వెనుక వేలాడదీసుకుని చర్చిలోకి ప్రవేశించిందని, ఆమెతోపాటు ఒక చిన్నబాలుడుకూడా వచ్చాడన్నారు. వచ్చినవెంటనే కాల్పులు ప్రారంభించిందని చర్చి యజమాని ఫిన్నిర్ చెప్పాడు. ఇద్దరు పోలీస్ అధికారులు ఆసమయంలో చర్చిలో ఉన్నవారు వెంటనే తేరుకుని కాల్పులు జరిపారని ఆ మహిళ కాల్పుల్లో చనిపోయినట్లు వెల్లడించారు.

కాల్పులకు తెగబడిన మహిళ వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపారు. ఆమహిళ ప్రమాదకరమైన రసాయనాలు చర్చి ప్రాంగణంలో చల్లానని, అంతేకాకుండా తనవద్ద బాంబులు కూడా ఉన్నాయని హెచ్చరించిందని చర్చి నిర్వాహకులు తెలిపారు. వెంటనే అగ్ని మాపక సిబ్బంది అక్కడకు చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నీటి పారుదల శాఖలో అవినీతి జరగలేదని చెప్పగలరా?

## హరీశ్ మాటలు ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్టున్నాయి

### కృష్ణా జలాలు, కెఆర్ఎంబిపై మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** విభజన హక్కు చట్టం ప్రకారం ఏపీకి ఎంత హక్కు ఉందో తెలంగాణకు కూడా అంతే హక్కు ఉందనీ, అలాంటప్పుడు గత ప్రభుత్వంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటిని ఎందుకు వాడుకోలేపోయామో సమాధానం చెప్పాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు. పర్మిషన్ లేకుండా ఎపి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడుతున్నప్పుడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును ఎందుకు కట్టలేదో చెప్పాలని నిలదీశారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా జలాలు, కెఆర్ఎంబి అంశంపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ హరీష్ రావు మాట్లాడిన మాటలు అపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. నీటి పారుదల శాఖలో అవినీతి జరగలేదని చెప్పగలరా అని హరీష్ రావును ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ కడుతున్నప్పుడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎందుకు కట్టలేదనీ, వారు సమర్థులు మీరు సమర్థులు కాదా అని ధ్వజమెత్తారు. అదే కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లు ఖర్చుతో మూడేళ్లలో పూర్తి చేశారనీ, 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే పాలమూరు ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకొచ్చిన అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందనీ, మరి మనకు రావాల్సిన నీటి వాటా ఖమ్మంలోని ఏడు మండలాల గురించి ఎందుకు పోరాడలేదని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ప్రశ్నించారు.

# విద్యుత్ టారిఫ్ సమర్పణకు పొడిగింపు లేదు

## సకాలంలో దాఖలు చేయకుంటే రోజుకు రూ.5 వేల జరిమానా

## డిస్కంలకు తెలంగాణ ఇఆర్సీ ఝులక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** వచ్చే 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి విద్యుత్ సంస్థల వార్షిక ఆదాయ, వ్యయ, అవసరాలు, టారిఫ్ ప్రతిపాదనలు (ఎఆర్ఆర్) సమర్పించేందుకు గడువు విషయంలో విద్యుత్ పంపిణీ సంస్థలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టిఎస్ఈఆర్సీ) ఝులక్ ఇచ్చింది. వీటికి సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గడువును పొడిగించేది లేదని తేల్చిచెప్పింది. వార్షిక ఆదాయం, అవసరాలు, టారిఫ్ ప్రతిపాదనలు సమర్పించేందుకు జనవవరి 31వ తేదీతో రెండో సారి ఇచ్చిన గడువు ముగిసింది. అయితే మరో మూడు నెలల పాటు టారిఫ్ ప్రతిపాదనలు సమర్పించేందుకు గడువు ఇవ్వాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) విద్యుత్ నియంత్రణా మండలిని కోరాయి. అయితే ఇందుకు విద్యుత్ నియంత్రణ మండలి నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. మల్టీ ఈయర్ టారిఫ్ రెగ్యులేషన్స్ ప్రకారం సత్వరమే ఆదాయం, అవసరాలు, టారిఫ్ ప్రతిపాదలను సమర్పించాలని విద్యుత్ పంపిణీ సంస్థలను ఆదేశించింది. వీటిని గడువులోగా సమర్పించకపోయినట్లయితే విద్యుత్ పంపిణీ సంస్థలపై రోజుకు 5 వేల రూపాయల చొప్పున జరిమానా విధించనున్నట్లు తేల్చిచెప్పింది.

కాగా ప్రతీ ఏటా నవంబర్ 31వ తేదీలోగా తదుపరి కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న వ్యయం, ఖర్చులు, ఇతర అవసరాలకు అయ్యే మొత్తం అంచనాలతో పాటు, విద్యుత్ పెంపుదల ఉంటే వాటికి సంబంధించిన టారిఫ్‌ల ప్రతిపాదనలను నియంత్రణ మండలికి డిస్కంలు సమర్పించాల్సి ఉంది. అయితే అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో వాటిని సాకుగా చూపి విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనలు సమర్పించేందుకు గడువును కోరడంతో నియంత్రణ మండలి డిసెంబరు 2వ తేదీ వరకూ గడువును పొడించింది. అయితే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడం, వాటి విధివిధానాలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుందనే పేరుతో మరోసారి జనవరి 31వ తేదీ వరకూ గడువును పొడిగించాలని చేసిన విజ్ఞప్తికి మరోసారి విద్యుత్ నియంత్రణ మండలి అందుకు అంగీకరించింది. మళ్లీ ఇప్పుడు టారిఫ్ ప్రతిపాదనలు సమర్పించేందుకు ఇంకో 3 నెలల పాటు గడువు పొడిగించాలని కోరడంతో నియంత్రణ మండలి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇక గడువు పొడిగించేది లేదని తేల్చిచెప్పింది. త్వరలో టారిఫ్ ప్రతిపాదలను సమర్పించాల్సిందేనని, లేకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరించింది.

## ముగ్గురు మాజీ ఎమ్మెల్యేల మృతికి

# అసెంబ్లీలో సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** చట్టసభలలో ప్రాతినిధ్యం వహించి ఇటీవల మృతి చెందిన ముగ్గురు మాజీ ప్రజాప్రతినిధుల ఆత్మ శాంతించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తీర్మానం ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఉమ్మడి హైదరాబాద్ జిల్లా, సికిందరాబాద్ కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గం మాజీ సభ్యుడు బి.మచ్చేందర్‌రావు మృతికి తీవ్రసంతాపం తెలియజేస్తున్నానని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేస్తున్నామని ప్రసాద్ కుమార్ తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ మాజీ ఎమ్మెల్యే పి.నర్సారెడ్డి మృతికి సంతాపం వ్యక్తంచేశారు. ఆయన లేని యావత్ ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు తీర్చలేమని ప్రసాద్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళుల అర్పించారు. సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా సభ ఆమోదించింది.

# తెలంగాణలో హుక్కా పార్లర్లపై నిషేధం

## బిల్లుకు అసెంబ్లీ, మండలి ఏకగ్రీవ ఆమోదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హుక్కా పార్లర్లపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది. ఇందుకు సంబందించిన బిల్లు సోమవారం అసెంబ్లీ, శానమండలిలో ఆమోదం పొందింది. సోమవారం శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రభుత్వ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హుక్కా మోజులో పడి యువత, కాలేజి పిల్లలు దూమపానం వ్యసనానికి బానిసలై పోతున్నారని ఆవేదన చెందారు. సిగరేట్ కంటే ఇది ఇంతో హానికరమని ఆయన అన్నారు. ఒక గంట హుక్కా పీల్చితే సిగరేట్ కంటే వంద రెట్లు పొగాకు అవశేషాలు ఊపిరితిత్తుల్లో పేరు కొంటాయని ఆయన తెలిపారు. హుక్కాలలో బొగ్గను ఉపయోగిస్తారని అది కాల్చినపుడు పొగాకు అవశేలే కాకుండా కార్బన్‌మెనాక్సైడ్ విడుదల అవుతుంది. ఊపిరితిత్తుల గుండె సంబంధమైనరోగాలు బొగ్గ వేడితో గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు వస్తాయని ఆయన తెలిపారు. కాన్సర్ కారక అవశేశాలు పెరగడం బొగ్గపులును వాయువు కారణంగా బిపి పెరిగి గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది వాతావర్ణకాలుష్యం కూడా పెంచుతుంది. ఇది తాగేవారికే కాదు వారితో వుండే చుట్టుపక్కల వారికి కూడా హుక్కా వల్ల కలిగే దుష్పరిణామలు ప్రభావంచూపుతుంది. హుక్కా పార్లర్ల నిషేధం అత్యవసరం అని ముఖ్యమంత్రి అభిప్రాయమని కెబినెట్ నిర్ణయంకు చట్టరూపం ఇవ్వడానికి ఆమోదించాలని శ్రీధర్‌బాబు కోరారు.

హుక్కా బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినదని స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల ప్రకటనల నిషేధం, వర్తక,వాణిజ్య, ఉత్పత్తి సరఫరా పంపిణీలను క్రమబద్దీకరణ సవరణ బిల్లులో హుక్కా సెంటర్ల నిషేధం కూడా చేర్చారు. శాసనమండలిలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభావ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి తరపున హుక్కా పార్లర్లపై నిషేధ బిల్లును శాసనమండలిలో ప్రవేశ పెట్టారు. తెలంగాణలో హుక్కా భార్లు నిషేధించడానికి సంబంధించిన చట్టసవరణ బిల్లుకు తెలంగాణ శాసనమండలి ఆమోదం తెలిపింది. హుక్కాబార్ల వల్ల జరుగుతున్న అనర్థాలను సభలో మంత్రి వివరించారు. బిల్లుకు సంబంధించిన వివరాలను తెలపాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంత్రిని కోరారు. రాష్ట్రంలో హుక్కా పార్లర్లు విచ్చలవిడిగా ఉండటంతో యువత, కాలేజి పిల్లలు వక్రమార్గం పడుతున్నారని వీటిని తెలంగాణ సమాజం నుంచి దూరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హుక్కా మోజులో పడి యువత, కాలేజి పిల్లలు దూమపానం వ్యసనానికి బానిసలై పోతున్నారని తెలిపారు. సిగరేట్ కంటే హుక్కా ఎంతో హానికరమని మంత్రి పేర్కొన్నారు. మండలిలో ప్రవేశ పెట్టిన బిల్లుకు సభ్యులందరూ కొన్ని సూచనలు చేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని మెచ్చుకున్నారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్రంలో ఈ-సిగరెట్లను కూడా నిషేధించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. స్కూళ్లు, కాలేజీల దరిదాపుల్లో డ్రగ్స్, గుట్కాలు లేకుండా చూడాలని సభ్యులు ప్రభుత్వానికి సూచించారు. అనంతరం బిల్లు ఆమోదం పొందినట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

# మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 'హస్త'గతం

## ఛైర్మన్‌గా ఆనంద్‌గౌడ్, వైస్‌ఛైర్మన్‌గా షబ్బీర్‌అలీ

## బలనిరూపణలో 49 మందికి 33 మంది సభ్యుల మద్దతు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఎట్టకేలకు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్‌కు చేజిక్కింది. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నది. కొన్నిరోజుల కిందట మాజీ ఛైర్మన్ కేసీ నర్సింహులుపై అవిశ్వాసం పెట్టి కాంగ్రెస్ పార్టీ పంతం నెగ్గించుకున్నది. ఈమేరకు సోమవారం నిర్వహించిన బల నిరూపణలో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని మొత్తం 49మంది సభ్యులకు గతంలో కేవలం 5మంది సభ్యులు మాత్రమే కాంగ్రెస్ పార్టీవారు గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన ఆనంద్ గౌడ్ మెజార్టీ సభ్యులతో కలిసి కాంగ్రెస్‌లోకి చేరారు. దీంతో బలనిరూపణలో 33మంది కౌన్సిలర్లు చేతు లెత్తి మద్దతు తెలుపడంతో ఛైర్మన్‌గా ఆనందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. 10నెలలపాటు ఛైర్మన్‌గా ఆనంద్‌గౌడ్ కొనసాగనున్నారు. వైస్‌ఛైర్మన్‌గా షబ్బీర్ అలీ ఎన్నికయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించారు. ఛైర్మన్ ఎన్నికలో బీజేపీ సభ్యులు ఎవరికీ మద్దతు ఇవ్వలేదు. అయితే ఛైర్మన్ పదవీకి కోరమోని వనజ పోటీకి నిలిచినా మెజార్టీ లేకపోవడంతో ఛైర్మన్ పదవీ దక్కలేదు. వైస్ ఛైర్మన్ ఎన్నికకు ఒమర్, షబ్బీర్ అలీ,మొయిన్ అలీ మధ్య పోటీ నెలకొనడంతో కొంత సేపు ఉత్కంఠ నెలకొన్నది. అయితే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వారి మధ్యసయోధ్య కుదుర్చి షబ్బీర్ అలీని ఎన్నుకున్నారు.



ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## అసెంబ్లీలో వినిపించిన జగన్ విడియో ప్రసంగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రసంగించిన వీడియోను నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రదర్శించారు. కృష్ణా నది ప్రాజెక్టులు, కెఆర్ఎంబి సంబందిత అంశాలపై తీర్మానం ప్రవేశపెట్టింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ కెసిఆర్ జగన్ గంటల తరబడి మాట్లాడుకున్నారని కలిసి బిర్యానీ తిన్నారని కెసిఆర్ చాలా గొప్పవారని ఏపి అసెంబ్లీలో జగన్ పొగిడారని గుర్తుచేశారు. తెలంగాణ జలాలు కేసిఆర్ మనకు ఇస్తున్నారని స్వయంగా జగన్ చెప్పారని ఇందుకు సంబంధించిన వీడియోను అసెంబ్లీలో ప్రదర్శించారు. ఈ విడియోలో జగన్ కెసిఆర్‌పై ప్రశంసల జల్లు కురిపించడం కనిపించింది.

## అడవి జంతువులను వేటాడే ప్రాంతాలను గుర్తించాలి

### అటవీ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో అడవి జంతువులను వేటాడే ప్రాంతాలను గుర్తించాలని అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వివరాలను సేకరించి స్థానిక పోలీసు అధికారులకు అందించాలని సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మహదేవ్‌పూర్ అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడం కోసం అమర్చిన కరెంటు తీగలు తగిలి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూంబింగ్ ఆపరేషన్ చేస్తుండగా ఈ సంఘటన జరగడం దురదృష్టకమరమని పేర్కొన్నారు. ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి సమగ్ర వివరాలు సమర్పించాలని చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ వర్ఘీస్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ ప్రాంతాల్లో వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల వివరాలను సేకరించి గ్రేహౌండ్స్‌తో పాటు స్థానిక పోలీసు అధికారులకు అందించాలని పేర్కొన్నారు. తద్వారా వారు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే, వన్యప్రాణులను వేటాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా అధికారులను ఆదేశించారు.


# పార్లమెంట్ ఎన్నికల కోసమే కెఆర్ఎంబి చర్చ

### అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ (బిజెపి)



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** గతంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కొత్త నాటకానికి తెరతీశారని ,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనే కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్ఎంబి)పై చర్చ చేస్తున్నాయని అదిలాబాద్ ఎమ్మెల్యే (బిజెపి) పాయల్ శంకర్ అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కెఆర్ఎంబీ ప్రాజెక్టులను కేటాయించలేదని చెబుతుందని, కెఆర్ఎంబి ప్రాజెక్టులను కేటాయించే ఉద్దేశ్యం లేకపోతే గత బెడ్జట్‌లో మెయింటనెన్స్ కోసం ఎందుకు 200కోట్లు కేటాయించారో చెప్పలేకపోయారన్నారు. తాము వచ్చి రెండునెలలే అయ్యింది మాకు ఏపాపము తెలియదని కాంగ్రెస్ పార్టీ అంటోందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏసర్వే చూసినా బిజెపికి మెజార్టీ అవకాశం ఉంది కాబట్టి ,ఏదో ఒకసమస్య సృష్టించి కేంనరదంపై నింద వేయాలనని కాంగ్రెస్-బిఆర్ఎస్ పార్టీలు చూస్తున్నాయని ఆరోపించారు.

**సభ పేరుతో కొత్తనాటకం**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి (కాంగ్రెస్)**




కాళేశ్వరం వంటి పనికిమాలిన ప్రాజెక్టుతో తెలంగాణను నిండా ముంచిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఇప్పుడు నల్గొండలో సభ పెట్టి కొత్తనాటకం ఆడబోతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, సంజీవరెడ్డి, లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. నీళ్లు, నిధుల పేరుతో పోరాటం చేసిన కెసిఆర్ తెలంగాణ వచ్చాక నీళ్లు ఇచ్చారు, నిధులు ఎంత ఖర్చు చేశారన్న విషయంపై అసెంబ్లీలో చర్చ జరిగితే ముఖం దాటేశారని అన్నారు.

గతంలో నీళ్లగురించి గొప్పగా మాట్లాడిన కెసిఆర్ ఆదేనీళ్లపై చర్చకు రావడానికి ముఖం లేదన్నారు. పదేళ్లపాలనలో కెసిఆర్ తెలంగాణ చేసింది ఏమీ లేదని కానీ ప్రజలపై 7లక్షలకోటన్ల అప్పుల భారం మాత్రం మోపారని అన్నారు. అంతేకాకుండా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి కల్పించారన్నారు. ఇప్పుడు నల్గొండ సభపెట్టి కొత్తనాటకానికి సిద్దమయ్యారని ఆరోపించారు. కెసిఆర్ నల్గొండకకు రావాలంటే ముందు ముక్కు నేలకు రాసి నల్గొండ , మహబూబ్‌నగర్, రంగారెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను మోసం చేసిన బిఆర్ఎస్**
**పరిగి ఎమ్మెల్యే**
**రామ్మోహన్‌రెడ్డి (కాంగ్రెస్)**



ఉమ్మడిరంగారెడ్డి జిల్లకు బిఆర్ఎస్ సాగునీటి విషయంలో మోసం చేసిందని, కొదుర్గు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కడతామని మాజీ సిఎం కెసిఆర్ పరిగిలో నాలుగు సార్లు చెప్పారని ,కానీ ఎక్కడా ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదని ,తమకు రావాల్సిన నీళ్లు రాకుండా చేశారని మండిపడ్డారు. అందుకే వికారబాద్ జిల్లాలో నాలుగు సీట్లలో కాంగ్రెస్ పార్టీకు ప్రజలు పట్టం కట్టారన్నారు.

పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో ఒప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చుకున్నారని, తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకుకూడా జాతీయ హోదా తతీసుకురాలేదని ,తమకు రావాల్సిన నీళ్లను కూడా రాకుండా చేశారని మండిపడ్డారు." పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తా అన్నావు .పరిగికి లక్ష ఎకరాల నీరు అందిస్తానన్నావు, ప్రతినియోజకవర్గానికి లక్ష ఎకరాల సాగు నీరు ఇస్తానన్నావు. ఏదీ చేయలేదు. సమాధానం చెప్పడానికి నువ్వు సభలో ఉంటే బాగుంటుండే, కానీ ప్రతిపక్షంగా సభకు వచ్చి వీటన్నింటికి సమాధానం చెప్పకుండా పార్టీ ఆఫీసులో మీటింగ్ పెట్టి, నల్గొండలో మీటింగ్ పెట్టి రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నావు' అని మాజీ సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు.

**నేటి ఉదయం పదింటికి మేడిగడ్డకు బయలుదేరుతాం**
**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ (కాంగ్రెస్)**



ఈరోజు ఉదయం 10గంటలకు సిఎం, మంత్రులు, అన్ని పార్టీల నుంచి ఎమ్మెల్యేలు మేడిగడ్డ బ్యారేజీ పరిశీలను అసెంబ్లీ నుంచే బస్సుల్లో బయలుదేరుతామని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటా్లడుతూ మధ్యాహ్నాం మూడుగంటలకు మేడిగడ్డకు చేరుకుని ఐదు గంటల వరకు లోటుపాట్లు పరిశీలన ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టం కంటే ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ పాలనలో ఎక్కువగా నష్టపోయామని ఆదిశ్రీనివాస్ అన్నారు.

# ఆంధ్రవారికి ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ నిరుద్యోగులకు అన్యాయం చేయొద్దు

### మండలిలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక ప్రస్తావన

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** సోమవారం నాడు శాసనమండలి సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక ప్రస్తావన చేస్తూ.. ముఖ్యమంత్రి వద్ద ఉండే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో కర్నూల్ ప్రాంతానికి చెందిన ఏ రామిరెడ్డి కుమారుడు రఘునాథ్ రెడ్డి తెలంగాణ ప్రాంతవాసి కాకపోయినప్పటికీ 2007లో వచ్చిన జీవోను కోడ్ చేస్తూ కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చారని తెలిపారు. ఇలా తెలంగాణ ప్రాంతానికి చెందని వారికి ఉద్యోగం ఇవ్వడం సరైంది కాదని.. దానిని ఖండిస్తున్నట్టు కవిత తెలిపారు. ఇది తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు విరుద్ధమని.. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఇందుకు మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ ప్రభుత్వం ఏ నిర్యం తీసుకున్నా నిబంధనలకు లోబడే తీసుకుంటుందని.. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సభకు చెప్పారు. సీపీఎస్‌పై ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ప్రస్తావన చేశారు.

**మాజీ మంత్రి పి నర్సారెడ్డికి శాసనమండలి ఘన నివాళి**

మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు పి నర్సారెడ్డికి తెలంగాణ శాసనమండలి ఘనంగా నివాళులర్పించింది. శాసనమండలి సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు పి నర్సారెడ్డి మృతికి సంతాపం తెలుపుతున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్ల మెంట్ సభ్యుడిగా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారని వారి కుటుంబానికి మండలి ప్రగాఢ సంతాపం తెలుపుతుందని.. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. అనంతరం రెండు నిమిషాలపాటు సభ్యులు మౌనం పాటించి నర్సా రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. సంతాపం అనంతరం పిటిషన్లను, స్పెషల్ మెన్షన్స్(ప్రత్యేక ప్రస్తావన)లను స్వీకరించారు.

# ఆరు గ్యారంటీలు కాదు.. పేదవిద్యార్థుల ప్రాణాలకు గ్యారంటీ కావాలి

## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ మంత్రులను నియమించాలి

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



ధర్నాలో మాట్లాడుతున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకుల వసతి గృహాల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమభవన్ ఎదుట బిఎస్పీ ఆద్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో ఆర్.ఎస్.ప్రవీన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ వసతిగృహాల్లో మార్పురావడం లేదన్నారు. అధికారంలో ఏ పార్టీలు ఉన్నా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు.

విద్యార్థుల ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలేనని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేద బిడ్డలకు ఆరు గ్యారంటీలు కాదని, వారి ప్రాణాలకు గ్యారంటీ కావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ మంత్రులను వెంటనే నియమించడంతోపాటు సంక్షేమ గురుకులాల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థుల ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలే**
**ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్‌రెడ్డి**

విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా జరిగిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. సంక్షేమ గురుకులాల వసతి గృహాలపై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్, ఖర్చు చేస్తున్న నిధులపై సోషల్ ఆడిట్ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య నాయకులు రుద్రవరం సునీల్, చరణ్ దాస్, లింగం, ప్రవీణ్, తెలంగాణ అన్ని జిల్లా అధ్యక్షులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదలీలు చేపట్టాలి

### ప్రభుత్వానికి గురుకుల జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** వివిధ ప్రభుత్వ గురుకులాల్లో పనిచేస్తున్న సుమారు 10వేలమంది ఉపాధ్యా యులు, ప్రమోషన్లు, బదలీల కొరకు ఎదురు చూస్తున్నారని వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గురుకుల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మామిడి నారాయణ, మధుసూధన్, కృష్ణారెడ్డి, ప్రభు దాస్‌లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి ఎంతోదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న టువంటి ఉపాధ్యాయవర్గం పూర్తి నిరాశ నిస్పృహాలో ఉందన్నారు. సీనియర్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా జీవోనెంబర్, 317 జీవో పూర్తిగా అమలు చేయకుండా, 2024 నూతన నియామకాల ఉత్తర్వులు ఇవ్వడం ద్వారా సుమారు 10వేలమంది సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో గురుకుల జెఎసి నాయకులు రుషికేష్‌కుమార్, వేదాంత చారి తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న గురుకుల జెఎసి ఉపాధ్యాయులు

# కామారెడ్డి ఆసుపత్రి ఘటనపై విచారణకు ఆదేశం

## నివేదిక అందాక చర్యలు

## ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి

## మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఐసీయూలో ఉన్న రోగిని ఎలుక కరచిన ఘటనపై విచారణకు మంత్రి ఆదివారం ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ విచారణ నిర్వహించారు. ప్రాథమిక విచారణను జిల్లా కలెక్టర్ నిర్వహింపచేసి నివేదికను డీఎంఈకి సమర్పించగా.. అందుకు ఐసీయూకి బాధ్యులుగా ఉన్న ఇద్దరు డాక్టర్లు, ఒక స్టాఫ్ నర్స్‌ను సస్పెండ్ చేయగా.. ఆసుపత్రి సూపరింటెండెంట్‌ని సరెండర్ చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఐసీయూకి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వైద్యున్ని సస్పెండ్ చేయడంతో సస్పెండ్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రభుత్వ వైద్యుల సంఘం మంత్రికి సోమవారం విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి ఘటనపై విచారణకు ఆదేశించామని.. విచారణ నివేదిక వచ్చిన అనంతరం చర్యలు చేపడతామని మంత్రి వైద్యుల సంఘ నేతలకు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని, ఆరోగ్య పరిరక్షణ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం, జాయింటన యాక్షన్ కమిటీ ప్రతినిధులతో శాఖాపరమైన సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. జేఏసీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని జేఏసీ నాయకులు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయి విచారణ నివేదిక తెప్పించుకొని నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందన్నారు. సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ వినయ్‌కుమార్, తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొంగు రమేష్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, జేఏసీ నాయకులు డాక్టర్ రంగా, డాక్టర్ రహూఫ్, డాక్టర్ వినోద్, డాక్టర్ అబ్బయ్యతోపాటు సస్పెన్షన్‌కు గురైన డాక్టర్ వసంత్ కూడా పాల్గొన్నారు.

# ఓటాన్ అకౌంట్‌లో దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

## బధిరుల అభివృద్ధి సంస్థ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమాన్ని ప్రస్తుతం ప్రభుత్వం విస్మరించిందని బధిరుల అభివృద్ధి సంస్థ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయమం అని, దివ్యాంగులకు వివక్ష గురిచేస్తారా ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లుభట్టి విక్రమార్క రూ.2,75,891కోట్ల బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,01,178కోట్లుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, 2016 సంవత్సరాల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం దివ్యాంగుల సకలాంగుల సమానస్థాయి బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలని చట్టం చెబుతోందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 5శాతం ప్రకారం రూ.15వేలకోట్లు కేటాయించాలని, డిసెంబరు నుండే పెంచిన ఆసరా ఫించన్స్‌పంపిణీ చేస్తామని చెప్పి బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని, రాష్ట్రంలో 30లక్షలకుపైగా దివ్యాంగులున్నారని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదనే విషయం బడ్జెట్ ప్రసంగమే సాక్ష్యం అని అన్నారు.

# వేటగాళ్ల ఉచ్చుకు గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి


కానిస్టేబుల్ ప్రవీణ్

**కాటారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఏరియాలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో ఆదివారం గ్రేహౌండ్స్ పార్టీ కాటారంకు వచ్చి కాటారం శివారున దిగి 600మీటర్ల దూరంలోని బ్రాహ్మణవాగు పక్క నుండి అడవిలో కూంబింగ్ నిర్వహిస్తుండగా సుమారు రాత్రి 10:15నిమిషాల ప్రాంతంలో గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ ఆడే ప్రవీణ్(34) వేటగాళ్లు అడవిజంతువుల కోసం అమర్చిన 11కేవీ మెయిన్ లైన్ విద్యుత్ తీగలు ఎడమ చేతి మట్టకు, కుడి కాలు తొడకు పొట్టపై గాయాలై పడిపోగా వెంటనే అంబులెన్స్ ద్వారా భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు హర్ష, వివాన్‌లు ఉన్నారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పై అధికారులకు సమాచారం అందించి గ్రేహౌండ్స్ పార్టీ వెంట ఉన్న ఏఆర్ కానిస్టేబుల్(స్పెషల్ పార్టీ) ఎం.లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. మృతుడు ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా సార్నూర్ మండలం రాజోలుగూడ గ్రామ వాసీగా తెలిపారు. జాతీయ రహదారికి అత్యంత దగ్గరలో ఆనుకొని 11కేవీ విద్యుత్ తీగలకు ఉచ్చులను అమర్చడంపై అటవీ అధికారులు ఏమేరకు విధులు నిర్వర్తిస్తున్నారో పలువురు చర్చించుకోవడం గమనార్హం. గతంలో కూడా వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగల ఉచ్చులకు బలైపోయిన సంఘటనలు ఉన్నాయి. ఏది ఏమైనా కానీ అటవీ శాఖ అధికారులు ఇంత పెద్ద ఎత్తున వేటగాళ్లు ఉచ్చులు బిగిస్తున్నా వారిని పట్టించుకొని చర్యలు చేపట్టిన దాఖాలాలు లేవు.

# తల్లుల ఆగమనం.. సమయం ఆసన్నం

## రేపే మండెమెలిగే (గద్దెల శుద్ధి) పండుగ నిర్వహణ

## సన్నద్ధమవుతున్న సమ్మక్క సారలమ్మ పూజారులు

## మేడారం, కన్నెపెల్లి, కొండాయి, పూనుగొండ్లలో పండుగలు

## 21న మహాజాతర ఘట్టం మొదలు



**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతర నిర్వహణ ఇంకా 10 రోజులే మిగిలి ఉంది. సమ్మక్క సారలమ్మ ఆగమనానికి దగ్గర పడుతుంది. సమయం ఆసన్నమైంది. మేడారం కన్నెపెల్లిలో పూజారులు అంతా సన్నద్ధం అవుతున్నారు. మహాజాతర దగ్గర పడడం మూలంగా లక్షలాది మంది భక్తులు రద్దీ మేడారంలో పెరుగుతుంది. ఆర్టీసీ బస్సులోనే కాకుండా ప్రైవేటు వాహనాలలో సైతం దర్శించుకుంటున్నారు. ప్రభుత్వం వైపున అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల ఏర్పాటు అన్ని విధాలుగా పూర్తి అయ్యిందని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సన్నద్ధమయ్యాయని ఆమె దృష్టికి తెచ్చారు.

**రేపే మండెమెలిగే గద్దెల శుద్ధి పండుగ నిర్వహణ**

దేవతల పండుగల్లో భాగంగా రెండవ ఘట్టమైన మండెమెలిగే (గద్దెల శుద్ధి) చేసే పండుగను బుధవారం రోజున నిర్వహిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధి చేశారు. ఉదయాన్నే భక్తులు ఎవ్వరూ పూజకు రాకముందే పూజారులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను ధరిస్తారు. గద్దెకు చేరుకుని ఎవ్వరూ రాకుండా గేట్లు మూస్తారు. మహిళలు పసుపు, కుంకుమలతో గద్దెలను అలంకరిస్తారు. పూజారులు, గ్రామపెద్దలు డోలు వాయిద్యాలతో సమ్మక్క ప్రధాన పూజారి లక్ష్మణరావు ఇంటి నుండి మామిడి తోరణంతో గుడికి చేరుకుంటారు. అక్కడి నుండి సమ్మక్క గద్దెలకు చేరుకుని ఏటను మొక్కి మొకుకలు సమర్పించుకుంటారు. దీంతో ఘట్టం ముగుస్తుంది. ఊరేగింపుగా వెళ్ళి గ్రామంలోని గ్రామదేవతలను మొక్కి చీర సారె సమర్పించుకుంటారు.

**21న మహాజాతర ప్రధాన ఘట్టం ప్రారంభం**

మహాజాతర ప్రధాన ఘట్టం ఈ నెల 21న ప్రారంభమై 22,23,24 తేదీలలో జరుగుతుంది. బుధవారం సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు స్వగ్రామాల నుండి సాయంత్రం మేడారంలోని గద్దెలకు వస్తారు. గురువారం సాయంత్రం 5 గంటలకు చిలకలగుట్ట నుండి డోలు వాయిద్యాలతో ప్రభుత్వ లాంఛనాల ప్రకారం తుపాకీ శబ్దాలతో అట్టహాసంగా ఊరిలోని సమ్మక్క గుడికి చేరుకుంటారు. సిద్దబోయిన వంశస్తులు (సమ్మక్క పూజార్ల ఇంటి వాళ్ళు), ఆడబిడ్డలు, ముత్తైదువులు, గుడిలోని సమ్మక్క దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించుకుంటారు .రాత్రి 8 గంటలకు ఎదుర్కోలు జరుగుతుంది. సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు సమ్మక్క పూజార్లకు ఎదుర్కొని బట్టలు సమర్పించుకుంటారు. అక్కడి నుండి గద్దెలకు చేరుకుంటారు. మరుసటి రోజు మేడారంను సందర్శించిన కోట్లాదిమంది భక్తులు తల్లులకు మొక్కులు సమర్పించుకుంటారు.

# కృష్ణను తరలిస్తుంటే కెసిఆర్ ఏం చేశారు?

## అప్పటి నీటి మంత్రి హరీశ్

## అన్యాయంగా ఎపికి నీటి వాటా పెంచారు

## దక్షిణ తెలంగాణకు ఎంతో అన్యాయం జరిగింది

## జలదోపిడిని నివారించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం: అసెంబ్లీలో నీటిపారుదల మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టునే కాదు ఏకంగా కృష్ణానదిని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో తరలించుకుపోతుంటే ఆనాటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతికారణంగానో లేక అసమర్థత కారణంగానో అడ్డుకోలేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో సోమవారం రాష్ట్రనీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృష్ణా జలాలపై వాస్తవాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదాలపేరుతో ఒక నోట్‌ను రూపొందించి విడుదల చేసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ అరువై ఏళ్ళ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన జరిగిన జలదోపిడికంటే తెలంగాణ సాధించిన పార్టీ అంటూ గొప్పలు చెప్పుకొనే కెసిఆర్ పదేళ్ళ పాలనలో కృష్ణానదిలో న్యాయమైన వాటా నీళ్ళు సాధించలేక తీవ్ర అన్యాయంకు గురైనామని ఆవేదన చెందారు. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిల నీటిలో 299 టిఎంసిల నీటిని మాత్రమే మన వాటాగా అప్పటి ముఖ్యమంత్రి నాటి నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు ఒప్పుకోవడమే తెలంగాణక తీరని అన్యాయమని అన్నారు. ఏపికి 512 టిఎంసిల నీటిని అప్పగించడం కేవలం దక్షిణ తెలంగాణకు అన్యాయం చేయాలనే బలమైన కారణంతోనే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజన్యాయ సూత్రా ప్రకారం క్యాచ్‌మెంట్ ఏరియాను బట్టి నది పారుతున్న విస్తీర్ణం బట్టీ నీటి పంపకాలు ఉంటాయని ఈ లెక్కన కృష్ణా జలాలలో 68శాతం తెలంగాణకు దక్కాలని 32శాతం మాత్రమే ఏపికి దక్కాలని ఆయన అన్నారు. 2004 నుంచి 2014 వరకు కృష్ణానదిలో 10665.90 టిఎంసిల నీరు ప్రవహిస్తే 727.15 టిఎంసిలు మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఇతర బేసిన్‌లకు కృష్ణానది నీటిని తరలించిందని తెలంగాణ ఏర్పాటైనాక గత పదేళ్ళలో 8993.13 టిఎంసిలు వరద రాగా అందులో ఇతర బేసినల్‌లకు ఆంధ్రప్రదేశ్ 1201.54 టిఎంసిలు తరలించిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారు. హంద్రీనీవా సుజల్రవంతి పథకం కు మల్యాల నుంచి 263.80 టిఎంసిలు నీటిని మచ్చు మర్రి నుంచి 30.20 టిఎంసిల నీటిని తరలించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీశైలం అత్యంత నీటిమట్టం తక్కువ ఉండే +797 లెవల్ వద్ద కూడా రోజుకు 8 టిఎంసిలు తరలించే విధంగా రాయలసీమలిఫ్ట్ ఇరిగేషన్ కట్టి కృష్ణాబేసి ఆవలకి నీటిని తీసుకపోతున్నా కెసిఆర్ ప్రభుత్వం కళ్ళు మూసుకొందని తీవ్రంగా మండి పడ్డారు. రాష్ట్రప్రయోజనాలు కాపాడటంలో పూర్తిగా కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందని ఇప్పుడు తెలంగాణకు శాపాలుగా మారయని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం వద్ద పోతిరెడ్డిపాడు వద్ద ఎన్టీఆర్ 11వేల 5వందల క్యూసెక్కులు నీరు ఇతర ప్రాంతాలకు తరలించుకోతే రాజశేఖర్‌రెడ్డి 44500 కూసెక్కులు తరలించారని ఇప్పుడు రాయలసీమా లిఫ్ట్ కోసం 92,500 కూసెక్కులు నీటిని తరలిస్తున్నారని దీని కోసం 5మే 2020న ఏపిప్రభుత్వం జివో నెంబర్ 203 జారీ చేసిందని దీని వల్ల రోజుకు మూడు టిఎంసిల నీరు తరలించే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు కృష్ణానది నుంచి గ్రావిటితో రావాల్సినీరు రాకుండా పోతుందని ఉత్తమ్ ఆవేదన చెందారు. ఏపి ప్రభుత్వంకు కృష్ణాజలాలు అప్పగించి స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ జరగని అవినీతికి మించి అవినీతి బిఆర్ఎస్ పాలకులుపాల్పడినారని ఆరోపించారు. 8ఆగస్టు 2013 ప్రారంభమైన పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకం పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు.27500 కోట్ల రూపాయలు పిఆర్ఎల్ఐఎస్ పై ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి నీళ్ళు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణకు 599టిఎంసిలు నీరు అవసరం కాగా ఎక్కడ నుంచి 299 టిఎంసిలు నీటి వాటా పొందాలని లెక్కలు తీసుకున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అప్పగింతకు ఏలాంటి నిర్ణయం తీసుకోలేదని డిసెంబర్ 1న రాష్ట్ర నీటిపారుదలశాఖకార్యదర్శి స్మితాసబర్వాల్ రాసిన లేఖలోనే కెఆర్ఎంబికి కృష్ణానది 15ఔట్‌లెట్స్ అప్పగించేందుకు తెలంగాణ సమ్మతించినట్లు లేఖలు ఉన్నాయని ఆయన వివరించారు. జలదోపిడికి నివారించేందు చిత్తశుద్ధితో కృషిచేస్తామని ఎన్ఎస్‌పి ఎండిపోకుండా చూస్తామని అన్నారు.

# నలుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నిజామాబాద్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా ఉన్న చిత్రా మిశ్రా ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. చిత్రా మిశ్రా బదిలీ నేపథ్యంలో ఆమె స్థానంలో నిజామాబాద్ అదనపు కలెక్టర్‌గా అంకిత్ నియమితులయ్యారు. ఆదిలాబాద్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా ఉన్న కుష్బూ గుప్తా ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. ఉట్నూర్‌లో ఉన్న చహత్ బాజ్‌పేయి బదిలీ అయ్యారు. ఆమెను జిఏడిలో రిపోర్ట్ చేయాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు.

# విభజన హామీలపై పదేళ్లు ఏం చేశారు ?

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** విభజన హామీల అమలుకు సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఏం చేసిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడటానికి పోరాడిన వ్యక్తులుగా తమకెప్పుడూ మాజీ సీఎం కేసీఆర్ కలిసే అవకాశం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా జలాలు, కేఆర్ఎంబి అంశంపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ బిడ్డలుగా పార్లమెంటులో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాయలసీమ వెళ్లి రాయలసీమ రతనాల సీమ కావాల్సిందే అని అక్కడ ప్రసంగిస్తే తెలంగాణ కోసం కొట్లాడింది దేనికోసమని ప్రశ్నించారు. తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడితే రాయలసీమకు వెళ్లి భోజనం చేసి రాయలసీమను న ప్రశంసిస్తే మా గుండె బాధ పడదా అని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫ్యాక్టరీనుంచి వచ్చే దుర్వాసనతో అనారోగ్య సమస్యలు

## దాన్ని వెంటనే మూసేయాలి.. అప్పిరెడ్డిపల్లి రైతుల డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** కోళ్లదానా ఫ్యాక్టరీ పెడతామంటూ గ్రామస్థుల మభ్యపెట్టి జంతు కళేబరాలతో నూనెలు,పొడులను తయారుచేసే కంపెనీ పెట్టి పరిసర గ్రామాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఐఎంఆర్ అగ్రోరెండరింగ్ ఫ్యాక్టరీని వెంటనే మూసేయాలని రంగారెడ్డిజిల్లా మాడ్గుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామ రైతులు, బాధితులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బాధితులు మాట్లాడుతూ అప్పిరెడ్డిపల్లి దాని చుట్టుపక్కల ఐదుతండాల్లో నివసిస్తున్న దాదాపు 20వేలమందిప్రజలపై ఈకంపెనీ ప్రభావం పడుతుందన్నారు.

ఈ ఫ్యాక్టరీ నుంచి వచ్చే కాలుష్యం వల్ల గాలి, నీరు కలుషితమై అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం 30మంది రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వైద్యులు వ్యాధి నిర్ధారణ చేయలేకపోతున్నారన్నారు. దీంతో ఈఫ్యాక్టరీపై కలెక్టర్, పోలీసు, పొల్యూషన్ కంట్రోల్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తే తమపైనే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వాపోయారు.


ఫ్యాక్టరీ మూసేయాలని డిమాండ్ చేస్తున్న బాధితులు

# 26వేల పెళ్లిళ్లు ఉన్నాయి..

అసెంబ్లీకి సెలవు ఇవ్వాలి: ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 12:** మేడ్చల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సోమవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆసక్తికర విజ్ఞప్తి చేశారు. సోమవారంనాడు అసెంబ్లీలో ప్రాజెక్టులు, కెఆర్ఎంబీ సంబంధిత అంశాలపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా మల్లారెడ్డి సభాపతికి ఓ రిక్వెస్ట్ చేశారు. నాదేమీ లేదు... ఒక్కటే నిమిషం... ఒక్కటే సెకండ్... ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. 14,15 తేదీల్లో వసంత పంచమి. ఆ రోజున 26వేల పెళ్లిళ్లు ఉన్నాయి.. సభ్యులందరి కోరిక మేరకు ఆ రెండు రోజులు అసెంబ్లీ సమావేశాలు పెట్టవద్దని కోరారు. దాంతో సభాపతితో పాటు సభ్యులంతా నవ్వేశారు.

# తెలంగాణలో మరో మెడికో మృతి

## మత్తు ఇంజెక్షన్ తీసుకుని కారులో కనిపించిన వైనం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో మెడికో అనుమానాస్పదస్థితిలో సోమవారం మృతి చెందింది. అప్పట్లో వరంగల్‌లో మెడికో ప్రీతి ఆత్మహత్య ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో మెడికో విద్యార్థిని మృతి వెలుచుచూసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. అమీన్‌పూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద ఔటర్‌రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)లో డాక్టర్ రచనారెడ్డి(25) తన కారులో ఆపస్మారకస్థితిలో కనిపించింది. రచనారెడ్డి ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలలో పీజీ చదువుతోంది. కాగా ఆమె ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలోని మమత మెడికల్ కళాశాలలో ఇంటర్న్‌షిప్ చేస్తోంది. సోమవారం ఉదయం రచనారెడ్డి తన హోండా కారులో బయలుదేరింఆపింది. ఆమె సీటు బెల్టు పెట్టుకుని డ్రైవర్ సీటులో కూర్చుంది. ఆపస్మారకస్థితిలో ఉన్న ఆమెను బాచుపల్లి మమత ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చికిత్స పొందుతూ మృతి చెందింది. సంగారెడ్డి జిల్లా ఆర్‌సిపురం మండలం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని హెచ్ఐజి కాలనీకి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 109 కిలోల గంజాయి పట్టివేత

**మహేశ్వరం ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మహేశ్వరం మండలంలో స్థానిక పోలీసులు ఎట్టకేలకు గంజాయి రవాణ చేస్తున్నా వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. మహేశ్వరం మండలంలో విదులు నిర్వహిస్తున్నా స్థానిక పోలీసు అధికారులు తనిఖీలో భారీగా ఆంధ్ర నుంచి గంజాయిని నగరానికి తరలి స్తున్నా మూటను మహేశ్వరం పోలీసుల తనిఖీలో పట్టుబడింది. డిసిపి సునీతారెడ్డి, మహేశ్వరం పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అక్రమంగా గంజాయి రవాణ చేస్తున్న ఆటోతోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు.109.88 కిలోల గంజాయి విలువ దాదాపుగా 30 లక్షలు వరకు ఉంటుందని మహేశ్వరం జోన్ డీసిపి సునీతారెడ్డి తెలిపారు.సోమవారం మహేశ్వరం పట్టణ కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమే మాట్లాడుతూ ఈ వివరాలు తెలిపారు.తూర్పుగోదవరి జిల్లా చిత్తూరు మండలం ఇంతలూర్ గ్రామం నుంచి నేరుగా తెలంగాణలోని మేదక్ జిల్లా నారాయణ్‌ఖేడ్ మండలం ఇరికేపపల్లి గ్రామానికి చేందిన ఖానావత్‌రాహుల్‌అలియాస్ రాజు అనే వ్యక్తికి తరలిస్తు మార్గ మధ్యలోని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీశైలం,హైదరాబాద్ మార్గంలోని మహేశ్వరం గేటు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండా ఈ గంజాయిని తరలిస్తున్న అటో నెంబర్ ఎపి టివి1796 టాటా మ్యాజిక్‌ను స్వాదీనం చేసుకున్నారు.

# నూతన ఉపాధ్యాయుల భర్తీకి గురుకుల బోర్డు సిద్ధం

## ఆందోళనలో సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులు

## నాడు అధికారుల తప్పిదం.. నేటికీ తెగని పంచాయితీ

**హైదరాబాద్ (సైదాబాద్), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** గురుకుల ఉపాధ్యా యుల ఫలితాలను ప్రకటించి నియామకపత్రాలను అందజేయడానికి రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమవుతుండడంతో ఆరేళ్లుగా బదలీలు, ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు. నూతన ఉపాధ్యాయుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ కూడా ఒకేరోజు ఆగమేఘాలమీద పూర్తి చేసింది. బదలీలు, ప్రమోషన్లు ఇవ్వకుండానే నూతనంగా ఉపాధ్యాయుల నియామకాలు చేపడితే తాము అన్యాయానికి గురవుతామని, ప్రస్తుతం ఖాళీగా ఉండి తాము కోరుకుంటున్న పాఠశాలల్లోని స్థానాలు నూతన ఉపాధ్యా యులతో భర్తీ అయితే తమకు తీవ్రనష్టం జరుగుతుందని, సీనియార్టీ కోల్పోతామని, తాము జూనియర్లుగా మారుతామని వాపోతున్నారు.

**నాడు అధికారుల తప్పిదం.. నేటికీ తెగని పంచాయితీ**

2018లో టిఎస్‌పిఎస్‌సి, 2019లో గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల్లో రిక్రూట్ అయిన ఉపాధ్యాయులకు పాఠశాల ఎంపిక విషయంలో అప్పట్లో ఎటువంటి కౌన్సెలింగ్ లేకుండానే అభ్యర్థితో సంబంధం లేకుండా నేరుగా హెడ్ ఆఫీస్‌లోనే పాఠశాల పేరును ఎంపికచేసి నియామకపత్రాలను అంద జేశారు. దీంతో చాలామంది పిజిటి, టిజిటి అభ్యర్థులకు తమ లోకల్ జోన్లలో కాకుండా వేరే జోన్లలో పోస్టింగులు వచ్చాయి. ఆయా పాఠశాలల్లోనే రిపోర్టింగ్‌చేసి ఏడేళ్లుగా అక్కడే కొనసాగుతున్నారు. అయితే 2022 సెప్టెంబరులో లోకల్ క్యాడర్‌ను రీఅలైన్ చేసి వారివారి లోకల్ జోన్లను కేటాయిస్తూ అప్పటి సెక్రటరీ రోనాల్డ్‌రాస్ ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలిచ్చినప్పటికీ పాఠశాలలను కేటాయించలేదు. ఈలోగా కొంతమంది ఉపాధ్యాయులు జిఒ 317 అమలుకు వ్యతిరేకంగా న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా బ్రేక్ పడింది. తాము చేయనితప్పునకు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, సమస్యను సత్వరమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు. స్పౌజ్ కేసుల అంశం కూడా న్యాయస్థానంలో ఉంది. బిసి వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ సొసైటీల పరిధిలోని గురుకులాల్లో 2018లోనే టిఎస్‌పిఎస్‌సి ద్వారా రిక్రూట్ అయిన ఉపాధ్యాయులకు పాఠశాలల ఎంపికను కౌన్సెలింగ్, వెబ్‌ఆప్షన్‌ల ద్వారా చేయడంతో వారికి జిఒ 317 సమస్య తలెత్తలేదు. చిన్నపాటి సమస్యలు వచ్చినప్పటికీ వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్లారు. గురుకులాల్లో చేరే ఉపాధ్యాయులు ఎంపిక సమయంలోనే సొసైటీల ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. ఏ సొసైటీకి ఎంపికైతే అదే సొసైటీలోనే పదవీ విరమణ వరకు కొనసాగాల్సి ఉంటుంది.

**జిఒ 317 అమలు చేయండి**

జిఒ 317 సమస్యను సత్వరమే పరిష్కరించి బదలీలు, ప్రమోషన్లు చేపట్టాలని గురుకుల ఉపాధ్యాయులు కోరుతున్నారు. వైద్యవిధాన పరిషత్‌లో కూడా జిఒ 317 అమలుచేయాలని ఈ నెల 6న ఆదేశాలు జారీచేసిన విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తు చేస్తున్నారు.

# 'బిహైండ్ వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ 2023' అవార్డులు




ప్రతిష్టాత్మక 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్' ఈవెంట్ అనేక మంది ప్రముఖ స్టార్స్ సమక్షంలో చాలా గ్రాండ్‌గా జరిగింది. విమర్శకుల శ్రంసలు, కమర్షియల్ హిట్ అందుకున్న నాచురల్ స్టార్ నాని 'హాయ్‌నాన్న' చిత్రం 3 అవార్డులను గెలుచుకుంది.. హాయ్ నాన్నలో తన పాత్రకు ప్రశంసలు అందుకున్న నాని, ఇపుడు 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ యాక్టర్ ఇన్ ఎ లీడ్ రోల్ 2023 అవార్డును అందుకున్నారు. మృణాల్‌ఠాకూర్, హాయ్ నాన్నలో తన అద్భుతమైన నటనకు గానూ 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్' ఉత్తమ నటి అవార్డును అందుకుంది.. తన అద్భుతమైన విజన్ హాయ్‌నాన్నను డైరెక్టు చేసిన దర్శకుడు శౌర్యవ్ 2023 'బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఫిల్మ్ మేకర్' అవార్డును అందుకున్నారు. హాయ్ నాన్న చిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత యునానిమస్‌గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది.. ఓటిటి విడుదలైన తర్వాత ఈచిత్రం అద్భుతమైన స్పందనతో టాప్‌ట్రెండ్‌లో ఉంది.. మనసుని హత్తుకునే కంటెంట్, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్, బ్రిలియంట్ టెక్నికాలిటీస్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిన ఈచిత్రం అనేక ఇతర అవార్డును గెలుచుకోబోతోంది.. హాయ్ నాన్న చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.

## 'గామి' కోసం వెయిట్ చేస్తున్నా: నాగ్అశ్విన్




మాస్కా దాస్ విశ్వక్‌సేన్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 'గామి'.. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈచిత్రం ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో అందరి ప్రశంసలు అందుకుంది.. క్రౌడ్‌ఫండ్‌తో తెరకెక్కిన ఈచిత్రం మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకు సిద్ధమవుతోంది.. రిలీజ్‌డేట్ పోస్టర్ కూడా ప్రేక్షకుల్లోచాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. పోస్టర్లను ఇష్టపడిన స్టార్ డైరెక్టర్ నాగ్అశ్విన్, మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న విశ్వక్‌సేన్‌ను అఘోరాగా చూపించాలనే ఆలోచనని అభినందిస్తూ ఈసినిమాను చూడాలని కోరికను వ్యక్తం చేశారు.. చాలా ఓపికగా చాలా ప్రేమతో ఎంతోకాలం శ్రమించి, సాధించారు.. సినిమా కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను..అని పేర్కొన్నారు.గామి మార్చి8న థియేటర్లలోఅని ఇన్‌స్టాగ్రామ్‌లో నాగ్అశ్విన్ పోస్టుపెట్టారు.




## అందాల 'నిధి'

నిధి అగర్వాల్...అందానికి అందం,, వేడెక్కించే చూపుల హొయలు ఆమె సొంత మని అంటుంటారు.. గ్లామర్‌ప్రపంచంలో ఎలా ఫోకస్‌అవ్వాలో , టెక్నిక్ పట్టుకుని కెరీర్‌లో దూసుకుపోతోంది.. చిట్టి పొట్టి దుస్తుల్లో , బికినీ అందాల్లో స్కిన్‌షోతో యూత్ ఇట్టే ఆకట్టుకుం టోందీ భామ.. అంతేకదు వేడిపుట్టించే ఫొటోషూట్లతో ఇన్‌స్టాను నింపే స్తోంది..అందుకోసం కొత్తతరహా ట్రీట్ ఇస్తోంది.. తాజాగా ఈ బ్యూటీ కిల్లర్‌న లుక్‌కు యూత్ ఫిదా అయ్యింది. గిరిజన బ్యూటీగా ముస్తాబై ఫొటోషూట్ చేసింది.. ముక్కుకు పుడక, చెవులకు బుట్టలు, చేతికి కడియాలు నెక్‌పై డిజైనర్ చెయిన్ ఇవన్నీ నిధిఅగార్వల్‌ను నిజంగా గిరిజన యువతిగా కన్పించేలా చేశాయి.. నుదుటిన నల్లటి బొట్టు, కళ్లకు కాటుక పెదాలకు రాసిన ఎరుపు రంగు లిప్‌స్టిక్ చూస్తుంటే అసలు 'నిధి' అందం కుర్రాళ్లను మత్తెక్కిం చటం ఖాయం ..అనే కామెంట్లు విన్పిస్తున్నాయి. కెరీర్ పరంగా చూస్తే అమ్మడు 'హరిహర వీరమల్లు' ఉంది.. అదేవిధంగా ప్రభాస్ సరసన 'రాజాసాబ్'లో అవకాశం అందుకుంది.

## 'రజాకర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

బాబీ సింహా, వేదిక, అనుస్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించినచిత్రం 'రజాకర్'.. ఈ చిత్రం నుంచి అల్‌రెడీ భారతి భారతి ఉయ్యాలోఅనే పాటను రిలీజ్ చేశారు. టీజర్‌ను కూడా విడుదలచేశారన్న విషయం తెలిసిందే. మార్చి 1న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు,తమిల, కన్నడ, మలయాళంతోపాటు మరాఠీ, హిందీ భాషల్లో సినిమాను విడుదలచేస్తు న్నారు. తాజాగా



ఈచిత్రానికి సంబం ధించి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. దర్శ కేంద్రుడు కె.రాఘవేం ద్రరావు మాట్లా డుతూ, రజాకార్ లాంటి చిత్రాన్ని నిర్మించిన గూడూరు సత్యనారా యణరెడ్డి గారికి థాంక్స్ అన్నారు. చరిత్ర గురించి యువతకు చెప్పా లని ఈచిత్రాన్ని తీశారన్నారు.. ఎంతో మంది త్యాతాలు చేస్తే ఈరోజు మనం ప్రశాం తంగా ఉన్నామని తెలిపారు. చరిత్రను ఇలా దృశ్యరూపంలో చూపిస్తే మరింతగా అర్థం అవుతుందన్నారు. ట్రైలర్‌నుచూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో కథా రచయిత భారవి, రాధా మనోహర్‌దాస్, దర్శకుడు యాటా సత్యనారాయణ, నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, సుద్దాల అశోక్‌తేజ, అనసూయ, కెమెరామెన్ రమేష్ తదితరులు మాట్లాడారు.

## యూత్ ఎంజాయ్ బాగా చేస్తారు.

**సందీప్ కిషన్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరుపేరు భైరవ కోన'.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్యథాపర్, వర్షబొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిస్ స్కేల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్‌క్రియేట్ చేసింది.. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు విఐ ఆనంద్ మీడియాతో మాట్లాడారు.**

**ఊరు పేరు భైరవ కోన ప్రాజెక్టుఎలా మొదలైంది?**

టైగర్‌తర్వాత నేను సందీప్ కలిసి మరో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాం.. డిస్కో రాజా తర్వాత ఈకథ రాసుకునే సమయం దొరికింది.దీంతోపాటు మరో కథ కూడ ఉంది.. ఈ రెండు ఐడియాలను సందీప్‌కి చెప్పినపుడు ఊరుపేరు భైరవకోన కథ బాగుందన్నాడు.. నాకు కూడ



ఈ కథ చేస్తు కొత్తగా ఉంటుందని అన్పించింది. ఒక ట్రెండ్ సెట్ చేసేలా ఉంటుందని ఫిక్స్ చేశాం. సందీప్ ఇప్పటిదాకా సూపర్ నాచురల్ ఫాంటసీ జోనర్ చేయలేదు.ఆయనకు కూడ కొత్తగా ఉంటుంది.. నిజానికి హాస్య మూవీస్‌లో ప్రొడక్షన్ నెం1 ఊరుపేరు భైరవకోన ..మా మంచి కోరే వ్యక్తి అనిల్‌గారు. ఆయన ఈప్రాజెక్టులోకి వస్తే బాగుంటుందని కోరుకున్నాం.. అలా అనిల్ గారు జాయిన్ అవ్వటంతో జర్నీ స్టార్ట్ అయ్యింది.

**ఇందులో కర్మసిద్ధాంతం, గరుడ పురాణం నేపథ్యం ఎలా ఉండబోతోంది?**

కథ రాసిన తర్వాత డైలాగులు రైటింగ్ టైంలో కొన్ని టైటిల్స్ అనుకున్నాం.. అందులో ఊరుపేరు భైరవకో.. యాప్ట్ అన్పించి ఫిక్స్‌చేశాం. టైటిల్ మైథాలజీ టచ్ ఉంది.. ఈ కథలో కూడ కర్మ సిద్ధాంతం, గరుడపురాణం, శివదండం లాంటి నేపథ్యాలు ఉన్నాయి కాబట్టి ఈ టైటిల్‌సరిగ్గా సరిపోతుంది.. కర్మసిద్ధాంతం నియమంలోనేఈ కథ ఉంటుందఇ.. మనం చేసిన కర్మ వేరే విధంగా తిరిగివస్తుంది.. స్టోరీలైన్‌లోనే ఈ ఫిలాసఫీ ఉంటుంది.. లైఫ్, డెత్ గురించి నాకుచాలా ఆసక్తి.. చనిపోయిన తర్వాత ఆత్మ ప్రయాణం గరుడ పురాణంలో వివరంగా ఉంది.. ఈ జర్నీచాలా ఆసక్తిని కల్గించింది.

**మేకింగ్ సమయంలో ఏమైనా ఒత్తిడికి గురయ్యారా?**

ఒత్తిడిఅయితే ఉంది.. ఎంత గొప్ప కథ చెప్పినా, ఎంత పేరువచ్చినా ఫైనలనగా కమర్షియల్ సక్సెస్ కావాలి.. ఊరు పేరు భైరవకోన పెద్ద కమర్షియల్ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది.. నా కెరీర్ లోనే బిగ్గర్‌ఓపెనింగ్ భైరవకోనకు రావటం చాలా ఆనందంగా ఉంది.

**ఈసినిమాలోఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు?**

ఈసినిమాకు ప్రొడక్షన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు.. ఎక్కడా రాజీపడకుండా చాలా గ్రాండ్‌గా రూపొందించాం.. అలాగే ఎక్కడా కూడా వృధా చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.. అనిల్,రాజేష్‌గార్లు కథను చాలా బలంగా నమ్మి కావాల్సిన ప్రతిదీ అందించారు. ఇది యూత్, ఫ్యామిలీతోపాటు అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా.

**ఫన్‌ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా ఉంటుంది?**

ఇందులో వెన్నెల కిశోర్ ట్రాక్ భలే వర్కవుట్ అయ్యింది. డాక్టర్ నారప్ప అనే హిలేరియస్ క్యారెక్టర్ చేస్తున్నారు. అలాగే వైవా హర్ష పాత్రలో కూడా ఫన్ ఎలిమెంట్ భలేకుదిరింది..

**మీరు పరిశ్రమకు వచ్చి పదేళ్లు అవుతుంది.. ఈ ప్రయాణం ఎలా అన్పించింది?**

జర్నీ ఆనందంగా ఉంది.. అయితే ఇంకోమూడు ఫిల్మోగ్రఫీలో యాడ్ అయివుంటే బావుండేదని పిస్తుంటుంది.. నాచేతిలో లేని పలుకారణాల వలనే కొన్ని ప్రాజెక్టులు ఆలస్యమయ్యాయి..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

నిఖిల్‌తో ఓ సినిమా చర్చల్లోఉంది.. కథ రాస్తున్నాను. అలాగే ఓపెద్ద హీరోకి కథరాస్తున్నాను.. వాటి వివరాలు త్వరలోనే తెలియజేస్తాను.

## 'అక్కడ వారు ఇక్కడ ఉన్నారు'



త్రివిక్రమరావు కుందుర్తి నిర్మిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'అక్కడ వారు ఇక్కడ ఉన్నారు'. మూవీ పోస్టర్ లాంచ్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు.. టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతానిరామకృష్ణగౌడ్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఉపాధ్యక్షుడు గురురాజ్. నిర్మాత, దర్శకుడు త్రివిక్రమరావు కుందుర్తి, నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ప్రతాని మాట్లాడుతూ, టైటిల్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. త్రివిక్రమరావుగారికి ఇది మొదటి సినిమా అయినా ఇంతమంది ఆర్టిస్టులతో పనిచేయించుకోవటం గొప్ప విషయం అన్నారు. దర్శకుడు త్రివిక్రమరావు మాట్లాడుతూ, ఈసినిమా సక్సెస్ అయి ప్రేక్షకుల ఆశీస్సులు ఎపుడూ మా టైంపైఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## తండ్రి, కొడుకుల మధ్య బంధం

మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రై.లి, అన్నపరెడ్డి స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సరికొత్త చిత్రం లవ్ యువర్ ఫాదర్.. మనిషా ఆర్ట్స్ ఆండ్ మీడియా ప్రై.లి. గతంలో శుభలగ్నం, యమలీల, మాయలోడు, వినోదం లాంటి హిట్ సినిమాలు తీసింది.. ఇపుడు ఈసంస్థ శ్రీ హర్ష , కషిక కపూర్ హీరో హీరోయిన్లుగా పవన్‌కేతరాజు దర్శకత్వంలో కిశోర్ రాఠీ, మహేష్‌రాఠీ



ప్రొద్యూసర్లుగా నిర్మిస్తున్నారు.. ఈ మూవీ పూజాకార్యక్రమాలు మల్లారెడ్డి కాలేజీఓల చాలా ఘనం గా జరిగాయి.. కళాశాల మెంబర్ కామకూర శాలిని, సిఎంఆర్ గ్రూప్ చైర్మన్ గోపాలరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొనాననరు.. ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి కాలేజీ, హాస్పిటల్ చైర్మన్‌డాక్టర్ భద్రరెడ్డి, మల్లారెడ్డి హెల్త్‌సిటీ ఎండి సిహెచ్ ప్రీతిరెడ్డి, ఏ.రామస్వామి, హీరో శ్రీహర్ష రియా, దర్శకుడుపవన్ కేతరాజు, నిర్మాతలతోపాటు అన్నపురెడ్డి సామ్రాజ్యలక్ష్మి, ఎస్‌పి చరణ్, మణీంద్ర కుమార్, పలు వురు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. నిర్మాత మహేష్ రాఠీ మాట్లాడుతూ, 1983 నుంచి ఇప్పటి వరకు మా మనిషా యాక్షన్ మీడియా ప్రై.లి. సంస్థ విజయవంతంగా రన్‌అవుతూ ఉందన్నారు.. ఈ చిత్రం ఒక మంచి తండ్రి కొడుకుల మధ్యనున్న ఎమోషన్స్, బాండింగ్‌ను చూపించేలా ఉంటుం దన్నారు. 8 నెలలుగా స్క్రిప్టును డెవలప్‌చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీహర్ష, రియా, ఏ రామస్వామిరెడ్డి, దర్శకుడు పవన్ కేతరాజు, డిఒపి మణీంద్రకుమార్ తదితరులు మాట్లాడారు.

## 'ఆపరేషన్ వాలెంటైన్'లో తాన్యశర్మగా రుహాని శర్మ

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్టు 'ఆపరేషన్ వాలెంటైన్'.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రమోషన్‌కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఐఎఎఫ్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.. మానుషి చిల్లర్ రాడార్‌అధికారిగా నటిస్తోంది.. టాలెంటెడ్ యాక్ట్రెస్ రుహాని శర్మ కూడ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తోంది.. తాజాగా మేకర్స్ రుహాని




శర్మను తాన్యశర్మగా పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఎయిర్‌ఫోర్స్ పైలెట్ యూనిఫాంలో డైన మిక్‌గా కన్పించింది . ఈచిత్రం దేశంలోని వైమానిక దళవీరుల అలుపెరుగని పోరా టాన్ని, దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొనే సవాళ్లను అద్భుతంగా చూపించ బోతోంది.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్నారు. సోనీ పిక్చర్స్, సందీప్ ముద్దా రెనైసన్స్ పిక్చర్స్ నిర్మిస్తున్నాయి. గాడ్ బ్లెసన ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నంద కుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. ఈచిత్రం మార్చి1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## సీరియస్ ఆపరేషన్‌ను కామెడీ చేసిన 'చారి 111'



చారి,..బ్రహ్మచారి. రుద్ర నేత సీక్రెట్ సర్వీస్ ఏంజెంట్ సైలెంట్‌గా హ్యాండిల్ చేయాల్సిన కేసును వయలెంట్‌గా హ్యాండిల్‌చేయటం అతని నైజం. అతడిని ఏజెంట్ 111 అని పిలుస్తారు. బాండ్. జేమ్స్‌బాండ్ టైపులో తనను తాను చారి బ్రహ్మచారి అనిపరిచయం చేసుకోవటం చారికి అలవాటు. ఒక సీరియస్ ఆపరేషన్‌నుకామెడీగా మార్చేస్తాడు అతడు..ఆ తర్వాత ఏమైందనేది సిల్వర్‌స్క్రీన్ మీద చూడాలి.. వెన్నెల కిశోర్ హీరోగా నటించిన ఈచిత్రం చారి 111. సంయుక్తా మూవీస్ విశ్వనాధన్ హీరోయిన్, టీజీ కీరినతకుమార్ దర్శకత్వం వహించారు. సుమంత్ హీరోగా మళ్లీ మొదలైంది. వంటి ఫీల్‌గుడ్ ఎంటర్ టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రమిది.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు.. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి,, మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది.. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎలాంటి కెమి కల్, బయోలా జికల్ వెపన్స్ తయారుచేయ కూడదని 1992లో ఇండియా పాకిస్థాన్ జాయింట్‌అగ్రిమెంట్ చేసుకు న్నారని మురళీ శర్మ చెప్పే డైలాగులతో ట్రైలర్ ప్రారంభ మైంది.. సీరియస్‌గా కన్పిస్తూ నవ్వించే గూఢచారిగా వెన్నెల కిశోర్‌నవ్వించనున్నారు.. ఈ చారి 111 ట్రైలర్ చివరలో వయలెన్స్, వయ లెన్స్ ఐ లైక్‌ఇట్ ఐ డోంట్ అవాయిడ్ బట్ వయలెన్స్ డజెంట్ లైక్ మి.. అందుకే అవాయిడ్ చేస్తున్నా ..అంటూ కేజీఎఫ్‌లో రాకీబాయ్ టైపులో వెన్నెల కిశోర్ చెప్పిన డైలాగ్ థియటర్లలో విజిల్స్ వేయించటం గ్యారెంటీ అని మేకర్స్ అంఉటనాననరు. సంయుక్తా మీనన్ చాలా అందంగా కన్పించింది.. ట్రైలర్ జస్ట్ శాంపిల్ మాత్రమే అని, సినిమాలో దీనికి మరింత వినోదం ఉంటుందని దర్శకుడు టీజీ కీర్తికుమార్ , నిర్మాత ఆదితి సోనీ తెలిపారు.. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని అన్నారు.

## అందుకే 'డ్రిల్' పేరు పెట్టాం...

**డ్రీమ్ టీమ్ బ్యానర్స్‌పై దర్శక,నిర్మాత, కథానాయకుడు హరనాథ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'డ్రిల్'. కారుణ్య చౌదరి హీరోయిన్‌గా , భవ్య, నిషిగంధ ప్రధానపాత్రల్లో తనికెళ్లభరణి, రఘుబాబు,జెమినీ సురేష్, కోటేశ్వరరావు, సత్తన్న, విశ్వ జబర్దస్త్ ఫణి ప్రధాన తారాగణంగా చేసిన డ్రిల్‌మూవీ అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న గ్రాండ్‌గా విడుదల కానుందఇ.. ఈసందర్భంగా హరనాథ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

చిన్నతనం నుంచి సినిమాలంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే 8వ తరగతి నుంచే నాటకాలు వేయటం ప్రారం భించా... ఆ తర్వాత పలు పరిషత్ ప్రదర్శనలుకూడా ఇచ్చాను.. అమెరికాలో డాక్టర్‌గా బిజీగా ఉన్నపుడు ఒకరోజు అసలు మన లక్ష్యం ఏంటి? మనం వెళ్తున్న దారేమిటీ అని ఆలోచించా.. మళ్లీ నటనవైపు మళ్లాను.. కన్నడలో కూడ కొన్ని సినిమాల్లో చేశాను.. తెలుగులోకెప్టెన్ రాజా ప్రతాప్, టిక్‌టిక్, చంద్రహాస్, తదితర ఎనిమిది సినిమాలు తీశాను... హోప్‌సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది.. అమెరికాలో డాక్టర్ వృత్తిలో ఎంతో బిజీగా ఉన్నా, ఎప్పటికపుడుసినిమా అప్‌డేట్స్ తెలుసుకుంటాను.. ఈసినిమా విషయానికొస్తే ఇదొక క్రైవమ్‌బేస్డ్ మూవీ.. ఇందులో లవ్ జిహాదీ అనేది కొంతభాగం మాత్రమే.నేను పోలీసు ఆఫీసర్ పాత్ర చేశాను.. నా వృత్తిలోభాగంగా చేధించే కేసుల్లో ఈ లవ్ జీహాదీ అనేది ఒక కేసు.. నా ప్రతిసినిమాలో కమర్షియల్ కంటెంట్‌తోపాటు మెసేజ్ ఉండేలా చూసుకుంటాను.. అయితే



గొప్పగొప్ప మెసేజ్‌లు చెప్పేస్థాయి కాదు నాది... కానీ సమాజం పట్ల కళాకారుడిగా నాకు బాధ్యత ఉంటుంది. దాన్నిమాత్రం ప్రతి క్షణం గుర్తుపెట్టుకుంటాను. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డాం.. ఫస్ట్‌కాపీ చూశాక అన్నీ మర్చిపోయాం.. డ్రిల్ అనేది ఒక ఆయుధం.. హత్యలుచేసే మనస్తత్వం ఉన్నవారు ఒక్కోసారి స్పెసిఫిక్‌గా కొన్ని ఆయు ధాలను వాడతారు. అలాగే ఈసినిమాలో హంతకుడు కూడ డ్రిల్లింగ్ మిషన్‌ను వాడి అందరినీ చంపుతుంటాడు.. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచటం కోసం డ్రిల్ అని పెట్టాం.. ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది.. ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ సినిమాకు కెమెరా చాలా కీలకం. మా సంగీత దర్శకుడు డిఎస్ఎస్‌కె అటు సాంగ్స్ పరంగా, ఇటు సిట్యువేషన్ పరంగా బ్యాగ్రౌండ్ పరంగా అద్భుతమైన సంగీతం అందించారు.. ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్నాం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది.

# చెక్కిళ్ల అందానికి..



చాలామంది మేకప్ చేసుకునేటప్పుడు చెక్కిళ్లు/ బుగ్గలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే మేకప్‌తో కాకుండా సహజ సిద్ధంగా కూడా అందమైన చెక్కిళ్లను సొంతం చేసుకోవచ్చు. అదెలాగంటే..


**అరటితో...**
బాగా పండిన అరటిపండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత కాస్త గోరుమెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది.



బుగ్గల్ని ప్రకాశవంతంగా, మృదువుగా మార్చుతుంది.

**బీట్‌రూట్‌తో....**
బీట్‌రూట్ రసంలో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకి అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం సహజసిద్ధంగా మంచి రంగుని సంతరించుకొంటుంది. అలాగే చెక్కిళ్లు కూడా గులాబీ రంగులోమెరిసిపోతాయి.

**నిమ్మ, కీరాదోస రసంతో...** నిమ్మరసం, కీరాదోస రసం కొద్ది మోతాదులో తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకుంటే చెక్కిళ్లకు కొత్త కళ వస్తుంది.



**పండ్లతో ప్యాక్స్...**
సాధారణంగా ఫేషియర్ చేసుకొన్నప్పుడు లేదా చర్మం మెరుపు కోసం వివిధ ఫేస్‌ప్యాక్స్ వేసుకొంటూ ఉంటారు. అయితే ఇందుకు ఉపయోగించే ఫ్రైట్స్ ప్యాక్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కిళ్లకు సహజసిద్ధమైన ఎరుపుదనాన్ని తీసుకురావచ్చు.

**టొమాటోలతో..**
రెండు టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకుంటే ఆశించిన ఫలితాలు పొందచ్చు.

# ప్రధాని మనసు గెలిచిన కరిమన్ పాట


కరిమన్

భారత్ అంటే విదేశీయులు ప్రత్యేకమైన అభిమానం చూపుతుంటారు. ముఖ్యంగా ఇక్కడి కట్టూబొట్టూ, సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్ని కొందరు విదేశీ మహిళలు పాటించడం చూస్తుంటాం. అంతెందుకు.. ఇక్కడి పండగలు, ప్రత్యేక సందర్భాల్ని సెలబ్రేట్ చేసుకునే వారూ లేకపోలేదు. అలా ఈజిప్ట్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఇటీవలే జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అక్కడ స్థిరపడ్డ భారతీయులే కాదు. ఈజిప్షియన్లూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక ఈజిప్ట్‌కు చెందిన ఓ అమ్మాయైతే ఏకంగా దేశభక్తి గీతాలాపన చేయడం విశేషం. భారతీయులై కాదు. ప్రధాని మోదీని సైతం ఆకట్టుకున్న ఆమె పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.
విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు ఇక్కడి పండగలతో పాటు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల్నీ పెద్ద ఎత్తున జరుపుకోవడం చూస్తుంటాం. అలా ఈజిప్ట్ రాజధాని కైరోలోని భారత రాయబార కార్యాలయంలో ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో అక్కడ స్థిరపడ్డ భారతీయులే కాదు. ఈజిప్ట్ వాసులూ ఎక్కవ మంది పాల్గొన్నారు. వారిలో కొందరు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబవగా, మరికొందరు దేశభక్తి ఉట్టిపడేలా మువ్వన్నెల్లో రూపొందించిన దుస్తులు ధరించారు.

**'దేశ్ మూనా రంగీలా' అంటూ....**
ఇక ఈ వేడుకల్లో భాగంగా.. జెండా ఎగరేసిన అనంతరం కోలాటం, డ్యాన్స్, ఆటపాటలు.. వంటి సాంస్కృతిక కార్యక్రమాలూ నిర్వహించారు. ఇందులో కొందరు ఈజిప్షియన్ అమ్మాయిలు పాల్గొని తమ డ్యాన్స్‌తో అదరగొట్టారు. అయితే కరిమన్ అనే అమ్మాయి పాటినదేశభక్తి గీతం వేడుకల్లో హైలైట్‌గా నిలిచిందని చెప్పచ్చు. విదేశీయురాలే అయినా భారతీయతను ప్రతిబింబించేలా గాగ్రా ఛోళీలో ముస్తాబైందామె. తలపై నుంచి వెయిల్ ధరించి వేదిక మీదకొచ్చిన ఆమె. 'దేశ్ రంగీలా రంగీలా.. దేశ్ మేరా రంగీలా' అనే దేశభక్తి గీతాన్ని ఆలపించింది. తన అద్భుతమైన గాత్రమే కాదు.. ఎక్కడా తడబడకుండా స్పష్టంగా పదాలు పలుకుతూ, హిందీ బాగా వచ్చిన వారిలా అనునయించడం అందరినీ కట్టిపడేసింది. ఇక ఈ అమ్మాయి పాట పాడిన వీడియోను కైరోలోని భారత రాయబార కార్యాలయం తమ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో పోస్ట్ చేయడంతో కరియన్ గాత్ర నైపుణ్యాలు విశ్వవ్యాప్తమయ్యాయి. ఈ వీడియో చూసిన ప్రధాని మోదీ ఈ యువ గాయన్ని ప్రశంసల్లో ముంచెత్తారు. ఇదే వీడియోను ఎక్స్‌లో రీట్వీట్ చేస్తూ.. ఈజిప్ట్ అమ్మాయి కరిమన్ పాట ఎంతో మధురంగా ఉంది. ఆమెకు అద్భుతమైన భవిష్యత్తు ఉంది. అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. ప్రస్తుతం కరిమన్ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.


**జెన్నా నోట.. బాలీవుడ్ పాట! ...**
ఇప్పుడే కాదు.. గతంలోనూ ఈజిప్షియన్లు భారత్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. గతేడాది జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ కొందరు ఈజిప్ట్ అమ్మాయిలు భారత దేశభక్తిని ప్రతిబింబించేలా నృత్య చేసి ఆకట్టుకున్నారు. ఇక గతేడాది జూన్‌లో రెండు రోజులు పర్యటన కోసం ఈజిప్ట్ వెళ్లారు మోదీ. ఆ సమయంలో కొందరు ఈజిప్ట్ మహిళలు సంప్రదాయ చీరకట్టులో మోదీకి స్వాగతం పలికారు. వీరిలో జెన్నా అనే అమ్మాయి 'షోలే' సినిమాలోని 'యే దోస్తీ హమ్ నహీ తోడేంగే' అనే పాట పాడి ప్రధానిని ఆకట్టుకుంది. 'జెన్నా.. నువ్వు ఈజిప్ట్ అమ్మాయివా.. భారతీయురాలివా అనేది ఎవరూ చెప్పలేరు.. అంత అద్భుతంగా ఉంది నీ గాత్రం. అంటూ ప్రశంసించారు మోదీ. నాకు చిన్న వయసు నుంచే హిందీ పాటలంటే చాలా ఇష్టం. ఆరేళ్లున్నప్పట్నుంచే బాలీవుడ్ పాటలు వింటూ ఎంజాయ్ చేసేదాన్ని గత 12 ఏళ్లుగా ఈ అలవాటుని కొనసాగిస్తున్నా. మోదీజీని కలుసుకోవడం, ఆయన ఎదుట ఓ పాపులర్ హిందీ పాట పాడడం మార్చిపోలేని అనుభూతి. ప్రధానికి నా పాట నచ్చిందనుకుంటున్నా. ఒక్కసారైనా భారత్‌ను సందర్శించాలన్నది నా కోరిక. దీన్ని త్వరలోనే నెరవేర్చుకుంటా. అంటూ ఆ సందర్భంలో తన ఆనందాన్ని పంచుకుంది జెనా.


జెన్నా

# మనసు భారం పెంచొద్దు !

ఎంతో కష్టపడి ఓ వంట చేస్తాం. ప్రాజెక్టు పూర్తిచేస్తాం. దానికి గుర్తింపు ఆశించడం మామూలేగా! దొరక్కపోతే మనసు చిన్నబుచ్చుకుంటుంది కదూ! కానీ బయటపెట్టం నెలసరిసమయంలో మెనోపాజ్‌లోనో. హార్మోనులన్నీ మాకుమ్ముడిగా దాడిచేఉస్తాయి. కోపం తన్నుకొస్తుంది. ఆకారణంగా ఏడవాలనిస్తుంది. అకారణంగా ఏడవాలనిపిస్తుంది. అయినా అణచిపెట్టేస్తాం. కానీ ఇవన్నీ వెదడు భారం పెంచుతాయని తెలుసా? ...

- ఎవరో ఏదో అనుకుంటారు. నలుగురిలో చిన్నతనం అనుకుటాం. కానీ ఏడుపు, తెలియని వెలితి కూడా సహజ భావోద్వేగాలే. వాటిని అధిమి పెట్టి ముఖానికి నవ్వు పులుముకోవడం వల్ల ఆ భారమంతా మనసు మీదే పడుతుంది. అది పెరిగితే ఇతర మానసిక సమస్యలకు దారి తీయొచ్చు. కాబట్టి. అర్థం చేసుకునే వారితో పంచుకోండి. లేదూ మీకు మీరే ఉత్తరంలా రాసుకున్నా సరే.. కానీ బయట పెట్టేయండి.



- సంతోషాన్ని నలుగురికీ పంచాలి. దు:ఖాన్ని లోపల దాచుకోవాలి.. మనకు చెప్పే మాటే ఇది. మీరంటే మీ నవ్వే కాదు. మీ బాధ కూడా! ఎవరితోనూ పంచుకోలేను అనిపిస్తే పక్కకు వెళ్లండి అంతేకానీ అదిమిపెడుతూ వస్తే బాధ కూడా పెరిగిపోతుంది. నెగెటివ్ ఆలోచనలు చుట్టు ముడతాయి. చెత్తబుట్ట ఎప్పకెప్పటికప్పుడు పడేయకపోతేఏమవుతుంది. ఇదీ అంతే కాబట్టి, ఎప్పటికప్పుడు మనసును ఖాళీ చేసుకోండి.
- బాధగా ఉంటుంది. కానీ బయటకు రాదు. మనసేమో భారంతో ఊపిరాడనివ్వదు. అలాంటప్పుడు ఓ ఎమోషనల్ సినిమాలో సన్నివేశమో చూడండి. మనసు కరిగి కన్నీరు బయటకు వస్తుంది. బయటపెట్టే చోటే లేదా? అయితే సెలవు తీసుకోండి. మరెక్కడికూ వెళ్లండి. కోపం పోగొట్టుకోవడానికి మేలు చేసే ఏ పనైనా చేసేయండి. అమ్మాయిలకు కోపం పనికిరాదు. ఏడుపు మంచిది కాదు అన్న మాటలను పక్కన పెట్టేయండి. నచ్చిన విధంగా బయటపెట్టేయండి. అప్పుడే అసలైన నవ్వు బయటికొస్తుంది.

బియ్యం పురుగులు పట్టి పాడవుతుంటే ఒక కిలో బియ్యానికి రెండు స్పూన్‌ల బోరిక్‌పౌడర్‌ను కలిపివుంచితే పురుగులు చేరవు. అయితే తిరిగి వాటిని వంటకు వాడేముందు ఎక్కువసార్లు కడిగి బోరిక్‌పౌడర్ వదిలిన తర్వాతే వంటకు ఉపయోగింప వలెను.

## చెలి చిట్కా

# దంపతులు స్నేహితులుగా మారాలి..

స్నేహితులను జీవిత భాగస్వాములుగా చేసుకున్న వారు చాలామందే ఉంటారు. చిన్న చిన్న గిల్లి కజ్జాలతోపాటు తెలియని అన్యోన్యత వారి మధ్య కనిపిస్తూనే ఉంటుంది. అందుకే భార్యాభర్తల అవడానికి ముందు స్నేహితులుగా మారమంటారు నిపుణులు కూడా! మీ బంధంలోనూ స్నేహానికి చోటివ్వాలనుందా? అయితే ఈ సూత్రాలను పాటించేయండి.

**స్పేస్ ఇవ్వాలి..** ఎంత బెస్ట్ ఫ్రెండ్ అయినా కొన్ని విషయాల్లో సంయమనం పాటిస్తాం అవునా? వాళ్లు చెప్పే వరకూ కొన్ని విషయాల జోలికి వెళ్లం. భార్యా భర్తలూ అంతే! ఇద్దరూ ఒకటే అయినా.. ప్రతి విషయం చెప్పాలి. తెలియాలన్నట్లు ఉండొద్దు. అనుక్షణం అంటి పెట్టుకొని ఉండాలన్న తపనా వద్దు. ఎక్కడున్నా.. ఎంత దూరంలో ఉన్నా తన మనసులో నా స్థానం ప్రత్యేకం అన్న భావనతో ఉంటే చాలు. ఒకరికొకరు దగ్గరగా ఉన్నప్పుడు ఆత్మీయంగా మెలగాలి. అభిరుచులు, వ్యాపకాలు, స్నేహితులతో గడిపే సమయాన్ని ఇవ్వాలి. దీనివల్ల ఇద్దరి భావోద్వేగాలూ నియంత్రణలో ఉంటాయి. వారి మధ్యా వాగ్వివాదాలు తగ్గుతాయి.



**అర్థం చేసుకోవాలి....** స్నేహితుల మధ్య దాపరికాలు అరుదు. కష్టం, సుఖం ఏదైనా వారి ముందే బయట పెడతాం. అవతలివాళ్ల సమస్యల్నీ త్వరగా గ్రహిస్తాం. అండగా నిలుస్తాం. అభిప్రాయాలు, అభిరుచులు వేరైనా.. వారి సరదాలు, సంతోషాలు, బాధలు అన్నింట్లో తోడుండి భరోసానిస్తాం. భార్యాభర్తల అనుభంధంలోనూ ఇదే సూత్రాన్ని పాటించాలి. అవతలి వారికి నచ్చే విషయాలను మాట్లాడండి. బాధల్ని, సంతోషాల్ని పంచుకోండి. అన్నిసార్లూ సమస్యలకు పరిష్కారం దొరకాలనేం లేదు. తోడున్నారన్న భరోసా దొరికినా చాలు. ఈ తీరు అలవాటైతే మీ బంధం కూడా ఆనందంగా సాగుతుంది.

**ఒకరికొకరుగా..** భారం ఒకరిపై పడుతుంటేనే కలహాలొస్తాయి. అందుకే నీవీ నావీ అంటూ కూర్చోక బాధ్యతలు బరువును ఇద్దరూ సమంగా పంచుకోవాలి. మంచీచెడులు చర్చించుకోవాలి. నీవల్లే.. నువ్వలా చేయడం వల్లే ఈ సమస్య అంటూ ఒకరినొకరు నిందించుకోవడం కాదు ఇబ్బంది ఏదైనా, ఎవరి వల్ల వచ్చినా ఒకటిగా పరిష్కారాలు వెతకాలి. భేషజాలకు పోకుండా పొరపాటుకు క్షమాపణ చెప్పాలి. మన్నించగలగాలి. అవసరమైతే సర్దుకుపోవాలి. అప్పుడే ఆ సంసారంలో సంతోషం వెల్లివిరుస్తుంది.

# ఫోన్ ఇస్తున్నారా?

ఒక నిమిషం.. ఈ కాలంలో ఫోన్లూ టీవీలూ లేని ఇల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు. అయితే అవి పసిపిల్లలు ముఖ్యంగా రెండేళ్లలోపు వారి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయని తెలుసా? అదెలా అంటే..
ఇంటి, ఆఫీసు పని చేసుకోవటానికో లేదా పిల్లలు అన్నం తినట్లేదనో వారి దృష్టి మరల్చేందుకు టివినో ఫోనో చూపించటం మనలో కొందరు చేసే పని. కానీ దానివల్ల మనమే వాళ్ల మానసిక సామర్థ్యం దెబ్బతినటానికి కారణమవుతున్నాం. రెండేళ్లలోపు పిల్లలు వీటికి ఎక్కువగా అలవాటు పడిన వాళ్లలో 'ఎటిపికల్ సెన్సరీ బిహేవియర్' మొదలవుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. సెన్సేషన్ సీకింగ్ - అంటే, వస్తువులను పదే పదే తాకటం, వాసన చూడటం, ఊరికే నిరాశ చెదటం, చిన్న చిన్న శబ్దాలకూ చిరాకు పడుతుందడట. వంటి సమస్యల బారిన పడతారట. వాటితోపాటు మాటలు ఆలస్యంగా రావటం, ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్, ప్రవర్తనా సమస్యలు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు లోపించటం, నెమ్మదిగా ప్రతిస్పందించటం.. వంటి లక్షణాలే వాళ్లలో కనిపిస్తాయట. అందుకే పరిస్థితులేవైనా సరే.. పసిపిల్లల్ని వీటిబారిన పడకుండా చూసుకోవాలి. వీలైతే కనీసం పిల్లలకు మూడేళ్లు నిండే వరకైనా టివిల జోలికి వెళ్లకుండా చూసుకోవాలి. ఫోన్లు వాడాల్సి వస్తే పిల్లలకు దూరంగా ఉండి వినియోగిస్తేననమంచిది. ఇలా చేయగలిగితే వారి బంగారు భవిష్యత్తుకు మనం బాటలు వేసినట్లే.



# బాత్రూమ్ మెరవాలంటే..

ఇల్లు అందంగా, శుభ్రంగా ఉంటేనే ఇంటిల్లిపాదీ ఆరోగ్యంగా ఉంటాం.. ఈ విషయంలో మన ఆడవాళ్ల పాత్ర ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంత అందంగా తీర్చిదిద్దుతాం. మరి బాత్రూమ్ విషయమేంటి? శుభ్రంగానే ఉందా. అసలైన ప్రమాదం అక్కడే పొంచి ఉంటుంది. అనారోగ్య సమస్యలన్నీ అక్కడే మొదలవుతాయి. మరి ఈ జాగ్రత్తలు పాటిస్తున్నారా..!

- అరిగిపోయిన సబ్బుముక్కలు, అయిపోయిన షాంపూ కవర్లు.. బాటిళ్లు, తలస్నానం చేస్తే రాలిన జుట్టును ఎప్పటికప్పుడు తీసేయాలి. లోపల ఒక చెత్తబుట్టను పెట్టి రెండు రోజులకోసారి శుభ్రం చేసినా మంచిదే.




- మనం స్నానం చేసేటప్పుడు గోడలపై సబ్బు, షాంపూ మరకలు పడి కొన్ని రోజులకు గోడలు మురికిగా మారతాయి. వీటిని శుభ్రం చేయడానికి మగ్గునీటిలో మూత వెనిగర్ వేసి గోడలపై చల్లాలి. పావుగంటాగి స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే మురికి పోయి మెరుస్తాయి.
- బాత్రూమ్ ఎప్పటికప్పుడు కడిగేస్తే మురికిగా మారదు. బేకింగ్ సోడా కలిపిన నీటిని టైల్స్ మీద చల్లి కాసేపాగి బ్రష్‌తో కగిగేస్తే సరి. సులువుగా శుభ్రం అవుతుంది. వాష్‌రూమ్ వాడిన ప్రతిసారీ ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్‌లో ఉంచాలి. దీనివల్ల లోపలి గాలి బయటికి పోయి తాజాగా ఉంటుంది.
- ఎప్పుడు విడిచిన దుస్తులు అప్పుడే బయటికి తీసేయాలి. లేకుండేతతతత ముక్క వాసన వస్తుంది. వీటితో పాటు లోపల తడి లేకుండా చూసుకోవాలి. మాప్‌స్టిక్‌తో తుడిస్తే క్రిములు వృద్ధి చెదవు.

# మహిళల్లో థైరాయిడ్ సమస్య..

మహిళల్ని ఇబ్బంది పెట్టే ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. పిరియడ్స్ రెగ్యులర్‌గా రాకపోవడం, బరువు పెరగడం, ఇతర అనారోగ్యాలు.. ఇలా ఒక్కటేమిటి థైరాయిడ్‌తో వచ్చే ఆరోగ్య సమస్యలు అనేకం. దీన్ని అదుపులో ఉంచుకోవడం ఎలా? వంటి విషయాలు తెలుసుకుందాం..

**లోపాలేమిటి? ...** కొన్ని శారీరక లక్షణాల ద్వారా థైరాయిడ్‌ను గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. ఆకలి లేకపోవడం, బరువు పెరగడం, త్వరగా అలసిపోవడం, మలబద్ధకం, నెలసరి క్రమం



తప్పడ, జుట్టు విపరీతంగా రాలడం, చర్మం పొడిగా మారడం, చలికి తట్టుకోలేకపోవడం, వంటివి కనిపిస్తే దానిని హైపో థైరాయిడిజంగా భావించాలి. సరిగానే తింటున్నా విపరీతంగా బరువు తగ్గడం, నిద్ర పట్టక పోవడం, చేతులు వణకడం, మానసిక ఒత్తిడి, చల్లగా ఉన్న వేళల్లోనూ వేడిగా అనిపించడం ఎక్కువగా చెమటలు పట్టడం, నెలసరి క్రమం తప్పడం, ఎక్కువసార్లు మలవిసర్జనకు వెళ్లాల్సి రావడం.. వంటి లక్షణాలు కనిపిస్తే దానిని హైపర్ థైరాయిడిజంగా పరిగణించాలి.. అంటున్నారు నిపుణులు.

**అసలెందుకు వస్తుంది? ...** థైరాయిడ్ రావడానికి శరీరంలోని హార్మోన్ స్థాయుల్లో తేడాలే కారణమంటున్నారు నిపుణులు. టి3, టి4, టిఎస్‌హెచ్ అనే హార్మోన్ల ఉత్పత్తిలో తేడాల వల్ల థైరాయిడ్ గ్రంథి వేగంగా లేక నెమ్మదిగా పని చేస్తుంది. హార్మోన్లు ఎక్కువగా విడుదలైతే థైరాయిడ్ గ్రంథి వేగంగా పనిచేస్తుంది. దాన్ని 'హైపర్ థైరాయిడిజం' అంటారు. పేరుకు తగ్గట్టే హైపర్ థైరాయిడిజంలో శరీరంలోని అవయవాలు వేగంగా పనిచేస్తాయి. పేరుకు తగ్గట్టే హైపర్ థైరాయిడిజంలో శరీరంలోని అవయవాలు వేగంగా పనిచేస్తాయి. గుండె కొట్టుకునే వేగం కూడా ఎక్కువగానే ఉంటుంది. దీంతో క్యాలరీలు త్వరగా కరిగిపోయి సన్నగా అవుతూ ఉంటారు. హైపో థైరాయిడిజంలో అవయవాలు నెమ్మదిగా పనిచేయడం వల్ల క్యాలరీలు అంత త్వరగా కరగవు. అందుకే శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. హైపో థైరాయిడిజంలో గుండె కొట్టుకునే వేగం కూడా తక్కువగా ఉంటుంది.

**ఏం చేయాలి? .....**
థైరాయిడ్‌ను అదుపులో ఉంచుకోవడానికి.. కనీసం ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్లు సూచించిన ప్రకారం మందులు వాడాలి. అలాగే ఆరోగ్యకంమైన ఆహార నియమాలను పాటించడమూ ముఖ్యమే. హైపో థైరాయిడిజం ఉన్నవారు బరువు అదుపులో ఉంచుకోవడం తప్పనిసరి. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు వాకింగ్, యోగా లాంటివి చేయాలి.



**ఎలాంటి ఆహారం మంచిది? .......**
థైరాయిడ్ ఉన్న వాళ్లు క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బ్రకలీ, సోయా, చిక్కుళ్లు.. వంటి పదార్థాలకు దూరంగా ఉండాలి. అయొడిన్, జింక్, ఇనుము, కాపర్, ఒమేగా-3ఫ్యాటీ ఆమ్లాలు.. ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. ఇవి ఆకుకూరలు, చేపలు, పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. రోజుకు 150 మి.గ్రాల అయొడిన్ తప్పనిసరిగా తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు.. సుమారు 200 మి.గ్రాలు తీసుకోవడం మంచిది.

# అరిషడ్వర్గాలు



కామ, క్రోధ, లోభ, మధ్య, మోహా, మాత్సర్యం ఈ ఆరు మనిషికి అసలైన శత్రువులు, ఈ అరిషడ్వర్గాలు మనిషిని ఎదగనీయకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచిస్తే మనం ఇతరులతో పెంచుకుంటున్న వైరానికి, వనయతిరేకతలకు కారణం మనమే కనిపిస్తుంది. మనలో ఏదో లోపం లేనిదే ఎవరితోనూ మనకు వైరుధ్యం ఏర్పడదు. కామ, క్రోధ, లోభ, మోహాల్ని వదిలినవారే ఆత్మను తెలుసుకోగలరు. ఆత్మజ్ఞానం లేనివారు నరకబాధలను అనుభవిస్తారు. అందుకే అరిషడ్వర్గాలను అదుపులో పెట్టుకోవాలి. కామంవల్ల రావణుడు నేల కూలాడు. క్రోధం వలన చెడిపోయాడు. లోభం వల్ల హిరణ్యకశిపుడు మట్టి కరిచాడు. మీత్సరనయం వల్ల దుర్యోధనుడు మరణించాడు. అందుచేత ఈ ఆరింటినీ అదుపులో ఉంచుకోవాలి. మనిషి మనస్సుకు ఈ ఆరుగురే ప్రధాన శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులను చేసి చూపెడుతున్నాయి. మానవత్వం ఉన్న మనిషిలో రాక్షసత్వం నింపుతున్నాయి.

ఆధ్యాత్మికం

ఆట

# టీమిండియాకు రాజ్‌కోట్‌లో రాజభోగాలు




## షెమార్‌జోసెఫ్‌ను వరించిన ఐపిఎల్ ఛాన్స్!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌లో అంచనాలకు మించి రాణిస్తున్న షెమారుజోసెఫ్‌పై ఐపిఎల్‌ఫ్రాంచైజీల ఫోకస్ పెరిగింది. మిస్ అయిందని భావిస్తున్న ఆతడికి ఐపిఎల్ ఛాన్స్ హటాత్తుగా రావడంతో ఆతడి ఆటతీరుపై అందరికీ ఆసక్తిపెరిగింది. విండీస్ గబ్బాలో జరిగిన రెండో టెస్టులో ఆ జట్టు విశేష విజయం సాధించడం వెనుక షెమారు జోసెఫ్ కీలకం అయ్యాడు. ఆసీస్ పతనాన్ని షెమార్‌జోసెఫ్ శాసించాడు. ముందురోజు బ్యాటింగ్‌లో స్టార్క్ వేసిన యార్కర్ బలంగా తాకి బొటనవేలు విరిగినా చివరిరోజు బౌలింగ్‌కు వచ్చి ఏడు వికెట్లప్రదర్శనతో విండీస్‌ను గెలిపించాడు. దీనితో ఆతడిపేరుప్రపంచ క్రికెట్‌లో మారుమోగింది. 28 ఏళ్ల విరామం తర్వాత ఆస్ట్రేలియాలో వెస్టిండీస్ ఓటెస్టుమ్యాచ్ నెగ్గడంతో ఆదేశ దిగ్గజాలు భావోద్వేగానికి గురయ్యాయి. షెమార్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. స్టీవ్ వా అయితే టెస్టుక్రికెట్‌ను రక్షించేందుకు వచ్చిన సేవియర్ అంటూ షెమార్‌ను కొనియాడాడు. గయానా దీవుఏలన్లని మారుమూలగ్రామంలోపుట్టిన షమార్ 2018 ముందువరకూ ఆగ్రామానికిఫోన్లు ఇంటర్నెట్‌కూడా లేదు. చిన్నతనంలో మొద్దులు నరికేపనికివెళ్లేవాడు. సెక్యూరిటీ గార్డుగా, నిర్మాణకంపెనీ సూపర్‌వైజర్‌గాచేస్తూనే క్రికెట్‌సాధనచేసాడు. రొమారియో షెపర్‌నడ ఆతడి ట్యాలెంట్‌చూసి జట్టుకు రిఫర్‌చేసాడు. దేశవాళీక్రికెట్‌లోకి వచ్చిన షమార్ వేగంగా ఎదిగాడు. విండీస్ జాతీయ జట్టులోకి వచ్చేసాడు. ఇపుడు ఎల్ఎస్జీ జట్టు ఆతడికి ఛాన్స్ ఇచ్చింది. తొలిసీజన్‌కోసం ఆతడికి మూడుకోట్లతో ఒప్పందంచేసుకుంది.





**రాజ్‌కోట్:** టీమిండియా ఇంగ్లండ్‌మధ్య మూడో టెస్టుమ్యాచ్ గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరుగుతున్నందున సౌరాష్ట్ర క్రికెట్‌స్టేడియం కిటకిట లాడుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. ఇప్పటికే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు జట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 15నుంచి టీమిండియా ఇంగ్లండ్ మధ్య మొదలుకానున్న మూడో టెస్టు ఇరుజట్లకు ప్రతిష్టాత్మకంగా మారింది. సిరీస్‌లో మరో ముందడుగువేయాలంటే ఈమ్యాచ్‌లో తప్పక గెలవాలని రోహిత్‌సేన స్టోక్స్‌బృందం పట్టుదలగా ఉన్నాయి. ఇప్పటికే పలువురు ఆటగాళ్లరాజ్‌కోట్‌కు చేరారు. క్రికెటర్లు బసచేసిన సయాజీ హోటల్‌లో వారికోసం ప్రత్యేకంగా తయారుచేయిస్తున్న వంటకాలకు సంబంధించిన వివరాలు నెట్‌లో వైరల్ అవుతున్నాయి. క్రికెటర్ల మెనులో సాంప్రదాయ వంటకాలు ఫఫ్డా, జిలేబి, ఖాఖ్రా,గతియా, తెప్లా, ఖమన్‌లతోపాటు కతియావాడి భోజనంలోభాగంగా దహీ తికరీ, వఘేరెలా రోట్లో(పెరుగు వెల్లుల్లి కలిపి బజ్రా రోటీని ఫ్రైచేస్తారు) వంటి వాటినిచేర్చారు. సయాజీ హోటల్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్‌వర్మ, వికెట్‌కీపర్‌బ్యాటర్ కెఎల్‌రాహుల్ బసకోసం ప్రత్యేకంగా రాయల్‌సూట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఇతర క్రికెటర్లకు కూడా అధునాతన వసతులున్న గదులు కేటాయించారు. ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు బిసిసిఐ ఇటీవలే జట్టునుప్రకటించింది.





## సీఎస్కేకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఖత్రినా!

**చెన్నై:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్‌కింగ్స్‌కు బాలివుడ్ బ్యూటీ ఖత్రినాఖైఫ్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నది. ఇప్పటికే ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో చెన్నై తమ యజెర్సీ స్పాన్సర్‌షిప్ ఒప్పందంచేసుకోగా అదే ఎతిహాద్ ఎయిర్‌వేస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కైఫ్ సీఎస్కేకు సైతం ప్రచారం నిర్వహించనున్నది. అయితే ఈ అంశాన్ని సిఎస్కే మేనేజ్‌మెంట్ ధృవీకరించాల్సి ఉంది. ధూమ్ టైగర్ జిందాహై, బాంగ్ బాంగ్ సింగ్ ఈజ్ కింగ్ వంటిసినిమాలతో పాపులర్ అయిన కత్రినా బాలివుడ్ హీరో ఊరిఫేమ్ విక్కీకౌశల్‌ను 2021లో పెళ్లిచేసుకుంది. కాగా ఐపిఎల్ 17వ సీజన్‌ను మార్చి 23నప్రారంభించేందుకు బిసిసిఐ సన్నాహకాలుచేస్తోంది. ఈసారి ,చెన్నై డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది అహ్మదాబాద్‌లోజరిగిన ఫైనల్‌లో ధోనీ సేన గుజరాత్ టైటాన్స్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐదోసారి ఛాంపియన్‌గా అవతరించి ముంబయి ఇండియన్స్ రికార్డును సమంచేసింది. చెన్నైకు రికార్డుట్రోఫీలు అందించిన కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ కెరీర్‌లో చివరిసీజన్‌కు సిద్ధమవుతున్నాడు. 41 ఏళ్ల ధోనీ 2024 ఎడిషన్‌తో ఐపిఎల్‌కు గుడ్‌బై చెపుతాడన్న వార్తలు పెరిగాయి.

## పిడుగుపాటుకు మైదానంలోనే ఫుట్‌బాలర్ మృతి



**జకార్తా:** మైదానంలో ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారుడిపై హటాత్తుగా పిడుగు పడటంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇండోనేసియాలోని ఎఫ్‌బిఐ సబంగ, బాడుంగ్‌ఫుట్‌బాల్ క్లబ్‌జట్లమధ్య ఇటీవలే ఫ్రెండ్లీమ్యాచ్ ఝరిగింది. గోల్ కొట్టేం దుకు ఇరుజట్ల ఆటగాళ్లు తీవ్రంగా ప్రయ త్నిస్తున్నారు. పోటాపోటీగా ఎటాక్‌చేస్తు న్నారు. ఈ క్రమంలోనేమైదానంలో ఉన్న సబంగ్ ఆటగాడిపై పిడుగు పడింది. దీనితో అప్పటివరకూ ఉత్సాహంగా మైదానంలో కదిలిన సదరు ఆటగాడు అచేతనంగా పడిపోయాడు. ఇది గమనించిన తోటిప్లేయర్లు ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సదరు ఫుట్‌బాలర్ ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు తెలిపారు. ఈప్రమాదానికిసంబంధించిన విడియో ఫుటేజిలు నెట్టింట వైరల్ అయ్యాయి. బాధాకరమైన వీడియో అంటూ పలువురు నెటిజన్లు సంతాపం తెలిపారు

## పేటిఎం పేమెంట్స్ బ్యాంకు డైరెక్టర్ గుడ్‌బై

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ నుంచి స్వతంత్ర డైరెక్టర్ మంజూ అగర్వాల్ రాజీనామా చేశారు. గతకొన్ని రోజులుగా వస్తున్న వార్తలను సోమవారం పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ ధ్రువీకరిం చింది. వ్యక్తిగత కారణాల వల్ల ఫిబ్రవరి 1 నుంచి ఆయన వైదొలిగినట్లు పేర్కొంది. అంతకుముందు ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఆయన



బాధ్యతల నుంచి తప్పుకొన్నట్లు తెలి సింది. మరోవైపు నియంత్రణాపరమైన అంశాలు, నిబంధనలను కంపెనీ అమలు చేసేలా ఓ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పేటిఎం శుక్రవారం వెల్లడించింది. దీంతో ఐసిఎఐ మాజీ అధ్యక్షుడు ఎం.ఎం.చితలే, ఆర్‌బిఐ ఎంపిక చేసిన బ్యాంకింగ్ కోడ్స్ అండ్ స్టాండర్డ్స్ బోర్డ్ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ఉంటారని తెలిపింది. బ్యాంకింగ్ నిపుణులు ఆర్.రామచంద్రణ్ వంటి వారు కూడా సభ్యులుగా ఉంటారని వెల్లడించింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రు మెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది. పిపిబిఎల్ కార్యకలాపాలపై బయటి ఆడిటర్లు పూర్తిస్థాయిలో ఆడిట్ చేసిఇచ్చిన నివేదిక ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. సంస్థ కొన్ని నిబంధనలు ఉల్లంఘించిందని, లోపాలు ఉన్నాయని ఆడిట్‌లో తేలినందునే సంస్థపై మరింతగా పర్యవేక్షణ చర్యలు చేపట్టాల్సి వస్తోందని వెల్లడించింది.

## శ్రీలంక, మారిషస్‌కూ యుపిఐ సేవలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** అంతర్జాతీయ ప్రయాణికుల సౌల భ్యం కోసం యుపిఐ సేవలను ప్రభుత్వం క్రమంగా విదేశాల్లోనూ ప్రారంభిస్తోంది. ఇటీవలే ఫ్రాన్స్‌లో మొదలైన వీటిని తాజాగా శ్రీలంక, మారిషస్‌కూ విస్తరించింది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో మారిషస్ ప్రధాని ప్రవింద్‌కుమార్ జగన్నాథ్, శ్రీలంక అధ్య క్షుడు రణిల్ విక్రమ సింఘేతో కలిసి ప్రధానమంత్రి మోడీ పాల్గొన్నారు. మారిషస్ లో రూపే కార్డులను సైతం ప్రారంభించడంవిశేషం. శ్రీలకం, మారి షస్ ప్రజలతో భారత్‌కున్న ప్రత్యేక సంబంధాల దృష్ట్యా ప్రారంభిస్తున్న యుపిఐ సేవలు చాలా మందికి ప్రయోజనం



చేకూరుస్తాయని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఎలాంటి అడ్డం కులులేని డిజి టల్ లావాదేవీలకు ఇది దోహదంచేస్తుందని పేర్కొంది. తద్వారా డిజిటల్ అనుసంధానం సైతం మెరుగవుతుం దని చెప్పింది. ఇకపై భారత్‌నుంచి శ్రీలంక, మారిషస్ కు వెళ్లేవారు యుపిఐతో చెల్లింపులు చేయొచ్చు. మారి షస్ నుంచి భారత్‌కు వచ్చేవాళ్లూ ఈ సేవలను ఉపయో గించు కోవచ్చు. త్వరలో మారి షస్ బ్యాంకులు రూపే కార్డులనూ జారీ చేయొచ్చు. వాటిని ఆ దేశంతో పాటు భారత్‌లోనూ ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. ఫ్రాన్స్ లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌ను సందర్శించే పర్యాట కులు యుపిఐ ద్వారా రుసుమును చెల్లించే సౌలభ్యా న్ని భారత్ ఫిబ్రవరి 2న ప్రారంభించింది. ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఫ్రాన్స్ మంత్రి ప్రిస్కా డెవెనో హాజరయ్యారు. యుపిఐని ప్రపంచ మంతటా వ్యాపింపచేయాలన్న మోడీ స్వప్నం సాకారమవుతోందని ఫ్రాన్స్‌లోని భారత రాయ బార కార్యాలయం 'ఎక్స్'లో పేర్కొంది. ఫ్రాన్స్‌తో పాటు ఐరోపాలోని మరిన్ని దేశాల్లోనూ పర్యాటక, రిటైల్ రంగాలకు ఈ చెల్లింపుల విధానాన్ని విస్తరించనున్నట్లు తెలిపింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.